FOR ADS......
ఆకాంక్ష
CONTACT : 8333818121

తొలి ఆకాంక్ష
TGTEL/25/A1964
తెలుగు సంచలన దిన పత్రిక

విలేకరులు కావలెను

ప్రజా సమస్యల పరిష్కార మార్గాలనే లక్ష్యంగా ఉన్నత ఆశయంతో ముందుకు పోతున్న తొలి ఆకాంక్ష దినపత్రికలో భువనగిరి, జయశంకర్ భూపాలపల్లి, పెద్దపల్లి, జగిత్యాల, జనగాం, మహబూబ్ నగర్, నల్గొండ, ఖమ్మం, ఆదిలాబాద్, కామారెడ్డి, యాదాద్రి మేడ్చల్ మల్కాజిగిరి, వరంగల్, జోగులాంబ గద్వాల్ , సూర్యాపేట, జిల్లా కేంద్రాలకు స్టాఫ్ రిపోర్టర్స్‌తో పాటు ...
అన్ని జిల్లాలోని నియోజక వర్గ కేంద్రాలకు విలేకరులు కావలెను ..

సంప్రదించండి...
8333818121
ఎడిటర్ పెనగొండ సతీష్
ఆకాంక్ష akankshanews.com

ప్రచురణ : తెలంగాణ సంపుటి : 01 సంచిక :152 ఎడిటర్ : పెనగొండ సతీష్ పేజిలు : 08, వెల. 5రూ/ గురువారం- 22 - జనవరి - 2026

## గాజా కోసం ట్రంప్ 'శాంతి మండలి'.. చేరడానికి అంగీకరించిన ఇజ్రాయెల్



గాజా పునర్నిర్మాణం కోసమంటూ మండలిని ఏర్పాటు చేసిన ట్రంప్

మండలి కూర్పు సరిగా లేదని చేరడానికి తొలుత నిరాకరించిన ఇజ్రాయెల్

తాజాగా ట్రంప్ ఆహ్వానం మేరకు చేరుతున్నట్లు వెల్లడి

ఢిల్లి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఏర్పాటు చేసిన 'శాంతి మండలి'లో చేరేందుకు ఇజ్రాయెల్ ప్రధానమంత్రి బెంజామిన్ నెతన్యాహూ అంగీకరించారు. గాజా పునర్నిర్మాణం కోసం ట్రంప్ ఈ మండలిని ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. ఈ మండలిలో తాము చేరుతున్నామని నెతన్యాహూ పేర్కొన్నారు. మండలి కూర్పు సరిగా లేదని చెబుతూ తొలుత ఇజ్రాయెల్ ఇందులో చేరడానికి నిరాకరించింది. తాజాగా ట్రంప్ ఆహ్వానం మేరకు మండలిలో చేరుతున్నట్లు ఇజ్రాయెల్ ప్రధానమంత్రి కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపింది. గాజాలో శాంతిని నెలకొల్పేందుకు మిగతా..2లో

## బాచుపల్లిలో రూ. 300 కోట్ల విలువైన పార్కును కాపాడిన హైడ్రా




కబ్జాకు గురైన 2.30 ఎకరాల పార్కు స్థలానికి విముక్తి

అక్రమ నిర్మాణాలను కూల్చివేసి ఫెన్సింగ్ వేసిన హైడ్రా

ఎమ్మార్వో కార్యాలయం స్థలాన్ని కూడా కాపాడిన అధికారులు

ఢిల్లి మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా బాచుపల్లిలో కబ్జాకు గురైన సుమారు రూ. 300 కోట్ల విలువైన ప్రభుత్వ భూమిని హైడ్రా అధికారులు స్వాధీనం చేసుకున్నారు. పార్కు కోసం కేటాయించిన 2.30 ఎకరాల స్థలంతో పాటు, ఎమ్మార్వో కార్యాలయానికి చెందిన 30 గుంటల భూమిని కూడా కబ్జాదారుల చెర నుంచి విడిపించారు. వివరాల్లోకి వెళితే, బాచుపల్లిలోని సర్వే నంబర్లు 142, 143, 144లలో ఉన్న 2.30 ఎకరాల స్థలాన్ని 2016లో అప్పటి జిల్లా కలెక్టర్ పార్కు కోసం కేటాయించారు. అక్కడ మొక్కలు నాటి అర్బన్ నర్సరీని కూడా అభివృద్ధి చేశారు. మిగతా..2లో

## కేటీఆర్ అలా చెబుతుంటే
# నవ్వు వచ్చింది



2

➢సికింద్రాబాద్‌ను జిల్లాగా చేయమని కేటీఆర్ డిమాండ్ చేయడంపై విమర్శ

➢పదేళ్ల అధికారంలో ఉండి సికింద్రాబాద్ కోసం ఉద్యమించిన వారిని జైల్లో వేశారని ఆరోపణ

➢ కేటీఆర్ జిల్లాగా చేయాలని డిమాండ్ చేస్తుంటే నవ్వు వస్తోందని వ్యాఖ్య

## తెలంగాణకు 1,000 కోట్ల పెట్టుబడులు..
# దావోస్‌లో సర్కార్ కీలక ఒప్పందం

● దావోస్‌లో జరుగుతున్న వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్‌లో సీఎం రేవంత్ రెడ్డితో సర్గడ్ సంస్థ సీఈఓ సమావేశమయ్యారు.

● తెలంగాణలో మెయింటెనెన్స్, రిపేర్ అండ్ ఓవర్‌హాల్ యూనిట్‌ను ఏర్పాటు చేసేందుకు సర్గడ్ సంస్థ ముందుకు వచ్చింది.



దావోస్, జనవరి 21: స్విట్జర్లాండ్‌లోని దావోస్‌లో జరుగుతున్న వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ 2026 సదస్సు సందర్భంగా అమెరికాకు చెందిన సర్గడ్ సంస్థతో తెలంగాణ ప్రభుత్వం కీలక అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. ప్రపంచ ఆర్థిక సదస్సులో సీఎం రేవంత్ రెడ్డితో ఆ సంస్థ సీఈఓ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా తెలంగాణలో మెయింటెనెన్స్, రిపేర్ అండ్ ఓవర్‌హాల్ యూనిట్‌ను ఏర్పాటు చేసేందుకు ఆ సంస్థ ముందుకు వచ్చింది. రాబోయే 3 నుంచి 5 సంవత్సరాల్లో రూ.1,000 కోట్ల పెట్టుబడులకు రాష్ట్ర ప్రభుత్వంతో ఒప్పందం కుదుర్చుకుంది. ఈ ఓ కేంద్రాన్ని వరంగల్ లేదా ఆదిలాబాద్?లో ఏర్పాటు చేసేందుకు మిగతా..2లో

## బీఆర్ఎస్ హయాంలో
## అవినీతి జరిగిందని కవితనే చెప్పారు



★కవిత ఆరోపణలకు బీఆర్ఎస్ నాయకులు సమాధానం చెప్పాలన్నమంత్రి

★సింగరేణిపై బీఆర్ఎస్ నాయకులు దుష్ప్రచారం చేస్తున్నారని మండిపాటు

★హిల్ట్ పాలసీపై అసెంబ్లీలో చర్చ పెడితే బహిష్కరించి వెళ్లిపోయారన్న మంత్రి

హైదరాబాద్: బీఆర్ఎస్ పదేళ్ల కాలంలో ఎంతో అవినీతి జరిగిందని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఆరోపణలు చేశారని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. కవిత లేవనెత్తిన ప్రశ్నలకు, ఆమె చేసిన ఆరోపణలకు బీఆర్ఎస్ నాయకులు సమాధానం ఇవ్వడం లేదని ఆయన పేర్కొన్నారు. హైదరాబాద్‌లో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, సింగరేణిపై బీఆర్ఎస్ నేతలు తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం 30 శాతం అధిక కేటాయింపులతో టెండర్లను అప్పగించిందని ఆయన ఆరోపించారు. బీఆర్ఎస్ హయాంలో మిగతా..2లో

## గ్రేట్ దావోస్ డివోర్స్.. ట్రంప్ గ్రీన్‌లాండ్ ఎత్తుగడలకు ముగింపు పలకాలని మిత్రదేశాలు నిర్ణయం



2

★దావోస్‌లో జరుగుతున్న ప్రపంచ ఆర్థిక ఫోరం వార్షిక సమావేశంలో డెన్మార్క్ ఆర్కిటిక్ ఐలాండ్ విషయంలో ఐక్యంగా వ్యవహరించాలని అమెరికా మిత్రదేశాలు కీలక నిర్ణయం తీసుకున్నాయి.

## ఎన్డీఏలో చేరిన ఏఎంఎంకే
# అధినేత టీటీవీ దినకరన్

❖తమిళనాడు బీజేపీ ఎన్నికల ఇన్‌చార్జ్ పీయూష్ గోయల్‌ను కలిసి తన నిర్ణయాన్ని ప్రకటించిన దినకరన్




2

ఢిల్లి : అసెంబ్లీ ఎన్నికల వేళ తమిళనాడు రాజకీయాల్లో పొత్తుల పర్వం మొదలైంది. ఏఎంఎంకే అధినేత టీటీవీ దినకరన్ ఎన్ డీఏ కూటమిలో చేరారు. ఈ మేరకు చెన్నైలో తమిళనాడు బీజేపీ ఎన్నికల ఇన్‌ఛార్జ్ పీయూష్ గోయల్‌ను కలిసి తన నిర్ణయాన్ని ప్రకటించారు. ఈ సందర్భంగా టీటీవీ దినకరన్ మాట్లాడారు. రాజీ పడిన వారు ఎప్పుడు ఓడిపోరని అన్నారు. ఇదొక కొత్త ప్రారంభమని తెలిపిన ఆయన దివంగత మాజీ సీఎం జయలలిత మద్దతుదారులుగా తమిళనాడులో కొత్త ప్రభుత్వ ఏర్పాటుకు కృషి చేస్తామని చెప్పారు. వ్యక్తిగత వైరుధ్యాలు పక్కనపెట్టి తమిళనాడు అభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసం ఎన్ డీఏలో చేరానని తెలిపారు. "రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో మేము అన్నాడీఎంకే- బీజేపీ కూటమితో కలిసి బరిలోకి దిగబోతున్నాం. ప్రజలు కోరుకున్నట్లుగా రాష్ట్రానికి మంచి రోజులు తీసుకుచ్చే దిశగా పనిచేయబోతున్నాం. ప్రజల సంక్షేమానికి ఏఎంఎంకే మద్దతు ఇస్తుంది"

## ఉగ్రవాద వ్యతిరేక పోరాటంలో
# ప్రపంచ దేశాల సహకారం అవసరం

❖ఉగ్రవాదం గురించి కీలక వ్యాఖ్యలు చేసిన భారత విదేశాంగ మంత్రి జైశంకర్

❖ ప్రపంచ దేశాలు టెర్రరిజాన్ని సహించకూడద ని వ్యాఖ్యలు



2లో..

ఢిల్లి : భారత్, స్పెయిన్ రెండూ ఉగ్రవాద బాధిత దేశాలనేనని కేంద్ర విదేశాంగ మంత్రి జైశంకర్ తెలిపారు. టెర్రరిజాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రపంచం సహించకూడదని అన్నారు. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా జరిగే పోరాటంలో ప్రపంచ దేశాల సహకారం అవసరమని అభిప్రాయపడ్డారు. ఢిల్లీలో స్పెయిన్ విదేశాంగ మంత్రి జోస్ మాన్యుయెల్ అల్బారెస్‌తో జైశంకర్ భేటీ అయ్యారు. ఈ క్రమంలో ఇరుదేశాలు ఎదుర్కొంటున్న ఉమ్మడి సవాళ్ల గురించి కీలక వ్యాఖ్యలు చేశారు. "ప్రపంచంలో పరిణామాలు క్రమంగా మారు తున్నాయి. ఉమ్మడి సవాళ్లపై దేశాలు పరస్పరం సహకరించడం గతంలో కంటే ఇప్పుడు చాలా అవసరం. ఉగ్రవాదాన్ని ఎదుర్కోవడంలో ఈ సహకారం మరింత అవసరం.

## గ్రీన్ అమ్మోనియా కేంద్రాల్లో పెట్టుబడులు పెట్టండి



2

●రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకురావడమే లక్ష్యంగా దావోస్‌లో జరుగుతున్న ప్రపంచ ఆర్థిక సదస్సులో మంత్రి నారా లోకేశ్ బిజీ బిజీగా గడుపుతున్నారు. వివిధ దేశాలకు చెందిన వ్యాపార వేత్తలు, సీఈఓలతో భేటీ అవుతూ.. పెట్టుబడులను ఆకర్షిస్తున్నారు.

●గ్రీన్ అమ్మోనియా కేంద్రాల్లో పెట్టుబడులు పెట్టండి: మంత్రి లోకేశ్

అమరావతి : దావోస్ లో జరుగుతున్న ప్రపంచ ఆర్థిక సదస్సులో వివిధ దేశాలకు చెందిన వ్యాపార వేత్తలు,

## సింగరేణి అక్రమాలపై
# సీబీఐ దర్యాప్తు జరగాలి

★సింగరేణికి రాష్ట్ర ప్రభుత్వం రూ.47 వేల కోట్ల బకాయిలు ఎప్పుడిస్తారో చెప్పాలని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి డిమాండ్ చేశారు.

★ సింగరేణి భూముల్లో అనేక అక్రమాలు జరుగుతున్నాయని ఆయన ఆరోపించారు.

★రాష్ట్ర ప్రభుత్వం ముందుకొస్తే చర్యలకు కేంద్రం సిద్ధంగా ఉందని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు.



హైదరాబాద్: తెలంగాణకు గుండెలాంటి సింగరేణి.. ఇప్పుడు అవినీతి, అక్రమాలకు కేంద్రంగా మారిందని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. సింగరేణిని బంగారుబాతులా కాంగ్రెస్ వాడుతోందన్నారు. తెలంగాణ విద్యుత్ సంస్థలకు బొగ్గు అందించాలని.. కేంద్రం నైనీ కోల్ బ్లాక్‌ను కేటాయించిందని, కోల్ బ్లాక్‌కు కేంద్రం అన్ని అనుమతులు ఇచ్చిందని స్పష్టం చేశారు. అయితే, టెండర్లు పూర్తి చేయాల్సిన రాష్ట్ర ప్రభుత్వం నాన్చుతోందని కిషన్‌రెడ్డి మండిపడ్డారు.

## రాజధానిగా అమరావతికి చట్టబద్ధత
## పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల్లో బిల్లు!



2

●ఆంధ్రప్రదేశ్ రాజధానిగా అమరావతి చట్టబద్ధతకు రంగం సిద్ధం

●కేబినెట్ ఆమోదం తర్వాత పార్లమెంటులో బిల్లు పెట్టేందుకు సిద్ధమైనట్లు సమాచారం

●2024 జూన్ 2తో ముగిసిన ఉమ్మడి రాజధాని గడువు

మొదటి పేజి తరువాయి

## సింగరేణి అక్రమాలపై సీబీఐ దర్యాప్తు జరగాలి

టెండర్లు రద్దు చేయడమంటే సింగరేణికి అన్యాయం చేసినట్లేనన్నారు.

నిబంధన పెట్టడమేంటి

సైట్ విజిట్‌కు.. సింగరేణి సర్టిఫికెట్ ఇవ్వాలనే నిబంధన పెట్టారని, అయితే సైట్ విజిట్ అనేది సెల్ఫ్ సర్టిఫికేషన్ నిబంధనని పేర్కొన్నారు. కానీ.. సింగరేణి సర్టిఫికెట్ ఇవ్వాలనే నిబంధన పెట్టడమేంటి? అని కిషన్‌రెడ్డి ప్రశ్నించారు. నచ్చినవారికి నైనీ కోల్ బ్లాక్ ఇవ్వాలని చూస్తున్నారన్నారు. గతంలో దీ=హా, ఇప్పుడు కాంగ్రెస్ సింగరేణిని వాడుకుంటున్నాయని, లాభాల బాటిలో ఉన్న సింగరేణిని సమస్యల నిలయంగా మార్చారని కిషన్‌రెడ్డి ఫైర్ అయ్యారు. నచ్చిన వారికి విజిట్ సర్టిఫికెట్లు ఇస్తున్నారని, సింగరేణిని రాజకీయ ప్రయోగశాలగా మార్చేశారని కిషన్‌రెడ్డి మండిపడ్డారు.

పెత్తనం రాష్ట్రానిదే

సింగరేణిలో కేంద్రం వాటా 49%.. కానీ పెత్తనం రాష్ట్రానిదని విమర్శలు గుప్పించారు. కేంద్ర ప్రభుత్వానికి ఏ రకమైన అధికారం లేదని, ఏడుగురు డైరెక్టర్లలో కేంద్రం నుంచి ఇద్దరే ఉంటారని తెలిపారు. సీఎండీ నియామకం కూడా రాష్ట్ర ప్రభుత్వం చేతిలో ఉందన్నారు. కేసీఆర్ హయాంలో ఆడిందే ఆటగా కొనసాగిందని, రాజకీయ జోక్యంతో సింగరేణిని సమస్యల్లోకి నెట్టివేశారని ఆరోపించారు. సింగరేణి ఉద్యోగుల చెమట, రక్తాన్ని దోచుకుంటున్నారని అన్నారు. ఈ విషయంపై సీబీఐ విచారణ జరపాలంటున్నారని అయితే అందుకు రాష్ట్ర ప్రభుత్వం అనుమతి కూడా కావాలని తెలిపారు. ఈ వివాదంలోకి అనవసరంగా తనను లాగుతున్నారన్నారు.

## గ్రీన్ అమ్మోనియా కేంద్రాల్లో పెట్టుబడులు పెట్టండి

సీఈఓలతో భేటీ అవుతూ ఏపీ మంత్రి నారా లోకేశ్ బిజీ బిజీగా గడుపుతున్నారు. తాజాగా.. జపాన్ కు చెందిన ప్రముఖ రెన్యువబుల్ ఎనర్జీ సంస్థ జెరా గ్లోబల్ సీఈవో అండ్ చైర్మన్ యుకియో కానితో మంత్రి లోకేశ్ దావోస్‌లో భేటీ అయ్యారు. ఏపీలోని గ్రీన్ అమ్మోనియా తయారీ కేంద్రాల్లో పెట్టుబడులు పెట్టాలని కోరారు లోకేశ్. జపాన్, ఇతర ఆసియా మార్కెట్లకు లో-కార్బన్ అమ్మోనియాను సరఫరా చేయడానికి మూలపేట, కృష్ణపట్నం, కాకినాడ పోర్టుల ఇన్?ఫ్రాస్ట్రక్చర్ ఉపయోగించుకుని సమీపంలోని గ్రీన్ అమ్మోనియా ఉత్పత్తి కేంద్రాల్లో పెట్టుబడులు పెట్టాలని వారికి విజ్ఞప్తి చేశారు లోకేశ్. పారిశ్రామిక వినియోగదారులకు దృఢమైన క్లీన్ ఎనర్జీ సరఫరా చేయడానికి రాయలసీమలో సౌర-పవన హైబ్రిడ్ ప్రాజెక్టులను అభివృద్ధి చేయాలని వెల్లడించారు. జపాన్ భవిష్యత్తు క్లీన్ ఇంధన దిగుమతులకు మద్దతు ఇవ్వడానికి భారత్‌లో గ్రీన్ హైడ్రోజన్, గ్రీన్ అమ్మోనియా వాల్యూ చైన్లను ఏర్పాటు చేయాలని జెరా సంస నిర్ణయించుకుంది. రెన్యూ ఎనర్జీ గ్లోబల్ తో భాగస్వామ్యం ద్వారా యుటిలిటీ-స్కేల్ పునరుత్పాదక శక్తి తయారీలో భాగస్వామ్యం వహిస్తున్నట్లు జెరా సీఈవో యుకియో వెల్లడించారు. పునరుత్పాదక శక్తితో పాటు ఎలచవతీచెన్?జీ ఆధారిత విద్యుత్ పరివర్తన, గ్రిడ్-బ్యాలెన్సింగ్ పరిష్కారాలపై దృష్టిసారిస్తున్నట్లు తెలిపారు.

## బీఆర్ఎస్ హయాంలో అవినీతి జరిగిందని కవితనే చెప్పారు

కాంట్రాక్టులు పొందిన వ్యక్తులు ఇప్పుడు వారికి చెడ్డవారయ్యారా అని ఆయన ప్రశ్నించారు. హైదరాబాద్ ఇండస్ట్రియల్ ల్యాండ్స్ ట్రాన్స్‌ఫర్మేషన్ (హిల్ట్) పాలసీపై కూడా బీఆర్ఎస్ నాయకులు ఇలాగే ఆరోపణలు చేశారని, అసెంబ్లీలో చర్చకు అవకాశం ఇస్తే బహిష్కరించి వెళ్లిపోయారని ఆయన విమర్శించారు.

## కేటీఆర్ అలా చెబుతుంటే నవ్వు వచ్చింది

హైదరాబాద్ : తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత తన సోదరుడు, బీఆరచవతీచెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై విమర్శలు చేశారు. సికింద్రాబాద్‌ను జిల్లాగా చేయాలని కేటీఆర్ డిమాండ్ చేసిన విషయం తెలిసిందే. మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన 'సేవ్ సికింద్రాబాద్' ర్యాలీకి కేటీఆర్ మద్దతు తెలిపారు. సికింద్రాబాద్‌ను జిల్లాగా చేయాలన్న కేటీఆర్ డిమాండ్‌పై కవిత స్పందిస్తూ, "కేటీఆర్ సికింద్రాబాద్‌ను జిల్లాగా చేయాలని ఉద్యమిస్తుంటే నాకు నవ్వు వస్తోంది. సికింద్రాబాద్‌ను జిల్లాగా చేయాలని డిమాండ్ చేసిన వారిని పదేళ్లు అధికారంలో ఉన్నప్పుడు అణిచివేశారు, జైళ్లలో వేశారు. కానీ, ఇప్పుడు కేటీఆర్ వెళ్లి సికింద్రాబాద్‌ను జిల్లాగా చేయమని మాట్లాడుతున్నారు" అని విమర్శించారు.

### మున్సిపల్ ఎన్నికల్లో పోటీపై కవిత స్పష్టత

రానున్న మున్సిపల్ ఎన్నికల్లో తెలంగాణ జాగృతి పోటీ చేసే విషయమై కవిత మాట్లాడుతూ, జాగృతి ఇంకా పూర్తిస్థాయి రాజకీయ పార్టీగా మారలేదని, అందుకే మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేయడం లేదని అన్నారు. అయితే, ఎన్నికల్లో మద్దతు కావాలని బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, యువత, మహిళలు కోరితే అండగా నిలబడతామని హామీ ఇచ్చారు. రాజకీయాల్లోకి రావాలనుకునే వారు మున్సిపల్ ఎన్నికలను ఉపయోగించుకోవాలని సూచించారు. ముఖ్యంగా మహిళలు, యువత, బీసీలు, ఎస్సీ, ఎస్టీలు రాజకీయాల్లోకి రావాలని ఆమె పిలుపునిచ్చారు.

## ఎన్డీఏలో చేరిన ఏఎంఎంకే అధినేత టీటీవీ దినకరన్

అని దినకరన్ పేర్కొన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో, టీటీవీ దినకరన్ ఏఎంఎంకే పార్టీ ఓట్లు చీలిపోవడంతో దక్షిణ తమిళనాడులోని డీఎంకేకు కలిసొచ్చిందన్న అభిప్రాయం వ్యక్తమైంది. అయితే, తాజాగా టీటీవీ దినకరన్ రాక ఏఐఏడీఎంకేకు అదనపు బలాన్ని చేకూరుస్తుందని విశ్లేషకులు భావిస్తున్నారు. మరోవైపు, ఈ కూటమిని మరింత బలోపేతం చేయడానికి కలిసొచ్చే పార్టీలను కూటమిలోకి చేర్చుకోవడానికి బీజేపీ తీవ్ర ప్రయత్నాలు చేస్తోంది. దినకరన్ మళ్లీ ఎన్ డీఏ కూటమిలో చేరడం సంతోషకరమని కేంద్రమంత్రి పీయూష్ గోయల్ అన్నారు. డీఎంకే అసమర్థ పాలన, ఆ పార్టీ నాయకులు చేసిన అవినీతిని తమిళనాడు ప్రజలకు తెలియజేస్తామని చెప్పారు. 2024 లోక్‌సభ ఎన్నికల్లో దినకరన్ పార్టీ ఎన్ డీఏ కూటమిలో భాగంగా పోటీ చేసింది. అయితే గతేడాది కూటమి నాయకత్వ బాధ్యతలను పళనిస్వామికి అప్పగించగా ఆయన వ్యతిరేకించారు. విజయ్ నేతృత్వంలోని టీవీకే పార్టీతో పొత్తు పెట్టుకోవాలని ప్రయత్నించినా అది సఫలం కాలేదు. చివరకు మళ్లీ ఎన్ డీఏ కూటమిలో చేరారు.

### పళనిస్వామి ఏం అన్నారంటే!

మరోవైపు, టీటీవీ దినకరన్ ఎన్ డీఏలో చేరడాన్ని ఏఐఏడీఎంకే ప్రధాన కార్యదర్శి ఎడప్పాడి కె.పళనిస్వామి స్వాగతించారు. ఈ చర్య 'స్వర్ణయుగం' పాలనను పునఃస్థాపించే ఒక అడుగుగా ఆయన అభివర్ణించారు. ఈ మేరకు అయన ఎక్స్ లో ఓ పోస్ట్ చేశారు. "డీఎంకే పాలనను కూకటివేళ్లతో పెకిలించి, రాష్ట్రంలో వారసత్వ రాజకీయాలకు ముగింపు పలకడమే ఎన్ డీఏ లక్ష్యం." అని పళనస్వామి పేర్కొన్నారు.

### అసెంబ్లీ ఎన్నికలు- రాజకీయ పార్టీలు బిజీ బిజీ!

మరోవైపు, త్వరలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న తమిళనాడులో రాజకీయాలు వేడెక్కాయి. అధికార, విపక్షాలు పోటాపోటీగా తలపడుతుంటే ప్రత్యామ్నాయ శక్తిగా ఎదగాలని టీవీకే ప్రయత్నిస్తోంది. చిన్న పార్టీలన్నీ ఏదో ఒక కూటమిలో చేరిపోయి ఉనికి కాపాడుకునే ప్రయత్నాల్లో ఉన్నాయి. ఐదేళ్లలో తాము చేసిన అభివృద్ధి, సంక్షేమమే మళ్లీ తమ పార్టీని అధికారంలోకి తెస్తాయని డీఎంకే పార్టీ ధీమా వ్యక్తం చేస్తోంది. బీజేపీతో కలిసి అధికార పీఠం అందుకుంటామని అన్నాడీఎంకే నమ్ముతోంది. దశాబ్దాలుగా రెండు పార్టీల పాలనతో విసిగిపోయిన ప్రజలు మార్పుకు ఓటేస్తారని విజయ్ ఆశతో ఉన్నారు. ఇదిలా ఉండగా, తెలంగాణ మాజీ గవర్నర్, బీజేపీ తమిళనాడు మాజీ అధ్యక్షురాలు తమిళిసై సౌందరరాజన్ నేతృత్వంలో ఎన్నికల మేనిఫెస్టో కమిటీని బీజేపీ ఇదివరకే ఏర్పాటు చేసింది. 2026 అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో తమిళనాడులో రాజకీయ పార్టీలు పొత్తుల చర్చలు, ఎన్నికల వ్యూహాలు, మేనిఫెస్టోల తయారీ తదితర పనుల్లో నిమగ్నమయ్యాయి. అన్నాడీఎంకేతో పొత్తు కుదుర్చుకున్న బీజేపీ, తమిళిసై నేతృత్వంలో ఎన్నికల మేనిఫెస్టో తయారీ కమిటీని ఏర్పాటు చేసింది. ఇందులో బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు దురైసామి తదితర 12 మంది సభ్యులు ఉన్నారు.

## గాజా కోసం ట్రంప్ 'శాంతి మండలి'.. చేరడానికి అంగీకరించిన ఇజ్రాయెల్

ఏర్పాటు చేసిన ఈ మండలికి ట్రంప్ ఛైర్మన్‌గా వ్యవహరించనున్నారు. ఈ మండలిలో చేరడానికి భారత్?తో సహా అనేక దేశాలకు ఆహ్వానం అందింది. యూఏఈ, మొరాకో, వియత్నాం వంటి దేశాలు మండలిలో చేరడానికి సుముఖత వ్యక్తం చేశాయి. యూకే, రష్యా, యూరోపియన్ యూనియన్ దేశాలు స్పందించాల్సి ఉంది. ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మాక్రాన్ ఇందులో చేరడానికి నిరాకరించారు.

## బాచుపల్లిలో రూ. 300 కోట్ల విలువైన పార్కును కాపాడిన హైడ్రా

అయితే, 2023లో కొందరు ప్రైవేటు వ్యక్తులు ఈ పార్కును ధ్వంసం చేసి, రాత్రికి రాత్రే ప్రహరీ గోడ నిర్మించారు. తమ భూమిగా ప్రచారం చేసుకుంటూ కబ్జాకు పాల్పడ్డారు. దీనిపై ప్రజావాణిలో అందిన ఫిర్యాదుతో హైడ్రా అధికారులు స్పందించారు. క్షేత్రస్థాయిలో పరిశీలించి అది ప్రభుత్వ పార్కు స్థలమేనని నిర్ధారించుకున్నారు. హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ ఆదేశాల మేరకు మంగళవారం అక్రమ నిర్మాణాలను కూల్చివేశారు. భూమి చుట్టూ ఫెన్సింగ్ వేసి, ప్రభుత్వ ఆస్తిగా పేర్కొంటూ హైడ్రా బోర్డులను ఏర్పాటు చేశారు. అదేవిధంగా, సమీపంలో కబ్జాకు గురైన 30 గుంటల ఎమ్మార్వో కార్యాలయ స్థలాన్ని కూడా స్వాధీనం చేసుకుని రక్షణ చర్యలు చేపట్టారు. విలువైన ప్రభుత్వ భూమిని కబ్జాదారుల నుంచి కాపాడటంతో బాచుపల్లి స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. హైడ్రా అధికారులకు, ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలుపుతూ మద్దతుగా నినాదాలు చేశారు.

# రాజధానిగా అమరావతికి చట్టబద్ధత - పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల్లో బిల్లు!

మొదటి పేజి తరువాయి

అమరావతి : ఆంధ్రప్రదేశ్ రాజధానిగా అమరావతి చట్టబద్ధతకు రంగం సిద్ధమవుతోంది. కేబినెట్? ఆమోదం తర్వాత పార్లమెంటులో బిల్లు పెట్టేందుకు కేంద్రం సిద్ధమైనట్లు తెలిసింది. 10 ఏళ్లపాటు 2 రాష్ట్రాలకు రాజధానిగా ఉన్న హైదరాబాద్? గడువు 2024 జూన్? 2తో ముగిసింది. రాజధానిగా అమరావతిని ప్రకటించాలని కేంద్రానికి రాష్ట్ర ప్రభుత్వం నివేదించింది. రాజధాని ఎంపిక ప్రక్రియ, నిర్మాణాలపై కేంద్రానికి నోట్? అందజేసింది. ఏ తేదీ నుంచి రాజధానిగా ప్రకటించాలో కేంద్ర హోంశాఖ చెప్పాలంది. 2024 జూన్ 2 నుంచే రాజధానిగా ప్రకటించాలని రాష్ట్ర ప్రభుత్వం విజ్ఞప్తి చేసింది. సంబంధిత కేంద్ర శాఖల నుంచి హోంశాఖ అభిప్రాయాలు కోరడంతో పలు మంత్రిత్వ శాఖలు ఇప్పటికే తమ అభిప్రాయాలు వ్యక్తపరిచాయి. పట్టణాభివృద్ధి, న్యాయ శాఖలు ఇంకా అభిప్రాయాలు చెప్పాల్సి ఉంది. ఈ బడ్జెట్ సమావేశాల్లోనే రాజధాని ప్రకటించేందుకు చర్యలు తీసుకున్నట్లు తెలుస్తోంది. పార్లమెంటులో బిల్లు ప్రవేశపెట్టే ముందు కేబినెట్?లో చర్చించి ఆమోదించనున్నట్లు తెలిసింది. ఈ మేరకు కేబినెట్ నోట్ తయారీలో హోంశాఖ నిమగ్నమైనట్లు అధికారులు వెల్లడించారు. స్వచ్ఛందంగా 34 వేల ఎకరాలు: రాజధాని అమరావతి నిర్మాణానికి 29 గ్రామాల రైతులు ముందుకొచ్చి 34వేల ఎకరాలు స్వచ్ఛందంగా ఇచ్చారు. సింగపూర్ ప్రభుత్వ సహకారంతో మాస్టర్‌ప్లాన్ రూపొందించారు. తెలుగుదేశం పార్టీ ప్రభుత్వ హయాంలోనే అక్కడ అసెంబ్లీ, సచివాలయ భవనాలు నిర్మించి పాలన ప్రారంభించారు. పెద్దఎత్తున రహదారులు, భవనాల నిర్మాణం మొదలైంది. 2019లో వైఎస్సార్సీపీ అధికారంలోకి రావడంతో అమరావతి పనులు నిలిచిపోయాయి. నాటి సీఎం జగన్? మూడు రాజధానుల ప్రతిపాదన తెచ్చారు. 2024లో కూటమి అధికారంలోకి రావడంతో అమరావతికి మళ్లీ వెలుగులొచ్చాయి. రాజధాని నిర్మాణం కోసం రూ.58వేల కోట్లతో పనులు ప్రారంభించారు. అమరావతికి భవిష్యత్తులో ఇబ్బందులు ఎదురుకాకుండా విభజన చట్టంలో సవరణ చేసేలా చూస్తామని హామీ ఇచ్చారు. ఏపీ రాజధానిగా అమరావతిని నోటిఫై చేస్తూ పార్లమెంటు ద్వారా విభజన చట్టంలో సవరణ చేయాలని కేంద్రాన్ని కోరారు.

అసలు రాష్ట్ర విభజన చట్టంలో ఏముందంటే:

పార్ట్-2 కింద 5(1) : నిర్ణయించిన తేదీ నుంచి పదేళ్లకు మించకుండా ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలకు ఉమ్మడి రాజధానిగా హైదరాబాద్? ఉంటుంది.

పార్ట్-2 కింద 5(2) : సబ్ సెక్షన్ 5(1)లో పేర్కొన్న గడువు ముగిసిన తర్వాత తెలంగాణ రాజధానిగా హైదరాబాద్? కొనసాగుతుంది. ఆంధ్రప్రదేశ్?కు నూతన రాజధాని ఏర్పాటవుతుంది.

రాజధానిగా అమరావతిని ఎలా నోటిఫై చేస్తారు:

ఆంధ్రప్రదేశ్ నూతన రాజధానిగా అమరావతిని ప్రకటిస్తూ విభజన చట్టంలో సవరణ చేస్తారు.

పార్ట్ 2-5(2) సబ్‌సెక్షన్‌లో ఆంధ్రప్రదేశ్?కు నూతన రాజధాని ఏర్పాటవుతుంది అనేచోట అమరావతి కేంద్రంగా ఆంధ్రప్రదేశ్?కి నూతన రాజధాని ఏర్పాటైందని పేర్కొంటారుఇప్పటికే రాజధాని అమరావతి పనులు అత్యంత వేగంగా జరుగుతున్న సంగతి తెలిసిందే. దేశ విదేశాల నుంచి పెట్టుబడిదారులు వచ్చి ఇక్కడ తమ సంస్థల నిర్వహణకు ఎంఓయూలు చేసుకున్న సంగతి తెలిసిందే. డేటా సెంటర్ సహా ఎన్నో కంపెనీలు రానున్నాయి. ఇదిలా ఉండగా మరోవైపు రాజధాని అమరావతి నగర విస్తరణలో భాగంగా రెండో విడత భూసమీకరణకు యంత్రాంగం పకడ్బందీ కార్యాచరణ ప్రణాళిక రూపొందిస్తోంది. తుళ్లూరు మండలంలో 3 గ్రామాలు, పల్నాడు జిల్లా అమరావతి మండలంలో 4 గ్రామాల పరిధిలో రైతుల నుంచి భూమి సమీకరిస్తున్నారు.

# ఏపీని గ్లోబల్ బ్రాండ్‌గా తీర్చిదిద్దుతున్నాం

మొదటి పేజి తరువాయి

మాట్లాడిన సీఎం.. రాష్ట్రంలో పారిశ్రామికాభివృద్ధి విషయంలో జరుగుతున్న పరిణామాలను, ప్రభుత్వ పాలసీలను వివరించారు.

నిరంతరం పనిచేస్తా..

ముఖ్యమంత్రి చంద్రబాబు తన సంభాషణలో పలు కీలక అంశాలను ప్రస్తావించారు. ప్రపంచ ఆర్థిక సదస్సు ద్వారా పెట్టుబడులు ఆకర్షించడంతో పాటు వివిధ రంగాల్లో నూతన పరిణామాలను గమనించడానికి ఈ సదస్సు అద్భుతమైన వేదికగా ఉందన్నారు. గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్?ను, ప్రస్తుత ఆంధ్రప్రదేశ్?ను బ్రాండింగ్ చేసేందుకు వరల్డ్ ఎకనామిక్ ఫోరంను తాను ఉపయోగించుకున్నానని చెప్పారు. రాష్ట్రానికి బ్రాండింగ్ వస్తే పెట్టుబడులు వస్తాయని, దానివల్ల అభివృద్ధి జరుగుతుందని.. తద్వారా పేదలకు సంక్షేమం అందించవచ్చని సీఎం వివరించారు. నాడు సింగపూర్ మాజీ అధ్యక్షుడు లీ క్వాన్ యూ, మలేషియా మాజీ అధ్యక్షుడు మహతీర్ తనకు స్ఫూర్తిగా నిలిచారని చంద్రబాబు పేర్కొన్నారు. తాను ఆశావాదినని, భారీ లక్ష్యాలు నిర్దేశించుకోవడం, వాటి కోసం నిరంతరం పనిచేయడం తనకు అలవాటని అన్నారు. ముందుచూపుతో వ్యవహరించి, వినూత్నంగా ఆలోచించి, చిత్తశుద్ధితో కష్టపడి పనిచేస్తే ఏదైనా సాధ్యమని నమ్ముతానని సీఎం చెప్పారు. యువతకు ఇదే విషయాన్ని చెబుతూ, ఆ దిశగా ప్రోత్సహిస్తున్నానని తెలిపారు.

లోకేశ్ చొరవ వల్లే..

తమది పరిశ్రమల ఫ్రెండ్లీ గవర్నమెంట్ అని పేర్కొన్న ముఖ్యమంత్రి.. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ నుంచి స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానం ద్వారా త్వరితగతిన అనుమతులు ఇస్తున్నామని చెప్పారు. పరిశ్రమలకు ఎస్క్రో ఖాతా ద్వారా ప్రోత్సాహకాలు ఇచ్చే విధానాన్ని అమలు చేస్తున్నామని, వాటి నుంచి పరిశ్రమల స్థాపన వరకు ప్రతి అంశాన్ని రియల్ టైమ్?లో మానిటర్ చేస్తున్నామని వివరించారు. పరిశ్రమలకు వేగంగా అనుమతులు ఇవ్వడంతో పాటు ఉత్పత్తి వేగంగా జరిగేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. విశాఖపట్నానికి గూగుల్ కంపెనీ రావడం ఏపీ అభివృద్ధిలో గొప్ప ముందడుగుగా చంద్రబాబు అభివర్ణించారు. ఏపీ ఐటీ మంత్రి లోకేశ్ ఈ విషయంలో చూపిన చొరవ, ఫాలో?అప్ వల్లే ఆ పెట్టుబడి సాధించామని చెప్పారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే గూగుల్ పెట్టుబడిపై లోకేశ్ సంప్రదింపులు జరిపారని ముఖ్యమంత్రి తెలిపారు.

సంస్కరణలను అందిపుచ్చుకుంటాం...

వ్యవసాయంలో టెక్నాలజీ వినియోగంతో పరిస్థితులు పూర్తిగా మారుతున్నాయని, రాష్ట్రంలో అగ్రిటెక్ విధానాన్ని అమలు చేస్తున్నామని చంద్రబాబు పేర్కొన్నారు. గ్రీన్ ఎనర్జీ, గ్రీన్ అమ్మోనియా గురించి అంతా చర్చిస్తున్న సమయంలోనే ఏపీలో ఉత్పత్తికి అడుగులు వేసి పరిశ్రమ నిర్మిస్తున్నామని చెప్పారు. విదేశాలకు గ్రీన్ అమ్మోనియా ఉత్పత్తి ఎగుమతి చేసేందుకు ఇప్పటికే ఒప్పందాలు జరిగాయని తెలిపారు. టెక్నాలజీ, టెలికాం, విద్యుత్, ఏవియేషన్, నేషనల్ హైవేస్ రంగాల్లో వచ్చిన సంస్కరణలతో దేశ దశ దిశ మారిపోయిందని చంద్రబాబు అన్నారు. 30ఏళ్ల క్రితం దేశ అభివృద్ధిలో కీలక అడుగులు పడ్డాయని.. నేడు ప్రతి రంగంలో దేశం అద్భుత పురోగతి సాధిస్తోందని చెప్పారు. అప్పుడు.. ఇప్పుడు సంస్కరణలను అందిపుచ్చుకుంటున్నామని, ఆ సంస్కరణలే తమ రాష్ట్రంలోని యువతకు అవకాశాలు కల్పించాయని సీఎం వివరించారు.

అద్భుత ప్రణాళికతో రాజధాని నిర్మాణం..

రాజధాని నిర్మాణం ఒక అవకాశమని.. అద్భుతమైన ప్రణాళికతో రాజధాని నిర్మాణం జరుగుతోందని చెప్పారు చంద్రబాబు. అమరావతి భవిష్యత్ నగరంగా ఉంటుందని, టెక్నాలజీ, గ్రీన్-బ్లూ సిటీగా అమరావతిని నిర్మిస్తున్నామని తెలిపారు. టూరిజం అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నామని, మా రాష్ట్రంలో అద్భుతమైన పర్యాటక ప్రాంతాలున్నాయని అన్నారు. ఏపీలో గ్లోబల్ లీడర్?షిప్ సెంటర్ ఏర్పాటు చేయాలనేది తన ఆలోచనగా చంద్రబాబు పేర్కొన్నారు. ఏపీ అమలు చేస్తున్న విధానాలను, చేస్తున్న ఆలోచనలను, వేగంగా తీసుకుంటున్న నిర్ణయాలను జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు లభిస్తోందని చెప్పారు. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పారిశ్రామిక రంగం ఏపీ గురించి చర్చించుకుంటోందని తెలిపారు సీఎం.

భారత్‌కు అదనపు బలం అదే..

చైనా, జపాన్ సహా అనేక దేశాల్లో ఉన్న ఏజింగ్ సమస్య భారతదేశానికి లేదని, సమర్థ మానవ వనరులు, టెక్నాలజీ ఇండియా అదనపు బలమని అన్నారు. ఒకప్పుడు భారత్ ఎలక్ట్రానిక్స్ వస్తువులను దిగుమతి చేసుకునేదని.. అలాంటి పరిస్థితి నుంచి ఆ రంగంలో ఎగుమతులు చేసే స్థాయికి చేరుకుందని చెప్పారు. గతంలో డబుల్ డిజిట్ గ్రోత్ అంటే నమ్మలేదని, ఇప్పుడు అదే నిజమైందని ముఖ్యమంత్రి చంద్రబాబు వ్యాఖ్యానించారు.

# ఉగ్రవాద వ్యతిరేక పోరాటంలో ప్రపంచ దేశాల సహకారం అవసరం

మొదటి పేజి తరువాయి

భారత్, స్పెయిన్ రెండూ ఉగ్రవాద బాధిత దేశాలు. ఉగ్రవాదాన్ని ప్రపంచ దేశాలు సహించకూడదు. టెర్రరిజం పట్ల జీరో టాలరెన్స్ ప్రదర్శించాలి." అని కేంద్ర విదేశాంగ మంత్రి జైశంకర్ అభిప్రాయపడ్డారు. అలాగే స్పెయిన్‌లోని కార్డోబాలో జనవరి 18న జరిగిన రైలు ప్రమాదంపైనా జైశంకర్ స్పందించారు. ఆ రైలు యాక్సిడెంట్‌లో మరణించిన 40 మంది మృతుల కుటుంబాలకు ప్రగాఢ సంతాపం తెలియజేశారు. క్షతగాత్రులు త్వరగా కోలువాలని ఆకాక్షించారు. కాగా, పట్టాలు తప్పిన హైస్పీడ్ రైలును మరో హైస్పీడ్ రైలు ఢీకొనడంతో స్పెయిల్‌లో దుర్ఘటన జరిగింది. ఈ యాక్సిడెంట్‌లో 40 మంది చనిపోగా, మరో 150 మందికిపైగా గాయపడ్డారు. "భారత్, స్పెయిన్ స్నేహపూర్వక సంబంధాలను కలిగి ఉన్నాయి. ఇరుదేశాలు మధ్య దౌత్య సంబంధాలు ఈ ఏడాది 70వ వార్షికోత్సవాన్ని జరుపుకుంటున్నాయి. వచ్చే నెలలో భారత్ ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్‌ను నిర్వహిస్తోంది. ఏఐ పట్ల మా విధానం అందరినీ కలుపుకొని వెళ్లడమే. వడోదరలోని ఎయిర్‌బస్-టాటా జ-295 ఫైనల్ అసెంబ్లీ లైన్‌ను 2024 అక్టోబరులో సంయుక్తంగా ప్రారంభించాం. ఈ ఏడాది సెప్టెంబర్ నాటికి ఫ్యాక్టరీ నుంచి మొదటి మేడ్ ఇన్ ఇండియా జ-295 విమానం బయటకు వస్తుందని మేము ఆశిస్తున్నాం.

జైశంకర్, కేంద్ర విదేశాంగ మంత్రి

### యోగా, ఆయుర్వేదం, దేశ సంస్కృతి స్పెయిల్‌లో ప్రాచుర్యం పొందాయి : జైశంకర్

అలాగే ఇరుదేశాల మధ్య ఉన్న సాంస్కృతిక సంబంధాలను జైశంకర్ హైలెట్ చేశారు. యోగా, ఆయుర్వేదం, భారతీయ సంస్కృతి స్పెయిన్‌లో ప్రాచుర్యం పొందాయని అన్నారు. స్పానిష్ భాష, సంస్కృతిపై భారత్‌లో ఆసక్తి పెరుగుతోందని పేర్కొన్నారు. "యూరోపిన్ యూనియన్‌లో భాగమైన స్పెయిన్ భారతదేశ అగ్ర వాణిజ్య భాగస్వాములలో ఒకటి. ఇరుదేశాల ద్వైపాక్షిక వాణిజ్యం 8 బిలియన్ డాలర్లు దాటింది. ఆర్థిక భాగస్వామ్యం ఇరు దేశాల బంధాలకు ఒక కీలకమైన స్తంభంలాంటిది. స్పానిష్ కంపెనీలు భారత్‌లో ముఖ్యంగా మౌలిక సదుపాయాలు, పునరుత్పాదక ఇంధనం, ఇంజినీరింగ్, స్మార్ట్ సిటీలలో పెట్టుబడులు పెడుతున్నాయి. భారతీయ కంపెనీలు స్పెయిన్‌లో ఐటీ, ఫార్మాస్యూటికల్స్, ఆటోమోటివ్ భాగాలలో ఇన్వెస్ట్ చేస్తున్నాయి. ఈ వ్యాపార సహకారాన్ని మరింతగా పెంచుకోవడానికి భారత్ కృషి చేస్తోంది. " అని జైశంకర్ వెల్లడించారు.

త్వరలో భారత పర్యటనకు స్పెయిన్ ప్రధాని : జోస్ మాన్యుయెల్ అల్బరేస్

స్పెయిన్ అధ్యక్షుడు పెడ్రో సాంచెజ్ పెరెజ్ త్వరలో భారత పర్యటనకు రానున్నారని ఆ దేశ విదేశాంగ మంత్రి జోస్ మాన్యుయెల్ అల్బరేస్ తెలిపారు. భారత ప్రధాని నరేంద్ర మోదీ కూడా త్వరలో స్పెయిన్ పర్యటనకు వస్తారని అశిస్తున్నామని పేర్కొన్నారు. దిల్లీలో జైశంకర్‌తో భేటీలో అల్బరేస్ ఈ వ్యాఖ్యలు చేశారు. "కార్డోబాలో ఇటీవల జరిగిన రైలు ప్రమాద బాధితులకు సంతాపం తెలిపినందుకు జైశంకర్‌కు ధన్యవాదాలు. ఈ అత్యంత బాధాకరమైన తరుణంలో స్పానిష్ ప్రజలకు మీరు పంపిన సంఘీభావ సందేశం పంపినందుకు థ్యాంక్స్. సంస్కృతి, పర్యాటకం, కృత్రిమ మేధస్సు కోసం ఉద్దేశించిన డ్యూయల్ ఇయర్‌కు సంబంధించిన లోగో భారత్, స్పెయిన్ ఉమ్మడి దార్శనికతను ప్రతిబింబిస్తుంది. " అని అల్బరేస్ వెల్లడించారు. ప్రపంచంలో పెను మార్పులు చోటు చేసుకుంటున్న తరుణంలో భారత్ వంటి విశ్వసనీయ దేశంతో స్పెయిన్ సంబంధాలను పెంపొందించుకోవడం చాలా అవసరమని అల్బరేస్ అభిప్రాయపడ్డారు. "ప్రపంచంలో క్లిష్టమైన పరిస్థితులు ఉన్న ఈ సమయంలో అంతర్జాతీయ చట్టాన్ని విశ్వసించే, ఐక్యరాజ్యసమితి చార్టర్ సూత్రాలను సమర్థించే భారత్ వంటి విశ్వసనీయ దేశంతో సంబంధాలను పెంపొందించుకోవడం స్పెయిన్‌కు చాలా ముఖ్యం. ఈయూ-భారత్ మధ్య స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం కుదరితే ఒక సానుకూల సంకేతం అవుతుంది. స్పెయిన్, భారత్ ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న రెండు ఆర్థిక వ్యవస్థలు. " అని అల్బరేస్ స్పష్టం చేశారు.


# గ్రేట్ దావోస్ డివోర్స్.. ట్రంప్ గ్రీన్‌లాండ్ ఎత్తుగడలకు ముగింపు పలకాలని మిత్రదేశాలు నిర్ణయం

మొదటి పేజి తరువాయి

దావోస్: గ్రీన్‌లాండ్ విషయంలో అమెరికా అధ్యక్షుడు ట్రంప్ పట్టువిడుపుల్లేని ధోరణి సాగిస్తున్నారు. తమకు మద్దతు ప్రకటించని మిత్రదేశాలపై సుంకాలతో విరుచుకుపడుతున్నారు. దారికి రాకుంటే మరిన్ని సుంకాలు విధిస్తామంటూ హెచ్చరిస్తున్నారు. దీనిపై డెన్మార్, యూరోపియన్ దేశాల నుంచి వ్యతిరేకత వ్యక్తమవుతుండగా, దావోస్‌లో జరుగుతున్న ప్రపంచ ఆర్థిక ఫోరం వార్షిక సమావేశంలో డెన్మార్క్ ఆర్కిటిక్ ఐలాండ్? విషయంలో ఐక్యంగా వ్యవహరించాలని అమెరికా మిత్రదేశాలు కీలక నిర్ణయం తీసుకున్నాయి. ట్రంప్ అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే ప్రపంచ రాజకీయ, ఆర్థిక వ్యవస్థలను తలకిందులు చేస్తుండటంపై మండిపడ్డాయి.

### బలవంతపు చట్టానికి లొంగొద్దు

నిబంధలు లేని ప్రపంచంలోకి వెళ్తున్నామని ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మెక్రాన్ ఈ సందర్భంగా విమర్శలు గుప్పించారు. సామ్రాజ్యవాదం మళ్లీ పురుడుపోసుకుంటోందని ట్రంప్ గ్రీన్‌లాండ్ హెచ్చరికలపై వ్యాఖ్యానించారు. బలవంతపు చట్టానికి ఐరోపా సమాఖ్య (ఈయూ) లొంగకూడదన్నారు. అమెరికాకు వ్యతిరేకంగా ఈయూ తన యాంటీ-కోఎర్షన్ ఇన్‌స్ట్రుమెంట్‌ను ఉపయోగించాల్సి వస్తుందనేది పిచ్చి ఆలోచన అన్నారు. 'మనం ఎక్కువ వృద్ధిని కోరుకుంటున్నాం.




ప్రపంచంలో ఎక్కువ స్థిరత్వాన్ని కోరుకుంటున్నాం. బెదిరింపులకు బదులుగా గౌరవాన్ని, క్రూరత్వానికి బదులుగా చట్టబద్ధతను కోరుకుంటున్నాం' అని అన్నారు. దావోస్ సదస్సు కోసం ట్రంప్ స్విట్జర్లాండ్‌కు చేరుకోవడానికి ముందు మెక్రాన్ ఈ వ్యాఖ్యలు చేశారు. మెక్రాన్ ఈ సమావేశంలో సన్?గ్లాసెస్?తో పాల్గొనడం కూడా ఆసక్తికరమైంది. ట్రంప్‌కు ఏదైనా సందేశం ఇస్తున్నారా అంటూ వరసు పోస్టులు రావడంపై ఆయన వెంటనే స్పందించారు. తనకు చిన్నపాటి కంటి సమస్య ఉందని వెల్లడించారు. కాగా, యూరోపియన్ కమిషన్ అధ్యక్షురాలు ఉర్సెలా వాన్ డెర్ లేయన్ సైతం తన ప్రసంగంలో నేరుగా ట్రంప్ పేరును ప్రస్తావించకుండానే ప్రపంచంలో వస్తున్న భారీ మార్పులకు ప్రతిస్పందించాల్సిన అవసరం ఉందన్నారు. మార్పుల వేగం, పరిణామం యూరప్?లో స్వాతంత్ర్యంపై ఏకాభిప్రాయాన్ని పెంచిందని పేర్కొన్నారు. నూతన స్వతంత్ర యూరప్?ను నిర్మించుకునేందుకు ఈ అవకాశాన్ని ఉపయోగించుకునే సమయం వచ్చిందన్నారు. బెల్జియం ప్రధానమంత్రి బార్ట్ డి వెవర్ మాట్లాడుతూ, 27 సభ్య దేశాల ఐరోపా సమాఖ్య ఒక 'కూడలి' లో ఉందని, ఉక్రెయిన్ యుద్ధంలో అమెరికా మద్దతు, ట్రంప్?ను శాంతింపచేసేందుకు ప్రయత్నించిన తర్వాత ఎదుర్కొన్న అది దారుణ పరిస్థితి నుంచి ఎలా బయటపడాలో నిర్ణయించుకోవాలన్నారు. గ్రీన్?లాండ్ విషయంలో సుంకాలు విధిస్తామంటూ ట్రంప్ చేస్తున్న బెదరింపులపై మాట్లాడుతూ.. 'సంతోషకరమైన సేవకుడిగా ఉండటం ఒక విషయం. దుర్భరమైన బానిసగా ఉండటం మరొకటి. ఇప్పుడు మీరు వెనక్కి తగ్గితే గౌరవాన్ని కోల్పోతారు. అందుకే మనం ఏకం కావాలి. మీరు లక్ష్మణ రేఖను దాటారని ట్రంప్?కు చెప్పాలి. మనం కలిసికట్టుగా నిలబడతామా, విడిపోతామా' అని ఆయన ప్రశ్నించారు. కెనడా ప్రధానమంత్రి మార్క్ కార్నే మరింత ఘాటుగా స్పందించారు. అమెరికా సారథ్యంలోని ప్రపంచ పాలనా వ్యవస్థ ఒక విచ్ఛిన్నాన్ని ఎదుర్కొంటోందన్నారు. మనం పరివర్తనలో కాదు, విచ్ఛిన్నంలో ఉన్నామని పేర్కొన్నారు. అంతర్జాతీయ నియమాల ఆధారిత క్రమం కథ పాక్షికంగా అబద్ధమని మనకు తెలుసునని, బలవంతులు సౌకర్యవంతంగా ఉన్నప్పుడు తమను తాము మినహాయించుకుంటారని, బాధితుడు, నిందితుడి గుర్తింపును బట్టి వేర్వేరు కఠినత్వంతో చట్టాన్ని వర్తింపజేస్తారని అన్నారు.

# తెలంగాణకు 1,000 కోట్ల పెట్టుబడులు.. దావోస్‌లో సర్కార్ కీలక ఒప్పందం

మొదటి పేజి తరువాయి


ప్రణాళికలు సిద్ధమవుతున్నాయి. దీంతో రాష్ట్రం.. విమానయాన, ఏరోస్పేస్ రంగాల్లో మరింత బలోపేతమయ్యే అవకాశం ఉంది.

### బ్లైజ్ కంపెనీతో ఎంవోయూ..

అలాగే.. కాలిఫోర్నియా కేంద్రంగా ఉన్న బ్లైజ్ కంపెనీతో మరో ఎంవోయూ కుదిరింది. వరల్డ్ ఎకనమిక్ ఫోరమ్ వేదికపై సీఎం రేవంత్ రెడ్డితో బ్లైజ్ సీఈఓ దినాకర్ మునగాలా సమావేశమయ్యారు. హెల్త్?కేర్, మాన్యుఫ్యాక్చరింగ్, ఎనర్జీ రంగాల్లో పైలట్ ప్రాజెక్టులపై చర్చలు జరిగాయి. తక్కువ విద్యుత్ వినియోగంతో హార్డ్ వేర్, ఫుల్-స్టాక్ సాఫ్ట్‌వేర్ అభివృద్ధిలో బ్లైజ్ సంస్థ అగ్రగామి. ఈ ఒప్పందం ద్వారా హైదరాబాద్‌లో రీసెర్చ్ అండ్ డెవెలప్మెంట్ సెంటర్? విస్తరణకు బ్లైజ్ నిర్ణయం తీసుకుంది. ఈ ఒప్పందంతో తెలంగాణలో ఎలక్ట్రానిక్స్, సెమీ కండక్టర్, రంగాలకు ఊపిరి లభించనుంది. తెలంగాణను డేటా సెంటర్ హబ్?గా మార్చడమే లక్ష్యమని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. తెలంగాణ ఇన్నోవేషన్ హబ్ ప్రారంభంకానుందని మంత్రి శ్రీధర్ బాబు ప్రకటించారు.

### తెలంగాణలో స్టీల్ ప్లాంట్

అంతేకాకుండా.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని 'తెలంగాణ రైజింగ్' బృందం రష్మి గ్రూప్?తో స్టీల్ ప్లాంట్ ఏర్పాటుకు సంబంధించిన భారీ ఎంవోయూ (వీశీఖ) కుదుర్చుకుంది. తెలంగాణలో రష్మి గ్రూప్ ఆధునిక స్టీల్ ప్లాంట్?ను ఏర్పాటు చేసేందుకు ముందుకు వచ్చింది. దీనికి సుమారు 12,500 కోట్ల రూపాయల పెట్టుబడి పెట్టనుంది. ఈ ప్రాజెక్ట్ ద్వారా రాష్ట్రంలో 12 వేల మందికి ప్రత్యక్షంగా, పరోక్ష ఉద్యోగాలు కల్పించే అవకాశం ఉంది. డక్టైల్ ఐరన్ పైపుల తయారీలో అంతర్జాతీయంగా గుర్తింపు పొందిన రష్మి గ్రూప్... ఆసియా, యూరప్, ఆఫ్రికా, అమెరికా దేశాల్లో విస్తృత కార్యకలాపాలు నిర్వహిస్తోంది. తెలంగాణ ప్రభుత్వం ఈ ప్రాజెక్టుకు అవసరమైన అన్ని అనుమతులు, బొగ్గు లింకేజీలు అందిస్తామని హామీ ఇచ్చింది. గ్రీన్ మాన్యుఫ్యాక్చరింగ్, సర్క్యులర్ ఎకానమీ విధానాలపై కూడా భాగస్వామ్య చర్చలు జరిగాయి. కాగా.. సీఎం రేవంత్.. జనవరి 20 నుంచి 23 వరకు దావోస్?లోని డబ్ల్యూఈఎఫ్ 2026 సదస్సులో



పాల్గొననున్నారు. జనవరి 19న మేడారంలో సమ్మక్క-సారలమ్మ దేవాలయాన్ని సందర్శించి పూజలు చేసిన అనంతరం, హైదరాబాద్ నుంచి స్విట్జర్లాండ్?కు బయలుదేరారు సీఎం. జ్యూరిచ్ ఎయిర్?పోర్ట్?లో ఆయనకు తెలంగాణ దయాస్పోరా సభ్యులు ఘన స్వాగతం పలికారు. పర్యటనలో సీఎంతో పాటు ఐటీ, పరిశ్రమల మంత్రులు డి.శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస రెడ్డి, స్పెషల్ చీఫ్ సెక్రెటరీలు జయేశ్ రంజన్, సంజయ్ కుమార్, సీఎం స్పెషల్ సెక్రెటరీ అజిత్ రెడ్డి తదితరులు ఉన్నారు. 'తెలంగాణ రైజింగ్ 2047' విజన్?ను ప్రపంచ నాయకులు, సీఈఓల ముందు ప్రదర్శించడమే ప్రధాన లక్ష్యంగా రేవంత్ దావోస్ పర్యటన కొనసాగుతోంది.

# సంపాదకీయం

## విపక్ష వైరుధ్యాలే బీజేపీ విజయ సోపానాలు

'భారత రాజకీయాల్లో కులం పోషించే సంక్లిష్ట పాత్రను గుర్తించడంలో కమ్యూనిస్టులు విఫలమయ్యారని అంగీకరించాలి. అదే విధంగా ప్రజలపై మతం ప్రభావాన్ని పూర్తిగా అర్థం చేసుకోవడంలో కూడా మేము విఫలమయ్యాం. కమ్యూనిస్టులు అనుసరించే గతితార్కిక భౌతికవాదం ప్రజల చేతనలో భాగం కాలేదు' అని మరియం అలెగ్జాండర్ బేబీ గత ఏడాది పార్టీ ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన తర్వాత ఒక ఇంటర్వ్యూలో అన్నారు. కేరళకు చెందిన బేబీ హయాంలోనే ఇవాళ కమ్యూనిస్టుల ఏకైక కోట అయిన ఆ రాష్ట్రంలో సీపీఐ(ఎం) నేతృత్వంలోని ఎల్?డీఎఫ్ అధికారం కోల్పోయే ప్రమాదాన్ని ఎదుర్కొంటోంది. ఆ స్థానంలో కాంగ్రెస్ సారథ్యంలోని ఎల్?డీఎఫ్ పది సంవత్సరాల తర్వాత అధికారంలోకి వచ్చే అవకాశాలు ఉన్నప్పటికీ కేరళలో పెరుగుతోన్న బీజేపీ ప్రభావాన్ని అడ్డుకోలేకపోతోంది. మతపరమైన సంప్రదాయాలు, విశ్వాసాల గురించి జనంలో ప్రస్తావించేటప్పుడు ఆచితూచి మాట్లాడాలని ప్రస్తుత కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ కూడా పార్టీ నేతలకు హితవు చెప్పారంటే కేరళలో బీజేపీ ప్రభావాన్ని ఆయన కూడా తక్కువ అంచనా వేయడంలేదనే చెప్పాలి. ఇవాళ దేశ వ్యాప్తంగా బీజేపీ విస్తరించడానికి వామపక్షాల వైఫల్యమే కారణమని సీపీఎం నేతల మాటల ద్వారానే అర్థం చేసుకోవచ్చు. భారతీయ జనతా పార్టీ చరిత్రలో ప్రప్రథమంగా బిహార్?కు చెందిన యువ నేత నితిన్ నబీ జాతీయ అధ్యక్షుడుగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్రమోదీ వెలువరించిన ప్రసంగంలో ఒక కొత్త ఉత్సాహం కొట్టొచ్చినట్లు కనపడుతోంది. 2014లో ఢిల్లీలో అడుగుపెట్టినప్పటి నుంచీ మోదీ క్రమక్రమంగా పార్టీపై పట్టు బిగుస్తూ పార్టీ యావత్తూ తన కనుసన్నలలో నడుస్తూ, తాను ఎవరిని సూచిస్తే వారిని కిమ్మనకుండా పార్టీ జాతీయ అధ్యక్షుడుగా ఎన్నుకునేలా చేస్తున్నారు. ఇదేమీ చిన్నవిషయం కాదు. బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఘనవిజయం, మహారాష్ట్రలో స్థానిక ఎన్నికల్లో అసాధారణ విజయం సాధించిన తర్వాత సంభవించిన పరిణామమిది. ముంబైతో సహా 25 ప్రధాన నగరాల్లో బీజేపీ జయకేతనం ఎగురవేసిన విషయాన్ని ప్రస్తావిస్తూ రాబోయే ఎన్నికల్లో కేరళలో కూడా బీజేపీని ప్రజలు ఆదరిస్తారన్న ఆశాభావాన్ని ప్రధానమంత్రి వ్యక్తం చేశారు. కేంద్రంలో మోదీ అధికారంలోకి వచ్చిన తర్వాత దేశ వ్యాప్తంగా రాజకీయాలు మారిపోతున్నాయి. మహారాష్ట్రలో అయితే మరీ వేగంగా మారుతున్నాయి. థాకరే, శరద్ పవార్ పార్టీలను చీల్చడంలో బీజేపీ విజయవంతమయింది. క్రమంగా కాంగ్రెస్ కానీ, ప్రాంతీయ పార్టీలు కానీ బీజేపీని ఎదుర్కోవడంలో విఫలమయ్యే పరిస్థితి ఏర్పడింది. ఈ విషయం ఇటీవల మహారాష్ట్ర మునిసిపల్ ఎన్నికల్లో మరింత స్పష్టమైంది. ఈ పార్టీలు విఫలమయినప్పుడు దేశంలో ముస్లిం ఓటర్లు తమకొక ప్రత్యామ్నాయం కోసం అన్వేషిస్తారని, ఏఐఎంఐఎం వంటి పార్టీని ఆశ్రయిస్తారని ఈ ఎన్నికలు తేల్చాయి. మహారాష్ట్రంలో థాకరే, పవార్ కుటుంబాలు మొదటి నుంచీ బలంగా ఉన్న ప్రాంతాల్లో సైతం తమ పట్టును కోల్పోయాయి. మోదీ జాతీయ స్థాయిలో అడుగుపెట్టకముందు మహారాష్ట్రలో బలహీనంగా ఉన్న బీజేపీ ఇప్పుడు ఆ రాష్ట్ర రాజకీయాల్లో కేంద్ర శక్తిగా మారింది. బీజేపీ వ్యతిరేక శక్తులన్నీ ఏకమై తాత్కాలిక విజయం సాధించినప్పటికీ అసెంబ్లీ ఎన్నికల్లో ఆ కూటమి తుడిచిపెట్టుకుపోయింది. గ్రామ పంచాయతీ, మునిసిపల్ ఎన్నికల్లో బీజేపీ నేతృత్వంలోని మహాయుతి ప్రబల శక్తిగా ఆవిర్భవించింది. 2014కు ముందు 15 సంవత్సరాలు అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు మహారాష్ట్ర రాజకీయాల్లో తన స్థానమేమిటో తేల్చుకోలేని అగమ్యగోచర స్థితిలో ఉన్నది. గుజరాత్, బిహార్, ఒడిషాలో మాదిరి మహారాష్ట్రలో కూడా బీజేపీ అధికారం సుస్థిరమయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. దేశంలో అతి పెద్ద పార్టీగా ఇప్పటికే విస్తరించిన బీజేపీ స్వాతంత్ర్యానంతరం కొన్ని దశాబ్దాల పాటు కాంగ్రెస్ పార్టీకి లభించిన ప్రాబల్యాన్నే సాధించిందనడంలో అతిశయోక్తి లేదు. కాంగ్రెస్, వామపక్షాలు, ఇతర బీజేపీయేతర పార్టీల సైద్ధాంతిక వైఫల్యానికి ఇది నిదర్శనం. కొత్త జాతీయ అధ్యక్షుడు ఎన్నికైన సమయంలో మహారాష్ట్ర స్థానిక ఎన్నికల తర్వాత కేరళ గురించి మోదీ ప్రస్తావించడం గమనార్హం. జనవరి 23న కేరళలో పర్యటించనున్న మోదీ ఆ రాష్ట్రంలో బీజేపీ ఎంతో కొంత కాలుమోపడంపై ఉత్సాహంతో ఉన్నారనడంలో సందేహం లేదు. 1980లో బీజేపీ ఆవిర్భవించిన తర్వాత దాదాపు రెండున్నర దశాబ్దాల వరకూ కేరళలో ఆ పార్టీకి ఉనికి కూడా లేదు. 2016లో బీజేపీ తొలి అసెంబ్లీ సీటు గెలుచుకుని అనేక నియోజకవర్గాల్లో ఓట్ల శాతాన్ని పెంచుకుంది. అయిదారు కార్పొరేషన్లలో ప్రతిపక్ష స్థానం సాధించింది. 2024లో తొలి లోక్?సభ సీటును సాధించడమే కాక 19 శాతం ఓట్లను దక్కించుకుంది. అయిదు లోక్?సభ సీట్లలో బీజేపీకి రెండు లక్షలకు పైగా ఓట్లు లభించాయి. 11 అసెంబ్లీ సెగ్మెంట్లలో అధిక ఓట్లు సాధించగా, 9 సీట్లలో రెండవ స్థానం సాధించింది.

# సురక్షిత ప్రయాణం ఎలా సాధ్యం



రక్తసిక్తమవుతున్న రహదారులు... గాలిలో కలుస్తున్న ప్రాణాలు... క్షతగాత్రులవుతున్న పాదచారులు... ఇవన్నీ దేశంలో నిత్యకృత్యాలైన విషాదాలు. దేశంలో రహదారి భద్రత ఎవరికీ పట్టకపోవడంతో సమస్య అంతకంతకూ పెరిగిపోతోంది. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు, అధికార యంత్రాంగాలు, ప్రజల తోడ్పాటుతోనే రహదారులపై నరమేధానికి అడ్డుకట్ట పడుతుంది. మన దేశంలో రోజుకు 474 మంది రహదారి ప్రమాదాల్లో చనిపోతున్నారు. అంటే, గంటకు 20 మంది ప్రాణాలను రోడ్లు బలి తీసుకుంటున్నాయి. రోడ్డు రవాణా, రహదారుల పరిపాలన బాధ్యత కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రెండింటిపైనా ఉంది. కేంద్రం, రాష్ట్రాల్లోని రోడ్డు రవాణా, రహదారులు, పోలీసు, ఆరోగ్యశాఖ వంటి వివిధ విభాగాల సమన్వయంతోనే రహదారి భద్రతపై పురోగతి సాధ్యమవుతుంది. అయితే, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల మధ్య, వివిధ శాఖల మధ్య సమన్వయ లోపం కొట్టొచ్చినట్టు కనిపిస్తోంది. రహదారి భద్రత కోసం నిధులు, సిబ్బంది, సమయం రూపేణా పెట్టే పెట్టుబడి అభివృద్ధికి తోడ్పడుతుందనే విషయాన్ని గుర్తించాలి. ముఖ్యంగా పోలీసు, రవాణా, రహదారులు, ఆరోగ్య శాఖలలో రోడ్డు ప్రమాద మరణాలపై ఉదాసీనత నెలకొనడం సమంజసం కాదు.

### కొన్ని దేశాల పురోగతి

రహదారి ప్రమాదాలు, మరణాలను నివారించే విషయంలో కొన్ని దేశాలు ఎంతో పురోగతి సాధించాయి. 1997 నుంచే స్వీడన్ 'విజన్ జీరో' అనే నినాదంతో రవాణా కంటే భద్రతకే పెద్దపీట వేస్తూ ప్రణాళికలు రూపొందించింది. తద్వారా రహదారి ప్రమాదాలను గణనీయంగా తగ్గించగలిగింది. 'వ్యవస్థీకృత భద్రతా విధానం' ద్వారా ఆస్ట్రేలియా, నెదర్లాండ్స్, న్యూజిలాండ్, స్పెయిన్, బెలారస్, డెన్మార్క్, జపాన్, లిథువేనియా, నార్వే, ట్రినిడాడ్ అండ్ టొబాగో వంటి దేశాలు 50 శాతానికి మించి రహదారి ప్రమాద మరణాలను తగ్గించగలిగాయి. అలాంటి కృషిని పరిశీలించి, రహదారి భద్రతపై నిబద్ధతతో వ్యవహరిస్తే మన దగ్గరా ఫలితాలు ఆశాజనకంగా ఉంటాయి. 2017, 2018 సంవత్సరాల్లో ఏపీలో ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రతినెలా రహదారి భద్రతపై ప్రత్యేక శ్రద్ధతో సమీక్షించారు. ఫలితంగా వివిధ శాఖల సమన్వయం సాధ్యపడి ఆయా సంవత్సరాల్లో వరసగా ఆరు, ఎనిమిది శాతం చొప్పున రహదారి ప్రమాద మరణాలు తగ్గాయి.

### సంస్థాగత ఏర్పాట్లు ఏవీ?

సాధారణంగా రహదారి భద్రత సమావేశాల్లో సంబంధిత శాఖ అధికారులు రోడ్ల స్థితిగతుల్ని వేలెత్తి చూపితే, రహదారుల శాఖ అధికారులు పర్యవేక్షణ వైఫల్యాలను తప్పుపడుతుంటారు. అంతాకలిసి సత్వర వైద్య సదుపాయాల లేమిని, పౌరుల్లో అవగాహన రాహిత్యాన్ని విమర్శిస్తుంటారు. ఎంతసేపూ ఇతరులపై నెపం మోపే ధోరణిని కట్టిపెట్టి, ఎవరికి వారు రహదారి భద్రతకు ఎలా దోహదపడాలనే దిశగా యోచించి ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని వ్యవస్థీకృత భద్రతా విధానం వివరిస్తుంది. ఈ విధానం ప్రకారం వాహన చోదకుల భద్రతకు ప్రాధాన్యమిస్తూ రహదారుల నిర్మాణం జరగాలి. అవసరమైన చోట్ల సరైన భద్రత చిహ్నాలు, సూచికలు ప్రదర్శించాలి. ఎప్పటికప్పుడు వాహన చోదకులను అప్రమత్తం చేయాలి. రద్దీని నియంత్రించే ప్రయత్నాలు జరగాలి. రహదారులు వాహన చోదకుడి ఓర్పును పరీక్షించేవిగానో, అతివేగంతో సాహసాలను ప్రేరేపించేవిగానో ఉండకూడదు. ఎక్కువగా ప్రమాదాలకు ఆస్కారం ఉండే స్థలాలను మరమ్మతులతో సరిపెట్టడమే కాకుండా, నిరంతరం రహదారి భద్రత మదింపు జరగాలి. అవసరమైన చోట్ల సత్వరం నివారణ చర్యలు చేపట్టాలి. ఒక ప్రమాద స్థలాన్ని సరిదిద్దితే, ఇంకొకటి ప్రమాద స్థలంగా మారుతుంటుంది. అందుకని, ప్రతి కిలోమీటర్ రహదారిపై మదింపు చేపట్టి నివేదికలో పేర్కొన్న లోపాలను సంబంధిత శాఖలు వెంటనే పరిష్కరించేలా పర్యవేక్షణ ఉండాలి. అలాంటి చోట్ల ఏదైనా ప్రమాదం చోటుచేసుకుంటే, అంతకుముందే గుర్తించిన లోపాలను సరిదిద్దని అధికారులపై చర్యలు చేపట్టేలా చట్టం తీసుకురావాలి. 2014లో 'సుప్రీంకోర్టు రహదారి భద్రతపై సమీక్ష' కోసం విశ్రాంత న్యాయమూర్తి నేతృత్వంలో ఏర్పాటైన కమిటీ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల రహదారి భద్రతా విధానాలను నిరంతరం సమీక్షిస్తుంది. ఇందులో భాగంగా కొన్ని సంస్థాగత ఏర్పాట్లను ఆ కమిటీ సూచించింది. రహదారి భద్రతను సదా సమీక్షించడానికి జిల్లా రాష్ట్ర కేంద్రస్థాయుల్లో వ్యవస్థీకృతంగా పనిచేయడానికి ప్రత్యేక ఏజెన్సీని ఏర్పాటు చేయడం, దానికి విశేష అధికారాలు ప్రసాదించడం, రహదారి భద్రతా నిధిని ఏర్పాటు చేయడం, దానికి నిరంతరంగా నిధులు సమకూర్చడం వంటివి 'సుప్రీమ్' కమిటీ సూచనల్లో ముఖ్యమైనవి. చాలా రాష్ట్రాల్లో ఇవి పూర్తిగా అమలు కావట్లేదు.

### పారదర్శకంగా లైసెన్సుల జారీ...

మోటారు వాహనాల తయారీలో భద్రతా ప్రమాణాలు పెంచుతూ కేంద్ర ప్రభుత్వం అనేక నిబంధనలను ప్రవేశపెట్టింది. లైటింగ్, బ్రేకింగ్, ఎయిర్‌బ్యాగ్, సీట్ బెల్ట్, ఇంజిన్ సాంకేతికత వంటి విషయాల్లో వినూత్న మార్పులు వచ్చాయి. వాహన తయారీదారులు వివిధ స్థాయుల్లో అధునాతన డ్రైవర్ సహాయక వ్యవస్థలను వాహనాల్లో ప్రవేశ పెడుతున్నారు. వాహనాల్లో ఏర్పాటయ్యే ఈ ఆధునిక సాంకేతికతలపై చోదకులు అవగాహన పెంచుకోవాలి. మరోవైపు, డ్రైవింగ్ లైసెన్స్ జారీ ప్రక్రియ పారదర్శకంగా, శాస్త్రీయంగా ఉండాలి. రహదారి నిబంధనలు, మోటారు వాహన చట్టంపై అవగాహన కల్పించే కేంద్రాలను ప్రోత్సహించాలి. ఆటోమేటిక్ డ్రైవింగ్ టెస్టింగ్ ట్రాక్‌లను అన్ని జిల్లాల్లో ఏర్పాటు చేయాలి. సహజ వాతావరణంలో రహదారిపై డ్రైవింగ్ పరీక్ష నిర్వహించడం కష్టమైనప్పుడు సిమ్యులేటర్ ద్వారా పరీక్షించాలి. చట్టాల ఉల్లంఘనలను పర్యవేక్షించే శాఖల్లో పారదర్శకత పెంపొందించాలి. మానవ రహిత పర్యవేక్షణ ఎలక్ట్రానిక్ ఉపకరణాల ద్వారా జరగాలి. 108 అంబులెన్సుల సమర్థ వినియోగం ద్వారా ప్రమాదం జరిగిన వెంటనే గోల్డెన్ అవర్‌లోనే చికిత్స అందించి మరణాల సంఖ్యను తగ్గించవచ్చు. క్షతగాత్రుల కోసం ప్రతి జిల్లాలో ట్రామా కేర్ సెంటర్‌ను ఏర్పాటు చేయాలి. గత ఆర్థిక సంవత్సరంలో మోటారు వాహనాలపై పన్నులు, ఫీజులు, అపరాధ రుసుముల ద్వారా రెండు తెలుగు రాష్ట్రాల్లో రూ.11వేల కోట్లకు పైగా వసూలయ్యాయి. ఇలా సమకూరే సొమ్ములో అధిక భాగాన్ని రోడ్ల బాగుసేత, రహదారి భద్రత కోసమే వినియోగించాలి. ఈ తరహా చర్యలతోనే సురక్షిత ప్రయాణం సుసాధ్యమవుతుంది.

# లక్ష్యం వదిలి లాభార్జన!




సామాజిక బ్యాంకులుగా పని చేయాలన్నది ప్రాంతీయ గ్రామీణ బ్యాంకుల ప్రధాన లక్ష్యం. సంస్కరణల పేరుతో ఇప్పుడవి ప్రాంతీయ, గ్రామీణ స్వభావాన్ని కోల్పోయాయి. ఇంకా చెప్పాలంటే వదిలేశాయి. సామాజిక లాభమే తమ లాభమనే సూత్రం నుంచి ఈ ఆర్‌ఆర్‌బీలు దూరం జరిగాయనే విమర్శలున్నాయి. దేశానికి స్వాతంత్ర్యం వచ్చాక వ్యవసాయ రంగానికి, దానితోపాటే గ్రామీణ రుణాలకు అత్యధిక ప్రాధాన్యం ఇవ్వాలని నిశ్చయించారు. 1951-52లో రిజర్వు బ్యాంకు సర్వే- గ్రామాల్లో రుణ వితరణ యంత్రాంగం అధ్వానంగా ఉందనీ, సహకార సంఘాలు సమస్యను తీర్చగలిగేంత సమర్థంగా పనిచేయడం లేదని తేల్చింది. వడ్డీ వ్యాపారుల అప్పులు తీర్చడానికి రైతులు, గ్రామీణులు ఆస్తులు అమ్ముకోవాల్సి వస్తోందని నిర్ధారించింది. నరసింహన్ కమిటీ గ్రామీణ పేదలకు రుణ సదుపాయం కల్పించడానికి ప్రత్యేక యంత్రాంగం ఏర్పాటు చేయాలని సిఫార్సు చేసింది. తదనుగుణంగా ప్రాంతీయ గ్రామీణ బ్యాంకుల (ఆర్‌ఆర్‌బీ) చట్టం తెచ్చారు. 1975 అక్టోబరు 2న ప్రయోగాత్మకంగా అయిదు ఆర్‌ఆర్‌బీలను ప్రారంభించగా, ప్రస్తుతం 700 జిల్లాలకు విస్తరించాయి.

తగ్గుతున్న గ్రామీణ రుణాలు

గ్రామాల్లోని చిన్న, సన్నకారు రైతులకు, వ్యవసాయ కూలీలు, చేతివృత్తులవారు, చిరు వ్యాపారులకు రుణ సదుపాయం కల్పించాలనీ; గ్రామీణులను దారిద్ర్యం నుంచి విడిపించాలనీ ఆర్‌ఆర్‌బీ చట్టం నిర్దేశిస్తోంది. స్థానికులకు దగ్గరగా ఉండే సహకార సంఘాల మాదిరిగా, వాణిజ్య బ్యాంకుల్లా సమర్థంగా ఆర్‌ఆర్‌బీలు పని చేయాల్సి ఉంది. ఆర్‌ఆర్‌బీల మూలధనంలో 50 శాతాన్ని కేంద్ర ప్రభుత్వం, 35 శాతాన్ని ప్రాయోజక వాణిజ్య బ్యాంకు, 15శాతం మూలధనాన్ని సంబంధిత రాష్ట్ర ప్రభుత్వం సమకూర్చాలని ఆర్‌ఆర్‌బీ చట్టం నిర్దేశిస్తోంది. ఆర్‌ఆర్‌బీలు వాణిజ్య బ్యాంకుల్లా కాకుండా పూర్తిగా సామాజిక బ్యాంకులుగా పనిచేయాలని విధాన నిర్ణేతలు ఆశించారు. 2005కల్లా 196 ఆర్‌ఆర్‌బీలు 14వేలకు పైగా శాఖలను తెరిచి దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న గ్రామీణ జనాభాకు రుణ సదుపాయం కల్పించాయి. వీఎస్‌వ్యాస్ కమిటీ సిఫార్సుల ప్రకారం ఆర్‌ఆర్‌బీల విలీనం జరిగింది. వ్యాపారం చేస్తూ తామే లాభాలు ఆర్జించాలన్నది ఆర్‌ఆర్‌బీల లక్ష్యం కాదు. తమ వల్ల సమాజం లాభపడాలన్నదే వాటి ఆశయం. ఈ క్రమంలో నష్టాలు సహజం. వీటిని రైతులు, గ్రామీణ పేదలకు చేయూతనివ్వడానికి అయ్యే సామాజిక వ్యయంగా పరిగణించాలని భావించారు. ఆర్‌ఆర్‌బీలు ఇచ్చే రుణాల వల్ల గ్రామీణ ఆర్థికం, తద్వారా ఉపాధి అవకాశాలు ఊపందుకుంటాయనీ, అదే అసలు సిసలు లాభమని తలపోశారు. అందుకే గ్రామీణులకు రుణాలు ఇవ్వడానికి ఆస్తుల పూచీకత్తును కోరరాదన్నారు. తమ రుణాల ద్వారా గ్రామాల్లో సృష్టించిన ఉత్పత్తులు, ఆస్తులే ఆర్‌ఆర్‌బీలకు పూచీకత్తు. ఉదాహరణకు ఒక చిన్న రైతు రుణం తీసుకుని పండించిన పంటను మాత్రమే తనఖా పెట్టుకుంటారు తప్ప భూమిని కాదు. నష్టనివారణకు ఆర్‌ఆర్‌బీలు అనుసరించే మార్గమిది. కానీ, ఇది నష్టాలను తెచ్చిపెట్టింది. 1990లలో సంస్కరణలకు ముందు 173 ఆర్‌ఆర్‌బీలు నష్టాల్లోనే ఉండేవి. నష్ట భారం మితిమీరడంతో సంస్కరణలు తెచ్చారు. ఫలితంగా మొత్తం ఆర్‌ఆర్‌బీల స్వభావం, పరమార్థం మారిపోయింది. సంస్కరణల కింద 196 ఆర్‌ఆర్‌బీలను 28గా మార్చారు. జిల్లాకొక ఆర్‌ఆర్‌బీ అనే పాత సూత్రం బదులుగా రాష్ట్రానికి ఒకటి అనే సూత్రాన్ని తెచ్చారు. 2024 మార్చి నాటికి 28 ఆర్‌ఆర్‌బీలకు 22,069 శాఖలు ఉన్నాయి. గ్రామాల్లో ఉండాల్సిన ఆర్‌ఆర్‌బీలు పట్టణాలకూ, నగరాలకూ తరలిపోయాయి. అవి రుణాలను కూడా అక్కడే ఇస్తున్నాయి. ఆర్‌ఆర్‌బీలు ఒకప్పుడు వందశాతం డిపాజిట్లను రుణాలుగా ఇచ్చేవి. ఇప్పుడు అది 71.4 శాతానికి దిగివచ్చింది. షేర్లు, సెక్యూరిటీలలో ఆర్‌ఆర్‌బీలు పెట్టుబడి పెట్టడం ఎక్కువైంది. అంటే గ్రామాలకు ఇచ్చే రుణాలు తగ్గుతున్నాయన్నమాట. 2023-24లో వాటి నికర లాభం ఎన్నడూ లేనంతగా రూ.7,571 కోట్లకు చేరింది. వాణిజ్య బ్యాంకులు వసూలు చేసే వడ్డీరేట్లకే ఆర్‌ఆర్‌బీలూ రుణాలిస్తున్నాయి. ఇప్పుడు బంగారంపై రుణాలు, స్వయంసహాయక బృందాలకు రుణాల విషయంలో ఆర్‌ఆర్‌బీలు వాణిజ్య బ్యాంకులకన్నా ఎక్కువ లాభాలు కళ్లజూస్తున్నాయి. అంటే సామాజిక, గ్రామీణ, అల్ప వడ్డీ రుణాలు అనే పదాలు ఆర్‌ఆర్‌బీల నిఘంటువు నుంచి కనుమరుగవుతున్నాయి. అయితే, చిన్న డిపాజిట్ దారులు ఇప్పటికీ ఆర్‌ఆర్‌బీలకే ప్రాధాన్యం ఇస్తున్నారు. స్వయంసహాయక బృందాల డిపాజిట్లలో 29శాతం ఆర్‌ఆర్‌బీలలోనే ఉన్నాయి.


### వాణిజ్య సంస్థలుగా...

సామాజిక బ్యాంకులుగా మొదలైన ఆర్‌ఆర్‌బీలు ఇప్పుడు వ్యాపార రూపం సంతరించుకున్నాయి. ప్రైవేటు పెట్టుబడులను ఆహ్వానించడం ద్వారా వీటిని పూర్తిస్థాయి వాణిజ్య సంస్థలుగా మార్చాలనే ప్రతిపాదన కూడా ఉంది. ప్రస్తుతం ఆర్‌ఆర్‌బీలలో కేంద్ర ప్రభుత్వ పెట్టుబడులు 50 శాతంగా, ప్రాయోజక బ్యాంకు వాటా 35 శాతంగా ఉన్నాయి. ఈ 85శాతం వాటాను 51 శాతానికి తగ్గించి ప్రైవేటు వాటా పెంచాలనే ప్రతిపాదన ఉంది. ఇదే కనుక అమలైతే సామాజిక బ్యాంకులుగా ఉండాల్సిన ఆర్‌ఆర్‌బీలు లాభాపేక్షతో పనిచేసే వాణిజ్య బ్యాంకులుగా మారిపోతాయి. పేద రైతులు, గ్రామీణులకు ఆర్థికంగా చేయూత ఇవ్వాలన్న లక్ష్యం తెరమరుగవుతుంది. ప్రజాప్రయోజనాలకు అది మంచిది కాదు.

### దారితప్పుతున్న సంస్థలు

కంపెనీల చట్టం-2013 నిబంధనలను చాలా సంస్థలు తుంగలో తొక్కుతున్నాయి. పలు కంపెనీలు తమ వార్షిక రాబడులు, ఆర్థిక నివేదికలను సకాలంలో వెల్లడించట్లేదు. రుణాల విషయంలో అవకతవకలకు పాల్పడుతున్నాయి. ఇంకా ఎన్నో రకాల మోసాలకు ఒడిగడుతున్నాయి. అలాంటి వాటికి కేంద్రం భారీగా జరిమానాలు విధిస్తోంది. చట్టపరంగా చర్యలు తీసుకుంటోంది. నియమాలను ఉల్లంఘించినందుకు ఆయా ఆర్థిక సంవత్సరాల్లో దేశవ్యాప్తంగా ఎన్ని కంపెనీలపై కేంద్రం చర్యలు తీసుకుందంటే...

# ధర్మస్థానంలో అనైతిక తీర్మానం..



ప్రజాహితానికి, ధర్మ పరిరక్షణకు మాత్రమే వినియోగించబడాల్సిన దేవస్థానాల ఆస్తులు, భూములు అన్యాక్రాంతం కావడం, దుర్వినియోగమవడం పాత కథే.? ఇది అవిచ్ఛిన్నంగా కొనసాగుతుండడం అందరూ ఎరిగినదే. ప్రజాహితానికి, ధర్మ పరిరక్షణకు మాత్రమే వినియోగించబడాల్సిన దేవస్థానాల ఆస్తులు, భూములు అన్యాక్రాంతం కావడం, దుర్వినియోగమవడం పాత కథే.? ఇది అవిచ్ఛిన్నంగా కొనసాగుతుండడం అందరూ ఎరిగినదే. కానీ, అంతా సవ్యంగానే జరిగినట్లు, అపసవ్యంగా జరపడం వింత. గత ప్రభుత్వ పాలనలో భక్తుల మనోభావాలు దెబ్బతినే అనేక చర్యలకు, అవినీతికి తిరుమల తిరుపతి దేవస్థానం పాల్పడిందని నిత్యం ఘోషిస్తూ, ప్రత్యేక పరిశోధన బృందాలు ఏర్పరచి, న్యాయస్థానాలలో క్రిమినల్ కేసులు వేస్తున్న కూటమి పాలనలో, వైసీపీ హయాంలోనే తోసి పుచ్చిన అభ్యర్థనను తిరగదోడడం, వెనక అనుకున్న కోటి రూపాయల విరాళానికే భూమి ఇవ్వనుండడం విడ్డూరం. దీని వెనుక ఒక చరిత్ర ఉంది. దాన్ని తవ్వి తీద్దాం.

దేవస్థాన సభ్యుడికి లబ్ధి..

నిజానికి తి.తి.దే. సభ్యుడు ప్రత్యక్షంగా గాని, పరోక్షంగా గాని తనకు లబ్ధి చేకూర్చే ప్రతిపాదనలు చేయరాదు.? పాలకమండలి ఆమోదించరాదు. అలా చేస్తే సభ్యత్వం రద్దు కావచ్చు. కానీ తి.తి.దే. 'కాటేజ్ డొనేషన్ స్కీమ్' కింద ఆ సంస్థ సభ్యు డొకరు 2005లో చేసిన అభ్యర్థన మేరకు, ఆయనకు తిరుమల బాలాజీ నగర్?లోని ప్లాట్ నం.2 ను కేటాయించినట్లు, అందుకుగాను ?10 లక్షల నుంచి ?50 లక్షలకు పెంచిన విరాళాన్ని చెల్లించమని అదే ఏడాది సెప్టెంబర్ 17న, 2006 జూన్ 07వ తేదీల్లో తెలియజేశారు. అలా చెల్లించకపోవడంతో, 2006 జూన్ 27న ఆమోదించిన తీర్మానం ప్రకారం ప్లాట్ కేటాయింపును రద్దు చేసారు. ఐతే, ఈ వ్యవహారాన్ని ప్రత్యేక కేసుగా పరిగణి?స్తూ 2008 అక్టోబర్ 21న జారీచేసిన ఉత్తర్వు ద్వారా, ప్రభుత్వం తి.తి.దే.?కి వెనకటి కేటాయింపుకు అనుమతి ఇచ్చింది.

### నిబంధనలకు విరుద్ధమైనా..

చాలా కాలం తర్వాత 2021 డిసెంబర్?లో, 2022 సెప్టెంబర్?లో జరిగిన తీర్మానాల? ప్రకారం ఆ ప్లాట్? కేటాయింపును పునరుద్ధరిస్తూ, సదరు సభ్యుడిని రూ.1 కోటి విరాళంతో పాటు ప్రారంభ విరాళం రూ.10 లక్షలు వెంటనే చెల్లించి, ప్లాట్ స్వాధీనం చేసుకోవాలని తి.తి.దే. స్పష్టం చేసింది. ఐతే,? అందుకు బదులుగా ఆయన రూ.10 లక్షలు మాత్రమే చెల్లించి, ఆ ప్లాట్ కేటాయింపు 'ఓం శ్రీ నమో వెంకటేశాయ గ్లోబల్ ట్రస్ట్' పేరుతో జారీ చేయాలని అభ్యర్థించారు. దీనిపై తి.తి.దే. అధి కారులు 2023 జనవరి 27న కోటి రూపాయలు చెల్లించాలని, లేకపోతే నిబంధనల ప్రకారం వ్యవహరిస్తామని తెలిపారు. డబ్బు చెల్లించడానికి గడువు పెంచినా, రూ.50 లక్షలు మాత్రమే ఆయన విరాళంగా చెల్లించారు. అయితే నిర్ణీత సమయంలో పూర్తి విరాళం చెల్లించకపోవడం, ట్రస్ట్ పేరుతో కేటాయింపు తి.తి.దే. విధానాలకు విరుద్ధం కావడం కారణంగా, ప్లాట్ పునరుద్ధరణను రద్దు చేస్తూ 2023 ఏప్రిల్ 15న పాలకమండలి తీర్మానించి, ఆ సభ్యుడు ఇచ్చిన డి.డి.లు వాపసు చేసారు. ఐనా, ఆ వ్యక్తి మళ్లీ ప్లాట్ పునరుద్ధరణ కోరుతూ ఆయన మరో అభ్యర్థన చేశారు. దీనిని పరిశీలించిన అధికారులు, ట్రస్ట్ పేరుతో ప్లాట్ కేటాయింపు విధానాలకు విరుద్ధమని స్పష్టం చేసిన?ప్పటికీ, అమలులో ఉన్న విధానాన్ని సవరించి, తనది ప్రత్యేక కేసుగా పరిగణించి, తాను ప్రారంభించబోయే ట్రస్ట్ ద్వారా విరాళం చెల్లించే అవకాశమివ్వాలని ఆయన అభ్యర్థించారు.

మళ్లీ కేటాయించడంతో..

ఈ నేపథ్యంలో, పాలకమండలి 2025 జూలై 22న ఆమోదించిన తీర్మానం మేరకు తి.తి.దే ఆ అభ్యర్థనను ప్రభుత్వ పరిశీలనకు పంపింది. బదులుగా ప్రభుత్వం ఆ అభ్యర్థన తమకు ఆమోదమో కాదో స్పష్టపరచమని తి.తి.దే?ని ఆదేశించింది. దాంతో ఈ విషయం సదరు సభ్యుడు కూడా ఉన్న అంచనాల కమిటీకి నివేదించగా, ఆ అంశం పరిశీలించి, తగు నిర్ణయం కోసం పాలకమండలి ముందు ఆ విషయం ఉంచాలని ఆ కమిటీ సిఫార్సు చేసింది. పర్యవసానంగా మొత్తం నేపథ్యాన్ని, వ్యక్తిగత ప్రయోజనాల ఘర్షణ, 'తిరుమల కొండలపై ఇకపై చేపట్టే ఏవైనా కొత్త నిర్మాణాలు పర్యావరణంపై తీవ్రమైన ప్రభావం చూపే అవకాశం ఉన్నందున, వాటి ప్రభావాన్ని తి.తి.దే. నిశితంగా పరిగణించాలి' మొదలైన రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం వ్యాఖ్యలు సహా, పరిశీలించిన తి.తి.దే. గతేడాది అక్టోబర్?లో జరిగిన పాలకమండలి సమావేశంలో ప్లాట్ నం.2 ను 'ఓం శ్రీ నమో వెంకటేశాయ గ్లోబల్ ట్రస్ట్' పేరుతో మళ్లీ కేటాయించేందుకు తీర్మానించి, ఆ ప్రతిపాదనలను ప్రభుత్వానికి పంపాలని నిర్ణయించింది. విచిత్రంగా ఈ? పాలక మండలిలో ఈ అనైతిక తీర్మానాన్ని ఒక్కరే వ్యతిరేకించారు. ఈ నెల 8న జరిగిన మంత్రివర్గ సమావేశంలో ఈ కేటాయింపు విషయం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు

# నామినేటెడ్ పాలకవర్గంతో.. రైతులకు మేలు జరిగేనా..?

**సహకార సంఘాలలో ఎన్నికలను రద్దు చేస్తూ నామినేటెడ్ పదవుల నియామకానికి ప్రభుత్వం ప్రయత్నం చేస్తున్న విషయం తెలిసిందే. ఇంతకుముందు వ్యవసాయ సహకార సంఘానికి ఎన్నికలు నిర్వహించి డైరెక్టర్ల మద్దతుతో చైర్మన్ పదవి దక్కుతుండేది.**

నామినేటెడ్ పాలకవర్గంతో.. రైతులకు మేలు జరిగేనా.

సహకార సంఘాలలో ఎన్నికలను రద్దు చేస్తూ నామినేటెడ్ పదవుల నియామకానికి ప్రభుత్వం ప్రయత్నం చేస్తున్న విషయం తెలిసిందే. ఇంతకుముందు వ్యవసాయ సహకార సంఘానికి ఎన్నికలు నిర్వహించి డైరెక్టర్ల మద్దతుతో చైర్మన్ పదవి దక్కుతుండేది. కానీ ప్రభుత్వం ప్రస్తుతం డైరెక్టర్లను, చైర్మన్, వైస్ చైర్మన్‌లను నామినేటెడ్‌గా నియమిస్తే సంఘంలో ఇబ్బందులు ఏర్పడే అవకాశం లేకపోలేదు. రైతుల ఓట్లతో ఎన్నుకున్న పాలకవర్గానికి తెలియకుండా కొందరు చైర్మన్లు అవకతవకలకు పాల్పడినట్టు ఆరోపణలు ఉన్నాయి.. అలాంటిది ఎలాంటి ఎన్నికలూ లేకుండా నామినేటెడ్ పోస్టులు చేస్తే రైతులకు న్యాయం జరుగుతుందా? అనే సందేహాలు రైతులలో నెలకొన్నవి. రైతులచే ఎన్నుకోబడే చైర్మన్‌లను నామినేటెడ్‌గా ప్రకటించే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తుంటే రైతులు ఆందోళన చెందుతున్నారు.

## రైతులకు పదవులు దక్కేనా

సొసైటీలో ప్రభుత్వం నామినేటెడ్‌గా పదవులు భర్తీ చేస్తే అందులో ఏ పార్టీకి చెందని రైతులకు ఆ పదవులు దక్కుతాయా అనే సందిగ్ధత నెలకొంది. ప్రభుత్వానికి అనుకూలంగా ఉన్న పార్టీకి చెందిన చైర్మన్, వైస్ చైర్మన్, డైరెక్టర్లు ఉంటారు అందులో ఒకవేళ చైర్మన్ అవకతవకలకు పాల్పడితే చైర్మన్‌ను ఎవరు ప్రశ్నిస్తారు. అంతా ఒక గూటికి చెందిన నాయకులే కనుక ప్రశ్నించే అవకాశం అక్కడ ఉండదు.. సొసైటీలో 13 మంది డైరెక్టర్లు ఉండగా, ఏడుగురితో చైర్మన్ పదవి కైవసం చేసుకోవచ్చు. కొన్ని సొసైటీలలో రెండు పార్టీలకు చెందిన డైరెక్టర్లు చెరో సగం విజయం సాధిస్తే అక్కడ సొసైటీ పాలక వర్గంలో తీసుకునే నిర్ణయాలన్నిటిలోనూ ప్రతిపక్ష డైరెక్టర్‌లకు వివరించాల్సి ఉంటుంది గనుక అక్కడ అవకతవకలకు తక్కువ అవకాశాలు ఉంటాయి.

## సహకార సంఘాల ఏర్పాటు ముఖ్య ఉద్దేశం



ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వ్యవసాయ ప్రాథమిక సహకార సంఘాలు 01 ఆగస్టు 1964 నుండి ఒక ప్రత్యేక చట్టం ద్వారా అమలు చేయబడ్డాయి. రైతుల అవసరాలకు అనుగుణంగా ఎరువులు, పంట రుణాలు రైతుల వద్దకు నేరుగా చేరేందుకు ఒక గొప్ప ఆలోచనతో సహకార సంఘాలు అప్పట్లో ఏర్పాటు చేయబడ్డాయి. సహకార సంఘ చట్టంలో సభ్యులుగా చేరిన రైతులకు ఓటు హక్కు కల్పించారు. సంఘానికి ఎన్నికలు జరిగే సమయంలో అందులో సభ్యత్వం ఉన్న ప్రతి రైతు ఓటు హక్కును వినియోగించుకోవచ్చు. రైతులు తమ ఓటు హక్కును వినియోగించుకోకుండానే పాలకవర్గాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేయబోతుందని ప్రతిపాదనలు ఉన్నాయి.

## నామినేటెడ్ పదవులకు ఖర్చు ఉండదా


తెలంగాణ ప్రభుత్వం ఎన్నికల ఖర్చులు తగ్గించాలని సొసైటీ ఎన్నికలు నిర్వహించకుండా నామినేటెడ్‌గా నియమించాలని భావిస్తోంది. కానీ నామినేటెడ్‌గా పదవులు దక్కితే వాళ్లకు ఖర్చులు ఉండవా? అనేది ప్రశ్నతకంగా మారింది. నామినేటెడ్ పదవుల విపరీతమైన డిమాండ్ ఉంది. పదవి పొందిన వారు రాజకీయ పార్టీల మీటింగ్‌లు పెడితే దాని ఖర్చు వారు భరిం చాల్సిందే. లేదా పార్టీకి ఫండింగ్ ఇయ్యాల్సిందే. ఇది ముందు నుంచి అనేక నామినేటెడ్ పదవులలో జరుగుతున్న తంతే...

## ఎన్నికల ఖర్చులే కారణం అయితే...

ఎన్నికలు నిర్వహించేందుకు అయ్యే ఖర్చులే నామినేటెడ్‌కు కారణమైతే ప్రాథమిక సహకార సంఘ ఎన్నికలలో సంఘం మొత్తానికి కలిపి ఒకే పోలింగ్ బూత్‌లో ఎన్నికలు నిర్వహిస్తారు. దానికి అయ్యే ఖర్చు చాలా తక్కువ. అదే గ్రామపంచాయతీ ఎన్నికలలో ప్రతి గ్రామంలో పోలింగ్ బూతులు నిర్వహిస్తారు వీటికి ఖర్చు చాలా ఎక్కువ. రెండిటినీ పోలిస్తే గ్రామపంచాయతీ ఎన్నికల ఖర్చు వ్యయం ఎక్కువే అవుతుంది. రాబోయే రోజులలో ఎన్నికల ఖర్చులు తగ్గించాలంటే సర్పంచ్, పాలకవర్గం, ఎంపీపీ, పాలకవర్గం, జడ్పీటీసీ పాలకవర్గాలను కూడా నామినేటెడ్ పదవులుగా ప్రకటించాలి కదా..

# సమన్వయంతో పనిచేస్తే పీపీపీ గేమ్ చేంజర్!

**పబ్లిక్-ప్రైవేటు (పీపీపీ) భాగస్వామ్యంతో కొత్త ప్రభుత్వ వైద్య కళాశాలల స్థాపనపై జరుగుతున్న చర్చ ప్రభుత్వానికి, ప్రతిపక్షానికి మధ్య జరుగుతున్న సాధారణ వివాదంలా కనిపించినా, పరిమిత ఆర్థిక వనరులున్న ప్రభుత్వం వైద్యవిద్యారోగ్య రంగాన్ని దాని మౌలిక స్వభావాన్ని కోల్పోకుండా విస్తరింపచేయడం ఎలా అనేదే అసలు సమస్య..**




పబ్లిక్-ప్రైవేటు (పీపీపీ) భాగస్వామ్యంతో కొత్త ప్రభుత్వ వైద్య కళాశాలల స్థాపనపై జరుగుతున్న చర్చ ప్రభుత్వానికి, ప్రతిపక్షానికి మధ్య జరుగుతున్న సాధారణ వివాదంలా కనిపించినా, పరిమిత ఆర్థిక వనరులున్న ప్రభుత్వం వైద్యవిద్యారోగ్య రంగాన్ని దాని మౌలిక స్వభావాన్ని కోల్పోకుండా విస్తరింపచేయడం ఎలా అనేదే అసలు సమస్య.. ఈ వివాదం సమకాలీన భారత దేశంలో సిద్ధాంతం, పాలనా సామర్థ్యం, ఆర్థిక పరిమితుల మధ్య ఉన్న లోతైన విభజనను స్పష్టంగా వెలికితీస్తున్న అరుదైన విధాన చర్చకు దారితీస్తోంది. పెరుగుతున్న జనాభానుగుణంగా దేశంలో నాణ్యమైన వైద్య విద్యను విస్తరించడానికి, ఆరోగ్య సేవలను మెరుగుపరచడానికి పీపీపీ విధానంలో కొత్త వైద్య కళాశాలలను ఏర్పాటు చేయాలన్న నీతి ఆయోగ్ భావనకు అనుగుణంగా ఒక్క వైద్య కళాశాల కూడా లేని జిల్లాలలో అప్పటికే ఉన్న జిల్లా లేదా రిఫరల్ ప్రభుత్వ ఆసుపత్రులకు జత చేసి 157 కొత్త వైద్య కళాశాలలను కేంద్ర ప్రాయోజిత పథకం కింద ఏర్పాటు చేయడానికి కేంద్ర ప్రభుత్వం అనుమతించింది.

## పీపీపీతో జవాబుదారీతనం, పారదర్శకత..

వైద్యవిద్యారోగ్య రంగంలో నిధుల సమీకరణ, నైపుణ్యం, సృజనాత్మకత పరంగా పీపీపీ చాలా లాభదాయకమైనదని, దీని వలన ప్రాజెక్టుల స్థిరాభివృద్ధి సాధ్యమై జవాబుదారీతనం, పారదర్శకత ఇనుమడించి గ్రామీణ భారతంలో ఆధునిక వైద్య సదుపాయాలు అందుబాటులోకి వస్తాయని కేంద్ర ప్రభుత్వం పేర్కొంది. పీపీపీ ప్రాజెక్టులను ప్రోత్సహించేందుకు కేంద్ర ప్రభుత్వం వయబులిటీ గ్యాప్ ఫండింగ్ (వి.జి.ఎఫ్) కింద ప్రత్యేక ఆర్థిక సహాయాన్ని అందిస్తోంది. మూల ధన వ్యయంలో 30 నుంచి 40శాతం ( పైలట్ ప్రాజెక్టులకు 80 శాతం వరకు), నిర్వహణ ఖర్చుల్లో మొదటి ఐదేళ్లకు 50 శాతం గ్రాంట్ రూపంలో ఇస్తారు. వీజీఎఫ్ వ్యయంలో కేంద్ర, రాష్ట్రాలు చెరి సగం భరిస్తారు. ఇరవై రాష్ట్రాలలో పీపీపీ విధానంలో నిర్వహిస్తున్న 919 డయాలిసిస్ కేంద్రాలకు కేంద్రం 80శాతం వరకు వీజీఎఫ్ ఇస్తోందని, వైద్య కళాశాలలు, ఆసుపత్రులు, డయాగ్నస్టిక్ కేంద్రాలు, అత్యవసర వైద్య సేవలు, వైద్య పరికరాల ఏర్పాటు వంటి మౌలిక ప్రాజెక్టులకు ఇది గొప్ప అవకాశమని, రాష్ట్రాలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కేంద్ర మంత్రి విజ్ఞప్తి చేస్తున్నారు. వైద్య విద్య ఖర్చు విపరీతంగా పెరిగిపోతున్న క్రమంలో 2029 నాటికి మరో 75,000 మెడికల్ సీట్లు అందుబాటులోకి రావాలంటే పీపీపీ తప్ప మరో ప్రత్యామ్నాయం లేదని విభిన్న పార్టీల ఎంపీలతో కూడిన పార్లమెంటరీ స్థాయీ సంఘం కూడా స్పష్టం చేసింది.

## దేశమంతటా ఒప్పు.. ఇక్కడ తప్పా?

తన హయాంలో రూ. 8,480 కోట్ల అంచనా వ్యయంతో గ్రామీణ ప్రాంతాల్లో 17 వైద్య కళాశాలలను నిర్మించి 2250 ఎంబీబీఎస్ సీట్లు అందుబాటులోకి తేవాలని తలపెట్టిన వైఎస్ జగన్మోహన్ రెడ్డి రూ. 1,550 కోట్ల ఖర్చుతో కేవలం ఐదు మెడికల్ కాలేజీల నిర్మాణాన్ని అరకొరగా మాత్రమే పూర్తి చేయగలిగారనేది వాస్తవం. అందుకే నిధుల కొరతతో సుదీర్ఘ కాలం పాటు నిర్మాణాలు కొనసాగే దుస్థితికి చరమగీతం పాడి వైద్యారోగ్య సేవలను గ్రామీణ ప్రాంతాలకు వేగంగా విస్తరించడం కోసం మౌలిక సదుపాయాల కల్పనలో విజయవంతమైన పీపీపీ విధానాన్ని అనుసరించాలని ఏపీ ప్రభుత్వం ఆలోచన. అయితే వైద్యారోగ్య విషయంలో పీపీపీతో ప్రభుత్వ సొమ్మును ప్రైవేటు వారికి దోచి పెడుతున్నారని, ప్రభుత్వ కళాశాలలను ప్రైవేటైజ్ చేస్తున్నారని విపక్షం ఆరోపిస్తోంది. నిజానికి ఒక్క ఏపీలోనే కాదు వీజీఎఫ్ ద్వారా దేశంలోని వివిధ జిల్లాలలో పీపీపీ ప్రాజెక్టులకు కేంద్ర మంత్రి జెపి నడ్డా శంకుస్థాపన చేశారు.

## వైసీపీ ద్వంద వైఖరి..

పీపీపీ విధానంలో రిజర్వేషన్లు ఉండవని, పేద విద్యార్థులకు వైద్య విద్య దుర్లభం అవుతుందనే విమర్శలు నిరాధారం. నిజానికి జీవో నెం 107,108, 133, 204 ద్వారా కొత్త ప్రభుత్వ వైద్య కళాశాలల్లోని మొత్తం సీట్లలో 15శాతం ఆలిండియా కోటా పోగా మిగిలిన సీట్లలో సగం జనరల్ విభాగం (రూ. 15,000), 35శాతం సెల్ఫ్ ఫైనాన్స్ (రూ. 12,00,000), 15శాతం ఎన్నారై (రూ. 20,00,000) కోటాగా నిర్ధారించి ప్రభుత్వ వైద్య విద్యను వ్యాపారీకరణ చేసిందే వైసీపీ ప్రభుత్వం. పీపీపీ విధానంలో జనరల్ విభాగంలో 110 (7.5శాతం), మిగతా విభాగాల్లో 110 మెడికల్ సీట్లు అదనంగా లభించడం వలన స్థానిక విద్యార్థులకు మరింత మేలు చేకూరుతుందని ప్రభుత్వం చెబుతోంది. పీపీపీ అంటే ప్రయివేటీకరణ కాదని, ప్రభుత్వ పర్యవేక్షణలో ప్రైవేటు రంగ సామర్థ్యాన్ని వినియోగించు కోవడమేనని, యాజమాన్య హక్కు ప్రభుత్వానిదేనని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పష్టత ఇచ్చాయి. పీపీపీ ద్వారా నిర్మించినా అవి ప్రభుత్వ మెడికల్ కళాశాలలుగానే కొనసాగుతాయని, ప్రభుత్వ కోటాలో సీట్లు, రిజర్వేషన్లు, నిబంధనలు, ప్రవేశాలు, ఫీజు నియంత్రణ అన్నీ ఎన్ఎంసీ, రాష్ట్ర ప్రభుత్వ నియంత్రణలోనే ఉంటాయి.

## గ్రామీణ భారతంలో కార్పొరేట్ వైద్యం..

ప్రభుత్వ వైద్య కళాశాలలు, ఆసుపత్రుల నిర్మాణం కాదు, నిర్వహణే అసలు సమస్య. ఈ పరిస్థితిని అధిగమించాలంటే పీపీపీనే అనుసరణీయం అనేది నిష్ఠుర సత్యం. వైద్య కళాశాలలకు అనుబంధంగా ఉన్న ఆసుపత్రులలో ఇప్పుడున్నట్లే ఓపి సేవలు ఉచితంగా అందించడంతో పాటు ఒక్కో కాలేజీ ఆసుపత్రిలో 70శాతం పడకలు ఉచిత వైద్యానికి కేటాయిస్తారు. అత్యాధునిక వైద్య సౌకర్యాలు, ఆయుష్మాన్ భారత్-ఎన్టీఆర్ వైద్యసేవ పథకం క్రింద యూనివర్సల్ హెల్త్ పాలసీతో పాటు సూపర్ స్పెషలిస్ట్ డాక్టర్ల సేవలు అందుబాటులో ఉండటం వలన పేదలకు కార్పొరేట్ వైద్యం ఉచితంగా అందుతుందని కూటమి ప్రభుత్వం చెబుతోంది. గతంలో పేదలకు కార్పొరేట్ వైద్యం అంటూ ఆరోగ్యశ్రీ ని పొగిడిన మేధావులు ఇప్పుడు పేదలకు అదే కార్పొరేట్ వైద్యం పీపీపీ ద్వారా లభిస్తుంటే విమర్శించడం విచారకరం. వాస్తవంలో పేదలకు వైద్యఆరోగ్య రంగంలో నాణ్యమైన వైద్య సేవలు అందే విధంగా ప్రభుత్వం, ప్రైవేటు భాగస్వాములు సమన్వయంతో పనిచేస్తే ఆరోగ్య రంగంలో కూడా పీపీపీ గేమ్ చేంజర్‌గా మారే అవకాశం ఉంది.

# ఖీచలికాలంలో "గుండెపోటు"కు కారణాలివే! – వైద్య నిపుణులు ఏం చెప్తున్నారంటే!

**ఈ సీజన్‌లో రోగనిరోధక శక్తి తక్కువ – ఎండకు తిరగడంతో పాటు ఏం చేయాలో తెలుసా?**

వాతావరణంలో ఉష్ణోగ్రతలు తగ్గి, వెన్నులో వణుకు పుట్టించే చలితో పిల్లలు, వృద్ధులకు అనారోగ్య సమస్యలు వస్తున్నాయి. చిన్నారులకు ముక్కులో నుంచి రక్తం కారడం, చంటి పిల్లల్లో న్యుమోనియా, పెద్దల్లో ఆస్తమా పెరుగుతున్నాయి. గుండె సంబంధిత రుగ్మతలున్న వారికి ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఈ క్రమంలో రోజురోజుకూ పెరుగుతున్న చలి కారణంగా కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలని అంటున్నారు నిపుణులు. మరి, అవేంటో ఇప్పుడు తెలుసుకుందాం! శీతాకాలంలో జీర్ణశక్తి మందగిస్తుంది. శరీరానికి ఎండ సరిగ్గా తగలక విటమిన్ డి లోపం తలెత్తి, రోగనిరోధక శక్తి క్షీణించే అవకాశం ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. ఫలితంగా వివిధ రకాల అనారోగ్యాలు చుట్టుముడతాయని అంటున్నారు. మరి, ఈ సమస్యల్ని నివారించాలంటే ఈ కాలంలో లభించే కొన్ని ఆహారం, వ్యాయామాలతో పాటు కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సూచిస్తున్నారు.

## ఈ జాగ్రత్తలు తప్పనిసరి :

చలి తీవ్రత పెరగడంతో అనేక లక్షణాలతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. ముఖ్యంగా జలుబు, దగ్గు, గొంతునొప్పి, ఒళ్లు నొప్పులు, జ్వరంతో బాధపడే వారి సంఖ్య క్రమంగా పెరుగుతుందంటున్నారు నిపుణులు. ఈ కాలంలో చిన్నారుల్లో తీవ్రమైన జ్వరాలు కనిపిస్తుంటాయని చెబుతున్నారు. ఊపిరితిత్తుల ఇన్‌ఫెక్షన్లు ఎక్కువగా సోకుతుంటాయని పేర్కొంటున్నారు. ముఖ్యంగా న్యుమోనియా సోకకుండా జాగ్రత్తపడాలని తెలియజేస్తున్నారు. అలాగే, అనేక రకాల అలర్జీలు, చర్మ సంబంధిత సమస్యలూ పిల్లలపై దాడి చేస్తుంటాయని పేర్కొంటున్నారు. నెలలోపు వయసున్న పసిపిల్లల్లో 'హైపోథర్మియా' వచ్చే అవకాశం ఉందంటున్నారు నిపుణులు. అంటే శరీర ఉష్ణోగ్రత తగ్గిపోయి వారి శరీరం చల్లబడుతుందని పేర్కొంటున్నారు. ఇది చాలా ప్రమాదకరమని హెచ్చరిస్తున్నారు. కాబట్టి పసిపిల్లల్ని వెచ్చగా ఉంచాలని సూచిస్తున్నారు. అలాగే, పొడి వాతావరణం వల్ల ముక్కు ఎండిపోయి లోపల నుంచి రక్తస్రావం జరుగుతుందని పేర్కొంటున్నారు. జలుబు తీవ్రంగా ఉండడం వల్ల ఎక్కువసార్లు ముక్కు చీదినా, లోపల తరచూ వేలు పెట్టినా రక్తం వచ్చే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు. శీతల వాతావరణం గుండె సమస్యలున్న వారికి ప్రమాదకరం. రక్తనాళాలు సంకోచించడం వల్ల హైబీపీకి దారితీస్తుంది. తద్వారా గుండెపై ఒత్తిడి పెరుగుతుంది. చల్లని వాతావరణం వల్ల రక్తం చిక్కుబడి క్లాట్స్ ఏర్పడే ప్రమాదం ఉంది. శ్వాసకోశ సంబంధిత సమస్యల వల్ల గుండెకు సరఫరా అయ్యే ప్రాణవాయువు శాతం తగ్గడంతో దాని పనితనం దెబ్బతింటుంది. చలిగా ఉందని చాలా మంది శారీరక శ్రమ లేదా వ్యాయామం తగ్గిస్తారు. దీనివల్ల గుండె సమస్యలు అధికమయ్యే ప్రమాదం ఉంది. ఇప్పటికే గుండె సంబంధిత సమస్యలున్న వారు, వృద్ధులు జాగ్రత్తలు పాటించాలి. ఉదయం కాస్త ఎండ వచ్చాక వ్యాయామం కొనసాగించాలి. జన సమూహంలోకి వెళ్లినపుడు మాస్కులు ధరించాలి.



కొవ్వు పదార్థాలను తినకూడదు. చక్కెర ఎక్కువ కలిగిన ఆహారాన్ని నిషేధించాలి. ఏదైనా ఇబ్బంది కలిగితే వైద్యులను వెంటనే సంప్రదించాలి. డాక్టర్ అజయ్, గుండె వైద్యుడు, కిమ్స్ ఆసుపత్రి, హైదరాబాద్ ఆహారం, వ్యాయామం : ఈ సీజన్‌లో వ్యాధుల బారిన పడకుండా నిపుణుల సూచనలు అనారోగ్యకరమైన చిరుతిళ్లు జోలికి వెళ్లకుండా వేడి ఆహారాన్ని, ముఖ్యంగా ఆకుకూరలను భోజనంలో భాగం చేసుకోవాలని సూచిస్తున్నారు. నూనెలు ఎక్కువగా ఉండే వేపుళ్లు, పిండి వంటలను కట్టిడి చేయాలని పేర్కొంటున్నారు. వేడివేడి సూప్‌లను ఆహారంలో భాగం చేసుకోవాలని సూచిస్తున్నారు. ఈ కాలంలో దాహం లేదని పిల్లలు మంచి నీళ్లు ఎక్కువగా తాగరు. దీనివల్ల చర్మం, పెదవులు పొడిబారి రక్తస్రావం జరుగుతుందని తెలియజేస్తున్నారు. కాబట్టి దాహంగా అనిపించకున్నా నీళ్లు తాగుతూ ఉండాలని సూచిస్తున్నారు. రోజుకు కనీసం రెండు, మూడు సార్లు చర్మానికి మాయిశ్చరైజర్లు రాసి పొడిబారకుండాచూసుకోవాలంటున్నారు. చలి ఎక్కువగా ఉంటే వ్యాయామం ఇంటి లోపల చేయొచ్చని చెబుతున్నారు. కాస్త ఎండ వచ్చాక నడక, ఇతర శారీరక శ్రమ కలిగించే ఎక్సర్‌సైజ్‌లు తప్పనిసరంటున్నారు. ఉన్ని దుస్తులతో చలి తగలకుండా వెచ్చగా ఉండడం అందరికీ మేలని సూచిస్తున్నారు. ఇక్కడ మీకు అందించిన సమాచారం, సూచనలు అన్నీ మీ అవగాహన కోసం మాత్రమే. శాస్త్ర పరిశోధనలు, అధ్యయనాలు, వైద్య, ఆరోగ్య నిపుణుల సూచనల ప్రకారమే మేము ఈ సమాచారాన్ని అందిస్తున్నాం. వీటిని పాటించే ముందు కచ్చితంగా మీ వ్యక్తిగత వైద్యుల సలహాలు తీసుకోవడమే మంచిది.

### తొలి కారును ఆవిష్కరించిన

# టయోటా..ఏకంగా 543 కిమీ

**అర్బన్ క్రూయిజర్ ఎబెల్లా పేరుతో ఈ కారును తీసుకువచ్చారు.**




ఇండియన్ మార్కెట్లో ఎలక్ట్రిక్ వాహనాల వినియోగం విపరీతంగా పెరిగిపోయిన సంగతి తెలిసిందే. మోడీ సర్కార్ అధికారంలోకి వచ్చిన తర్వాత పెట్రోల్, డీజిల్ ధరలు విపరీతంగా పెరిగాయి. దాని ఫలితంగా ఎలక్ట్రిక్ వాహనాల వినియోగం కూడా క్రమక్రమంగా పెరుగుతోంది. కస్టమర్లు ఎలక్ట్రిక్ వాహనాలు కొంటున్న నేపథ్యంలో, తక్కువ ధరలో ఎక్కువ మైలేజ్ ఇచ్చే వాహనాలను కూడా కంపెనీలు తీసుకువస్తున్నాయి. డిమాండ్ కు తగ్గట్టు ప్రొడక్షన్ కూడా అవుతోంది. ఇలాంటి నేపథ్యంలోనే టయోటా తన తొలి ఎలక్ట్రిక్ వాహనాన్ని ఆవిష్కరించింది. అర్బన్ క్రూయిజర్ ఎబెల్లా పేరుతో ఈ కారును తీసుకువచ్చారు. ఈ మేరకు అధికారిక ప్రకటన చేసింది కంపెనీ. దీంతో ఈ కొత్త కారు ఫోటోలు వైరల్ గా మారాయి.

## తొలి ఎలక్ట్రిక్ అర్బన్ క్రూయిజర్ ఎబెల్లా కారు ఫీచర్లు ఇవే

టయోటా తీసుకువచ్చిన మొదటి ఎలక్ట్రిక్ వెహికల్ అర్బన్ క్రూయిజర్ ఎబెల్లా కారు 543 కిలోమీటర్ల వరకు మైలేజ్ ఇస్తుందట. 61 ఎష్వ్ర బ్యాటరీ ఉన్న కారు ఈ రేంజ్ లో మైలేజ్ ఇస్తుందని కంపెనీ వెల్లడించింది. అలాగే 49 ఎష్వ్ర ఉన్న ఎలక్ట్రిక్ కారు 440 కిలోమీటర్ల మైలేజ్ ఇస్తుందని వివరించింది. అంటే బ్యాటరీ సామర్థ్యాన్ని బట్టి మైలేజ్ లో తేడా ఉంటుంది. అలాగే 360 డిగ్రీ కెమెరా, వైర్లెస్ చార్జర్, పవర్డ్ డ్రైవర్ సీట్ కూడా అందిస్తున్నారు. ఇంటీరియర్ లో సన్ రూఫ్ కూడా కంపెనీ అందిస్తోంది. ఎల్ఈడి ఇ=ా, హెడ్ లాంప్స్, అందిస్తున్నారు. ఈ కారు ఒకసారి ఫుల్ చార్జింగ్ కావాలంటే దాదాపు 7 గంటల సమయం పడుతుంది. 189 అఎ టార్క్ కూడా రిలీజ్ కానుంది. ఇక అర్బన్ క్రూయిజర్ ఎబెల్లా కారు ధర ఇంకా ప్రకటించలేదు కంపెనీ. కానీ ఈ కారు ధర రూ. 18 లక్షల నుంచి రూ. 25 లక్షల మధ్య ఉండే ఛాన్సు ఉంది.

# ప్రైవసీ.. ప్రాధాన్యతలు..! యువతలో మారుతున్న ధోరణి

**స్మార్ట్‌ఫోన్‌లలో నిమగ్నమై సెర్చ్ చేస్తున్నప్పుడు, సోషల్ మీడియాలో స్క్రోల్ చేస్తున్నప్పుడు, వివిధ యాప్‌లలో మాట్లాడుతున్నప్పుడు మనకు తెలియకుండానే మన సమాచారాన్ని సేకరించే టెక్నాలజీ ఇప్పుడు అందుబాటులో ఉంది.**


ప్రైవసీ ప్రతీ వ్యక్తి గోప్యత వంటివి వ్యక్తుల జీవితంలో ఒక ముఖ్యమైన భాగం. వ్యక్తిగత జీవితం, అభిప్రాయాలు, కుటుంబ వ్యవహారాలు, అలవాట్లు వంటి విషయాల్లో చాలా మంది సరిహద్దులు పాటించేవారు. కొన్ని విషయాలను బయటకు చెప్పకపోయేవారు. కానీ ఆధునిక సాంకేతికత అందుబాటులోకి రావడం, సోషల్ మీడియా హవా పెరగడంతో ప్రైవసీలోనూ సడలింపులు స్టార్ట్ అయ్యాయి. ఒకప్పటితో పోలిస్తే ఇప్పుడు చాలా తక్కువ మంది అనేక విషయాల్లో గోప్యత అంత ముఖ్యమైందని భావించడం లేదు. అత్యంతక వ్యక్తిగతమైన విషయాల్లో తప్ప అన్నింటిలోనూ గోప్యతను పాటించాలని చాలామంది అనుకోవడం లేదు. ఆధునిక యువతలో ధోరణి క్రమంగా పెరుగుతోంది. – దిశ, ఫీచర్స్

## అంతా ఆటోమేటిక్

ప్రైవసీ ఇప్పుడు పూర్తిగా అంతర్ధానం కాలేదు. కానీ ఆటోమేటిక్‌గా మారిపోయింది. మనం స్మార్ట్‌ఫోన్‌లలో స్క్రోల్ చేస్తూ, స్వైప్ చేస్తూ, స్మార్ట్ డివైస్‌లతో మాట్లాడుతుండగా, టెక్నాలజీ మన గురించి మనకు తెలియకుండానే ఎక్కువ సమాచారాన్ని సేకరిస్తోంది. ప్రస్తుతం ఇది యాక్టివ్‌గా ఉందని నిపుణులు అంటున్నారు. ఇలాంటి ట్రాకింగ్ కొన్ని సార్లు డిస్టోపియన్ నవలలాగా అనిపిస్తుంది. రోజువారీ జీవితంలో మనల్ని ట్రాక్ చేసే 10 నిజమైన మార్గాలు ఉన్నాయి. ఇవి సోషల్ మీడియా, సెర్చ్ ఇంజిన్‌లు, ఈమెయిల్‌లు, యాప్‌లు, కుకీలు, మొబైల్ డివైస్‌లు, వై-ఫై, సర్వైలెన్స్ కెమెరాలు, ఆన్‌లైన్ షాపింగ్, హోమ్ డివైస్‌లు వంటివి.

## సెర్చ్ ఇంజిన్ల కీ రోల్

సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌ల విషయానికి ఫేస్‌బుక్ సహా పలు ఇతర వేదికలు కూడా మన రాజకీయ ఆలోచనలు, వయసు, స్నేహితుల లోకేషన్లు, ఉపయోగిస్తున్న డివైస్‌లు వంటి సమాచారాన్ని ట్రాక్ చేసి, వ్యక్తిగతీకరించిన (గావతీంశీఖుశ్రీఅఓవఎ)యాడ్‌లు చూపిస్తాయి. సెర్చ్ రిజల్ట్‌లలో గూగుల్ వంటి ఇంజిన్‌లు మన సెర్చ్ క్వెరీలు, క్లిక్ చేసిన యాడ్‌లు, వీడియోలు, ఇమేజ్‌లు, లింక్‌లను స్టోర్ చేస్తాయి. అయితే అన్నీ ట్రాక్ చేస్తాయని కాదిక్కడ. సోషల్ మీడియా వేదికల్లో ప్రైవసీ ఉంటుందని గుడ్డిగా నమ్మాల్సిన అవసరం లేదనే విషయాన్ని గుర్తించాలి. ఈమెయిల్‌లలో థర్డ్-పార్టీ కంపెనీలు/యాప్‌లు అంతర్లీనంగా ఉంటాయని నిపుణులు అంటున్నారు. ఎప్పుడు ఏం క్లిక్ చేశాం. ఏం ఓపెన్ చేశాం. ఏ డివైస్ ఉపయోగించాం విషయాలను మన స్థానాన్ని ట్రాక్ చేస్తాయి. యెల్ప్, టిండర్, స్నాప్‌చాట్ వంటివి యాప్‌లు ఇందుకు చక్కటి ఉదాహరణ. ఇవి లొకేషన్ యాక్సెస్ అడిగినప్పుడు ఏం అవుతుందిలే అని అందరూ యాక్సెస్ చేస్తుంటారు. కానీ అవి మనం ఎక్కడున్నామో తెలుసుకుంటాయి. కుకీలు సైట్‌లు మన మునుపటి విజిట్‌లు, ప్రాధాన్యతలు గుర్తుంచుకుని యాడ్‌లు టార్గెట్ చేస్తాయి. అయితే బ్రౌజర్‌లలో వీటిని డిసేబుల్ చేయవచ్చు కూడా.



## హ్యాకర్లు యాక్సెస్ చేయొచ్చు

మొబైల్ డివైస్‌లు సెన్సార్‌ల ద్వారా ఫిజికల్ ఉపయోగాలు లైట్, టెంపరేచర్ వంటి పర్యావరణ కారకాలు, కాల్ రికార్డులు, జీపీఎస్ ద్వారా లొకేషన్‌ను ట్రాక్ చేయడం వంటివి చేస్తాయి. పబ్లిక్ వై-ఫైలు అన్‌సెక్యూర్డ్‌గా ఉంటే హ్యాకర్లు మన డివైస్‌లను యాక్సెస్ చేసి సోషల్ సెక్యూరిటీ, క్రెడిట్ కార్డ్ వివరాలు తీసుకోవచ్చు. సర్వైలెన్స్ కెమెరాలు ప్రపంచవ్యాప్తంగా 245 మిలియన్లు ఇన్‌స్టాల్ అయి మానిటరింగ్ చేస్తున్నాయి. ఆన్‌లైన్ షాపింగ్ మన షాపింగ్ హ్యాబిట్‌ల ద్వారా వ్యక్తిగత సమాచారాన్ని రివీల్ చేసి టార్గెటెడ్ యాడ్‌లను ఆన్‌లైన్ వేదికల్లో ప్రదర్శిస్తుంది. హోమ్ డివైస్‌లు గూగుల్ హోమ్, అలెక్సా వంటివి క్వెరీలు, సంభాషణలను రికార్డ్ చేస్తాయి. వీటిని యాక్సెస్ చేసి డిలీట్ చేయవచ్చు. డిలీట్ చేయకుంటే ప్రైవసీ రిలేటెడ్ ఇష్యూస్ కూడా తలెత్తవచ్చు. మొత్తానికి ఆధునిక సాంకేతికతను ఉపయోగిస్తున్న ఈ రోజుల్లో ప్రైవసీ గురించి పెద్దగా పట్టింపులు లేకపోవడం, నార్మలైజ్ అనుకోవడం వంటి అభిప్రాయంతో ఉన్నవారికి సమస్య ఏం లేదు. ప్రతీ విషయాన్ని గోప్యతగా భావించేవారికి మాత్రం స్మార్ట్ ఫోన్లు, సోషల్ మీడియా వేదికలు కూడా భద్రతను కల్పించలేవమో!!

## హైడ్రా కమిషనర్ రంగనాథ్ ను కలిసిన రామంతపూర్ కాంగ్రెస్ నాయకులు



ఉప్పల్/ఆకాంక్ష జనవరి 21: ఉప్పల్ నియోజకవర్గం హబ్సిగూడ రామంతాపూర్ డివిజన్లో ఉన్న రామంతాపూర్ పెద్ద చెరువు (పై చెరువు ) రామంతాపూర్ చిన్న చెరువు (క్రింది చెరువు) లో గుర్రపుడెక్క ఆకును తొలగించి చెరువులను శుద్ధి చేసి సుందరి కరుణ చేయవలసిందిగా హైడ్రా కమిషనర్ ఏవి రంగనాథ్ ను కోరిన ఉప్పల్ నియోజకవర్గం హబ్సిగూడ డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జనంపల్లి వెంకటేశ్వర రెడ్డి గడ్డం రవికుమార్ రామంతపూర్ ( కాంటెస్టెడ్ కార్పొరేటర్ ) కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తవిడబోయిన గిరిబాబు మాజీ కౌన్సిలర్ కొండల్ రెడ్డి హబ్సిగూడ డివిజన్ మహేశ్వరి నగర్ కాలనీ అధ్యక్షులు మల్లిపెద్ది అరవింద్ రెడ్డి హబ్సిగూడ డివిజన్ రెడ్డి సంఘం అధ్యక్షులు కొమ్మిడి మల్లారెడ్డి ప్రతాప్ రెడ్డి డాక్టర్ రోహిన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కేజ్ వీల్స్‌తో రోడ్డుపై నడుస్తున్న ట్రాక్టర్ పట్టివేత...

### రూ.5,000 జరిమానా విధింపు ఎస్సై చంద్రకుమార్...



సుల్తానాబాద్/ఆకాంక్ష జనవరి 21: సుల్తానాబాద్ మండలం నీరుకుల్ల గ్రామంలో కేజ్ వీల్స్‌తో రోడ్డుపై నడుస్తున్న ట్రాక్టర్‌ను ఎస్సై చంద్రకుమార్ పట్టుకున్నారు. విచారణలో,ఆ ట్రాక్టర్ రంగంపల్లె పరిధిలోని నీరుకుల్ల గ్రామానికి చెందిన సాగర్‌రావుదిగా గుర్తించారు.కేజ్ వీల్స్‌తో ట్రాక్టర్లను రోడ్డుపై నడపడం వల్ల రహదారులు దెబ్బతినడమే కాకుండా ప్రమాదాలు జరిగే అవకాశం అధికంగా ఉంటుందని ఎస్సై చంద్రకుమార్ తెలిపారు. అందువల్ల ఎవరూ కూడా కేజ్ వీల్స్‌తో ట్రాక్టర్లను రోడ్లపైకి తీసుకురాకూడదని, నిబంధనలను ఉల్లంఘించినట్లయితే జరిమానాలతో పాటు కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.పట్టుబడిన ట్రాక్టర్‌ను తదుపరి చర్యల నిమిత్తం సుల్తానాబాద్ తహశీల్దార్‌కు అప్పగించగా, తహశీల్దార్ శ్రీ భషీరుద్దీన్ రూ.5,000 జరిమానా విధించారు.

## వరుస దొంగతనాల కేసుల్లో పరారీలో ఉన్న ప్రధాన నిందితుడి అరెస్టు....

### మధ్యప్రదేశ్‌లో పట్టుకుని జైలుకు తరలించిన బెల్లంపల్లి టూ టౌన్ పోలీసులు...



బెల్లంపల్లి/ఆకాంక్ష జనవరి 21: బెల్లంపల్లి టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో వరుసగా చోటుచేసుకున్న దొంగతనాల కేసుల్లో కీలకంగా వ్యవహరించిన ప్రధాన నిందితుడిని పోలీసులు అరెస్టు చేసి జైలుకు తరలించారు. ఈ వివరాలను బెల్లంపల్లి టూ టౌన్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీ హనోక్ శనివారం వెల్లడించారు.ఇటీవల బెల్లంపల్లి పట్టణం మరియు పరిసర ప్రాంతాల్లో వరుస దొంగతనాలు జరిగి ప్రజల్లో ఆందోళన నెలకొన్న విషయం తెలిసిందే. ఈ కేసుల దర్యాప్తులో భాగంగా పోలీసులు సాంకేతిక ఆధారాలు, నిఘా సమాచారం ఆధారంగా ప్రధాన నిందితుడిగా రోషన్‌ను గుర్తించారు. దొంగతనాల అనంతరం రోషన్ పరారీలోకి వెళ్లడంతో అతని ఆచూకీ కోసం ప్రత్యేక బృందాలతో గాలింపు చేపట్టినట్లు సీఐ హనోక్ తెలిపారు.పోలీసుల విచారణలో రోషన్ మధ్యప్రదేశ్ రాష్ట్రం రైసెన్ జిల్లా సాంచి పోలీస్ స్టేషన్ పరిధిలోని నీగుల్‌గాం గ్రామానికి చెందిన వ్యక్తిగా నిర్ధారణ అయ్యిందని చెప్పారు. వెంటనే అతడిని పట్టుకునేందుకు బెల్లంపల్లి టూ టౌన్ పోలీసులు ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసి మధ్యప్రదేశ్‌కు వెళ్లినట్లు తెలిపారు. ఈ బృందంలో సీఐతో పాటు ఎస్సైలు, మొత్తం ఆరుగురు సిబ్బంది పాల్గొన్నారని వివరించారు.నిందితుడిని అదుపులోకి తీసుకునే క్రమంలో అతని స్వగ్రామంలో స్థానికులు అడ్డుకునే ప్రయత్నం చేసినట్లు సీఐ తెలిపారు. పోలీసుల కస్టడీ నుంచి తప్పించేందుకు గ్రామస్తులు దాడికి కూడా యత్నించారని పేర్కొన్నారు. ఉద్రిక్త పరిస్థితులు నెలకొనడంతో అక్కడి పోలీసుల సహకారాన్ని తీసుకుని సమయోచితంగా వ్యవహరించి నిందితుడిని సురక్షితంగా అదుపులోకి తీసుకున్నామని వెల్లడించారు.అరెస్టు అనంతరం రోషన్‌ను బెల్లంపల్లి తీసుకువచ్చి వరుస దొంగతనాల కేసుల్లో ప్రధాన నిందితుడిగా నమోదు చేసి న్యాయస్థానం ఎదుట హాజరు పరిచినట్లు తెలిపారు. కోర్టు ఆదేశాల మేరకు అతడిని జైలుకు తరలించినట్లు సీఐ హనోక్ స్పష్టం చేశారు. ఈ అరెస్టుతో బెల్లంపల్లి ప్రాంతంలో జరిగిన అనేక దొంగతనాల కేసులు చేధించేందుకు మార్గం సుగమమైందని పోలీసులు భావిస్తున్నారు.ఈ ఆపరేషన్‌లో కీలక పాత్ర పోషించిన సర్కిల్ ఇన్‌స్పెక్టర్ హనోక్, ఎస్సై కిరణ్ కుమార్, ఎస్సై ప్రసాద్ నెన్నెల్‌తో పాటు ఇతర పోలీసు సిబ్బందిని ఉన్నతాధికారులు ప్రత్యేకంగా అభినందించినట్లు సీఐ తెలిపారు. ప్రజలు పోలీసులకు సహకరించి అనుమానాస్పద వ్యక్తుల సమాచారం అందిస్తే నేరాలను మరింత సమర్థంగా అరికట్టగలమని ఈ సందర్భంగా ఆయన కోరారు.

## నిబంధనలు ఉల్లంఘిస్తే కేసులు తప్పవు...

### పెద్దపల్లి రూరల్ ఎస్ఐ మల్లేష్ హెచ్చరిక...



పెద్దపల్లిటౌన్/ ఆకాంక్ష జనవరి 21: రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా బుధవారం పెద్దపల్లి రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ట్రాక్టర్ యజమానులు, రైతులతో ప్రత్యేక అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పెద్దపల్లి రూరల్ ఎస్ఐ మల్లేష్ పాల్గొని మాట్లాడుతూ, కేజ్ వీల్స్‌తో ట్రాక్టర్లు రోడ్లపైకి రావడం వల్ల రహదారులు తీవ్రంగా ధ్వంస మవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.మండల వ్యాప్తంగా ఇప్పటి వరకు కేజ్ వీల్స్‌తో రోడ్లపై ప్రయాణించిన 12 ట్రాక్టర్లను పోలీసులు సీజ్ చేసి, నిబంధనల ప్రకారం జరిమానాలు విధించినట్లు ఎస్ఐ తెలిపారు. కేజ్ వీల్స్ వల్ల రోడ్లపై గుంతలు ఏర్పడి ద్విచక్ర వాహన దారులు, పాదచారులు ప్రమాదాలకు గురయ్యే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో ఇప్పటికే బలహీనంగా ఉన్న రహదారులు మరింత దెబ్బతింటున్నాయని అన్నారు.పొలాల్లో వ్యవసాయ పనులు పూర్తయిన తర్వాత ట్రాక్టర్లను రోడ్లపైకి తీసుకురావాల్సి వస్తే తప్పనిసరిగా కేజ్ వీల్స్ తొలగించి మాత్రమే రవాణా చేయాలని రైతులు, ట్రాక్టర్ యజమానులకు సూచించారు. పోలీసులకు సహకరించి రోడ్డు భద్రతకు తోడ్పడాలని కోరారు.రోడ్డు భద్రత వారోత్సవాల ఉద్దేశ్యం శిక్షలు విధించడం కాదని, ప్రమాదాలను నివారించి ప్రజల ప్రాణాలను కాపాడమే ప్రధాన లక్ష్యమని ఎస్ఐ మల్లేష్ స్పష్టం చేశారు. రోడ్డు భద్రత నిబంధనలు ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించాలని, వాటిని ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.

## తల్లీబిడ్డల ఆరోగ్యానికి పెద్దపీట..

### ఎంసిహెచ్‌లో మెరుగైన సేవలందించాలి...

### ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్ కోయ శ్రీ హర్ష...



పెద్దపల్లిటౌన్ /ఆకాంక్ష జనవరి 21: పెద్దపల్లి పట్టణంలో ఉన్న మాతా శిశు ఆరోగ్య సంరక్షణ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రి లోని హెల్ప్ డెస్క్, స్కానింగ్ రూమ్, చిన్న పిల్లల వార్డు, ఆప్తామాలజిస్ట్ ఓపి వార్డ్, ఫార్మసి, ఆర్థో, జనరల్ వార్డులను, ప్రసూతి ఓపి, పాలాటివ్ కేర్ వార్డ్, డయాగ్నోస్టిక్ హబ్, బ్లడ్ బ్యాంక్ లను కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ ఫార్మసీ స్టోర్ లో అవసరమైన అన్ని రకాల మందులు అందుబాటులో పెట్టుకోవాలని కలెక్టర్ తెలిపారు. ల్యాబ్ లో రక్త పరీక్షల నిర్వహణకు ఏమైనా పరికరాలు అవసరం ఉంటే వివరాలు అందించాలని అన్నారు. ఎం.సి. హెచ్ నందు గర్భిణీ మహిళలకు , పిల్లలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ఏవైనా పరికరాలు అవసరమైతే ప్రతిపాదనలు అందించాలని కలెక్టర్ సూచించారు.అనంతరం పట్టణంలో నూతనంగా నిర్మిస్తున్న వంద పడకల ఆసుపత్రి పనులను కలెక్టర్ పరిశీలించి సకాలంలో పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్, పి.ఓ.డాక్టర్ వాణిశ్రీ, ఆర్ఎంఓ డాక్టర్ విజయ్, జనరల్ సర్జన్ డాక్టర్ సాయి ప్రసాద్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రతపై ప్రజల్లో చైతన్యం తీసుకురావాలి...

### జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలు2026 ప్రారంభం...

### 'డ్రంక్ అండ్ డ్రైవ్ అరైవ్ అండ్ లైవ్' నినాదంతో అవగాహన ర్యాలీ...





నాగర్‌కర్నూల్/ఆకాంక్ష జనవరి 21: నాగర్‌కర్నూల్ జిల్లా వ్యాప్తంగా రోడ్డు ప్రమాదాల నివారణ, రహదారి భద్రతపై ప్రజల్లో అవగాహన పెంపొందించడమే లక్ష్యంగా నిర్వహిస్తున్న జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలు 2026ను జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి, జిల్లా ఎస్పీ డా. సంగ్రామ్ సింగ్ పాటిల్ సంయుక్తంగా పోలీస్ హెడ్‌క్వార్టర్స్‌లో ఘనంగా ప్రారంభించారు.ఈసందర్భంగా 'డ్రంక్ అండ్ డ్రైవ్ అరైవ్ అండ్ లైవ్' అనే నినాదంతో విద్యార్థులు, పోలీస్ సిబ్బంది కలిసి భారీ అవగాహన ర్యాలీ నిర్వహించారు. పోలీస్ హెడ్‌క్వార్టర్స్ నుంచి ప్రారంభమైన ఈ ర్యాలీ అంబేద్కర్ చౌరస్తా వరకు కొనసాగింది. ర్యాలీ అంతటా రోడ్డు భద్రతా నినాదాలు, ప్లకార్డులతో ప్రజలను చైతన్యపరిచారు.జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ, దేశంలో ప్రతి గంటకు సగటున 55 రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని సర్వేలు వెల్లడిస్తున్నాయని తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడపడం, సెల్‌ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయడం, అతివేగం, నిర్లక్ష్య ధోరణులే ఎక్కువ ప్రమాదాలకు కారణమవుతున్నాయని పేర్కొన్నారు. రోడ్డు ప్రమాదాలు మరణాలకు ప్రధాన కారణంగా మారాయని, ముఖ్యంగా యువత ఎక్కువగా బలవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, కార్ డ్రైవర్లు సీట్‌బెల్ట్ కట్టుకోవాలని సూచించారు. ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరిస్తే ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని తెలిపారు. ప్రమాదానికి గురైన వారికి తక్షణ వైద్యసేవలు అందించడం ఎంతో కీలకమని, కుటుంబాల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని వాహనాలు నడపాల్సిన అవసరం ఉందన్నారు.ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి మాట్లాడుతూ, ఆరోగ్యం ఎంత ముఖ్యమో డ్రైవింగ్‌లో జాగ్రత్త కూడా అంతే ముఖ్యమని అన్నారు. మద్యం సేవించకుండా, ట్రాఫిక్ నియమాలు పాటిస్తూ వాహనాలు నడపాలని ప్రజలకు సూచించారు. చిన్న నిర్లక్ష్యం వల్ల పెద్ద ప్రమాదాలు జరిగి కుటుంబాలు వీధిన పడే పరిస్థితి వస్తుందని హెచ్చరించారు. హెల్మెట్, సీట్‌బెల్ట్ తప్పనిసరిగా ధరించాలని, మద్యం, గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలకు యువత పూర్తిగా దూరంగా ఉండాలని కోరారు. డ్రంక్ అండ్ డ్రైవ్ రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణమని పేర్కొంటూ, నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. సోషల్ మీడియాను మంచికి ఉపయోగిస్తూ రోడ్డు భద్రతపై విస్తృత ప్రచారం చేపట్టాలని, యువత సమాజంలో మార్పుకు దోహదపడాలని పిలుపునిచ్చారు.జిల్లా ఎస్పీ డా. సంగ్రామ్ సింగ్ పాటిల్ మాట్లాడుతూ, నిర్లక్ష్యంగా వాహనాలు నడిపితే కేవలం తమకే కాకుండా ఇతరుల ప్రాణాలకు కూడా ప్రమాదం ఏర్పడుతుందని అన్నారు. రోడ్డు ప్రమాదాల వల్ల అనేక కుటుంబాలు తీవ్రంగా నష్ట పోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఆటోలు, ప్రైవేటు వాహనాల్లో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించకుండా కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. డ్రైవింగ్ లైసెన్సులు జారీ చేసే సమయంలో డ్రైవింగ్ నైపుణ్యాన్ని తప్పనిసరిగా పరిశీలించాలని రవాణాశాఖ అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో మెడికల్ కాలేజీ విద్యార్థులు ప్రదర్శించిన నాటకం ప్రమాద సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, బాధితుల ప్రాణరక్షణపై అందరినీ ఆలోచింపజేసింది. ప్రభుత్వ డిగ్రీ కాలేజీ విద్యార్థులు హెల్మెట్ ప్రాముఖ్యతపై ప్రదర్శించిన నాటకం ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంది. సాంస్కృతిక శాఖ కళాకారులు రోడ్డు భద్రతపై పాటలు పాడి సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ వెంకటేశ్వర్లు, డీటీఓ బాలు, డీఎస్పీ శ్రీనివాస్, డీఎంహెఓ రవి నాయక్, పోలీస్ అధికారులు, వివిధ కళాశాలల విద్యార్థులు, ప్రజాప్రతినిధులు, స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# లింగ నిర్ధారణ చట్టం అమలుపై ప్రత్యేక దృష్టి...

### డీఎంహెచ్‌వో డా. కె. ప్రమోద్ కుమార్...



పెద్దపల్లిటౌన్/ఆకాంక్ష జనవరి 21: గర్భస్థ శిశువు లింగ నిర్ధారణను అరికట్టేందుకు పి.సి.పి.ఎన్‌డీటి చట్టాన్ని పకడ్బందీగా అమలు చేస్తున్నామని జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి డా. కె. ప్రమోద్ కుమార్ స్పష్టం చేశారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికార కార్యాలయంలో నిర్వహించిన పి.సి.పి.ఎన్‌డీటి అడ్వైజరీ కమిటీ సమావేశానికి ఆయన అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా డీఎంహెచ్‌వో మాట్లాడుతూ జిల్లాలో మొత్తం 33 స్కానింగ్ కేంద్రాలు రిజిస్ట్రేషన్ అయ్యాయని, వాటిలో రెండు కేంద్రాలు ప్రస్తుతం నాన్ ఫంక్షనల్‌గా ఉన్నాయని తెలిపారు. ప్రతి నెలా 8 నుంచి 10 స్కానింగ్ కేంద్రాలను తనిఖీ చేస్తూ, అన్ని కేంద్రాలు పరిశీలనకు వచ్చేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ఈ నెలలో కూడా స్కానింగ్ కేంద్రాలపై తనిఖీలు నిర్వహించామని వెల్లడించారు.జిల్లాలో లింగ నిష్పత్తి ప్రతి వెయ్యి మంది మగ పిల్లలకు 934 మంది ఆడ పిల్లలు మాత్రమే ఉండటం ఆందోళన కలిగించే అంశమని, ఈ తారతమ్యాన్ని తగ్గించేందుకు సమిష్టి కృషి అవసరమని డా. ప్రమోద్ కుమార్ పేర్కొన్నారు. "ఆడ పిల్లలను పుట్టనిద్దాం, బతకనిద్దాం, చదివిద్దాం" అనే సందేశాన్ని సమాజమంతా స్వీకరించాలని, ఆడ బిడ్డైనా మగ బిడ్డైనా సమానమే అనే భావన పెంపొందించాలని ఆయన పిలుపునిచ్చారు.గర్భస్థ శిశువు లింగ నిర్ధారణ వ్యతిరేక చట్టం1994 (పి.సి.పి.ఎన్‌డీటి) ప్రకారం పుట్టబోయే బిడ్డ ఆడా మగా అని తెలియజేయడం నేరమని డీఎంహెచ్‌వో గుర్తుచేశారు. లింగ నిర్ధారణ చేసిన వారికి, చేయమని కోరిన వారికి మూడు సంవత్సరాల జైలు శిక్షతో పాటు రూ.10,000 జరిమానా విధించబడుతుందని హెచ్చరించారు. ఈ చట్టాన్ని జిల్లాలో కఠినంగా అమలు చేస్తున్నామని, ఉల్లంఘనలకు ఎలాంటి సడలింపు ఉండదని స్పష్టం చేశారు.ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రుల్లో గర్భిణులకు నిర్వహించే ప్రతి స్కానింగ్‌కు సంబంధించిన వివరాలను తప్పనిసరిగా ఫారంఎఫ్ ద్వారా నమోదు చేయాలని కమిటీ సభ్యులు సూచించారు. ఫారంఎఫ్ వివరాలను ఆన్‌లైన్‌లో కూడా నమోదు చేయాలని ఆదేశించారు.ఈ సమావేశంలో ప్రోగ్రాం అధికారి మరియు పి.సి.పి.ఎన్‌డీటి నోడల్ ఆఫీసర్ డా. వి. వాణిశ్రీ, డిప్యూటీ డీఎంహెచ్‌వో డా. బి. శ్రీరాములు, పిల్లల వైద్య నిపుణులు డా. రవి, గైనకాలజిస్ట్ డా. శ్రీ నయన, పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీ పి. రాకేష్, జిల్లా సమైక్య అధ్యక్షురాలు శ్రీమతి ఆలేటి స్వప్న, ఇతర ప్రోగ్రాం అధికారులు డా. రాజమౌళి, డా. కె.వి. సుధాకర్ రెడ్డి, జిల్లా మాస్ మీడియా ఉపాధికారి ఎస్. వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు. అనంతరం పెద్దపల్లి పట్టణంలోని ప్రణీత్ పిల్లల హాస్పిటల్, ప్రైమ్ డయాగ్నొస్టిక్ సెంటర్, నిత్య డయాగ్నొస్టిక్ సెంటర్లలో డీఎంహెచ్‌వో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఆసుపత్రుల రికార్డులు, సిబ్బంది వివరాలు, వారి అర్హతలు, బయోమెడికల్ వేస్ట్ మేనేజ్‌మెంట్ అంశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రైవేట్ ఆసుపత్రులు క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్ యాక్ట్2010 నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు.

### ఎమ్మెల్యే డా. కూచుకుళ్ల రాజేష్ రెడ్డి

## చేతుల మీదుగా హాస్పిటల్ ప్రారంభోత్సవం...



నాగర్‌కర్నూల్/ఆకాంక్ష జనవరి 21: నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన రెయిన్బో హాస్పిటల్‌ను స్థానిక ఎమ్మెల్యే డా. కూచుకుళ్ల రాజేష్ రెడ్డి శుక్రవారం లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించి, ఆస్పత్రి సేవలను ప్రజలకు అంకితం చేశారు.ప్రారంభోత్సవ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు,పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా డా. రాజేష్ రెడ్డి మాట్లాడుతూ, నాగర్‌కర్నూల్ జిల్లాలో మెరుగైన వైద్య సేవలు ప్రజలకు అందుబాటులోకి రావడం ఆనందకరమని అన్నారు. ఆధునిక వైద్య సదుపాయాలతో కూడిన ఈ హాస్పిటల్ ద్వారా జిల్లా ప్రజలకు నాణ్యమైన చికిత్స లభిస్తుందని పేర్కొన్నారు. ప్రాంతీయ ప్రజల ఆరోగ్య అవసరాలను దృష్టిలో పెట్టుకొని ఏర్పాటు చేసిన రెయిన్బో హాస్పిటల్ వైద్య రంగంలో మరో ముందడుగు అని నాయకులు అభిప్రాయపడ్డారు. కార్యక్రమం అంతటా ఉత్సాహభరిత వాతావరణం నెలకొనగా, ప్రజలు హాస్పిటల్ నిర్వాహకులను అభినందించారు.

## మంథనిలో మండల స్థాయి సోషల్ స్టడీస్ టాలెంట్ టెస్ట్....



మంథని/ఆకాంక్ష జనవరి 21: తెలంగాణ సోషల్ స్టడీస్ టీచర్స్ ఫోరం పెద్దపల్లి జిల్లా ఆధ్వర్యంలో మంథని మండల స్థాయి టాలెంట్ టెస్ట్ ను బుధవారం మంథని పట్టణంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో నిర్వహించారు.ఈ పరీక్షకు మండలంలోని పలు పాఠశాలల నుండి విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ టాలెంట్ టెస్ట్‌లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను మండల స్థాయిలో వి. విక్రాంత్ , నాగుల అంజని శ్రీ ప్రథమ విజేతలుగా, నక్క ధనుష్ ద్వితీయ, నరేండ్ల పరమేష్ తృతీయ విజేతలుగా, అలాగే రెసిడెన్షియల్ పాఠశాలల విభాగంలో దాయకపు జ్యోతిర్మయి, ఎరువ శ్రీవల్లి, గుమ్మడి మనస్వీ వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ విజేతలుగా ప్రకటించారు. విజేతలను అభినందిస్తూ, ఇలాంటి పోటీ పరీక్షలు విద్యార్థులలో మేధో ప్రతిభను వెలికితీయడంలో కీలక పాత్ర పోషిస్తాయని ఉపాధ్యాయులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండలంలోని 7 ఉన్నత పాఠశాలలు, 2 రెసిడెన్షియల్ పాఠశాలల నుండి విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. కార్యక్రమానికి బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సుమలత హాజరై విద్యార్థులను ప్రోత్సహించారు. అలాగే సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు పోచయ్య, తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

### కన్యకా పరమేశ్వరి దేవాలయంలో

## ఘనంగా ఆత్మార్పణ దినోత్సవం...



మంథని/ఆకాంక్ష జనవరి 21: మంథని పట్టణంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో వాసవి మాత ఆత్మార్పణ దినోత్సవ కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో ఘనంగా ముగిశాయి. ఈ కార్యక్రమాలు జనవరి 19 నుండి జనవరి 20 వరకు రెండు రోజులపాటు నిర్వహించబడ్డాయి. ఉదయం 8 గంటలకు ప్రారంభమైన ఎక్కాహం నిరంతర నామసంకీర్తనతో వేడుకలకు శ్రీకారం చుట్టారు. అనంతరం మంగళ స్నానం, ప్రత్యేక అభిషేకాలు నిర్వహించి భక్తులకు భోజన ప్రసాదం వితరణ చేశారు. సాయంత్రం గట్టు మాధవి ఆలపించిన గేయ రామాయణం భక్తులను విశేషంగా ఆకట్టుకుంది.తదుపరి కార్యక్రమంగా 102 గోత్రీకుల అగ్నిగుండ ప్రవేశం అత్యంత శాస్త్రోక్తంగా నిర్వహించారు. అనంతరం లాలి పాట, జోల పాట, హెచ్చరిక కార్యక్రమాలతో ఆత్మార్పణ దినోత్సవ వేడుకలు ఘనంగా ముగిశాయి.ఈ సందర్భంగా దేవాలయ కమిటీ అధ్యక్షులు కొత్త శ్రీనివాస్ గుప్త మాట్లాడుతూ, వాసవి మాత ఆత్మార్పణ దినోత్సవాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంలాగే తెలంగాణ ప్రభుత్వం కూడా అధికారికంగా రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమాలకు భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై వాసవి మాత కృపకు పాత్రులయ్యారు.ం

## ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ పత్రాల పంపిణీ...




మంథనిరూరల్/ఆకాంక్ష జనవరి 21: మంథని మండలం కాకర్లపల్లి గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబాలకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద ఇళ్లను మంజూరు చేసింది. ఈ సందర్భంగా మంజూరైన ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించిన ప్రొసీడింగ్ పత్రాలను కాకర్లపల్లి గ్రామ కాంగ్రెస్ శాఖ ఆధ్వర్యంలో లబ్ధిదారులకు ఘనంగా అందజేశారు.ఈ పథకం కింద ముగ్గురు లబ్ధిదారులను ఎంపిక చేయగా, స్వంత ఇల్లు లేని నిరుపేద కుటుంబాలైన శారద, సరిత, శిరీషలకు ఇళ్ల మంజూరు పత్రాలు అందించడంతో వారి జీవితాల్లో సంతోషం వెల్లివిరిసింది. స్వంత ఇంటి కల నెరవేరుతుండటంతో లబ్ధిదారుల కళ్లల్లో ఆనందం స్పష్టంగా కనిపించింది. తమను గుర్తించి ఇళ్లు మంజూరు చేసినందుకు కాంగ్రెస్ ప్రభుత్వానికి, ముఖ్యంగా రాష్ట్ర మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబుకు లబ్ధిదారులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పేదల సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తోందని వారు ఈ సందర్భంగా ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో కనవేన ఓదేలు, ఉపసర్పంచ్ కన్నవేన కుమారస్వామి, ఆకుల ప్రత్యూష సాయికుమార్, తన్నీర లక్ష్మణ్, మెండే రాజయ్య, ఆకుల మధుకర్, ఆకుల శ్రీనివాస్, ఎనగందుల వెంకటేష్, ఎలకుర్తి మహేష్, గుంటుకు గణేష్, మాదరవేన కిషన్, సెనం సంతోష్, కస్ప సతీష్, ఎలకుర్తి కతరశాల, మదరవేన రవి, తన్నీరు సది, తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో అవగాహన కార్యక్రమం...




భద్రాచలం/ఆకాంక్ష జనవరి 21: రోడ్డు భద్రతా మాసోత్సవాల సందర్భంగా భద్రాచలం పట్టణంలోని టీజీఎంఆర్ఎస్ & జెసి భద్రాచలం బాయ్స్1 విద్యాసంస్థలో రోడ్డు భద్రతపై విస్తృత అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి భద్రాచలం మోటార్ వెహికల్స్ ఇన్‌స్పెక్టర్ సంగం వెంకటపుల్లయ్య ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణాలు అతివేగం, హెల్మెట్ లేకుండా వాహనాలు నడపడం, సీట్‌బెల్ట్ వినియోగించక పోవడం, మద్యం సేవించి డ్రైవింగ్ చేయడమేనని స్పష్టం చేశారు. మైనర్లు వాహనాలు నడపడం చట్టవిరుద్ధమని, అటువంటి ఘటనల్లో తల్లిదండ్రులు కూడా శిక్షార్హులేనని హెచ్చరించారు. ఒక్క ప్రమాదం ఎన్నో కుటుంబాలకు తీరని శోకాన్ని మిగులుస్తుందని, క్షణిక నిర్లక్ష్యం జీవితాంతం వెంటాడే విషాదానికి దారి తీస్తుందని తెలిపారు.విద్యార్థులే రోడ్డు భద్రతకు భవిష్యత్ దూతలని పేర్కొన్న ఎంవీఐ వెంకటపుల్లయ్య, పిల్లలు రోడ్లపై నడిచేటప్పుడు, సైకిళ్లు తొక్కేటప్పుడు తప్పనిసరిగా జాగ్రత్తలు పాటించాలని సూచించారు. రోడ్లను ఆటస్థలాలుగా మార్చి ఇష్టమొచ్చినట్లు ఆడుకోవడం ప్రమాదకరమని, ట్రాఫిక్ నిబంధనలను గౌరవించడం ప్రతి పౌరుడి బాధ్యతని అన్నారు. హెల్మెట్, సీట్‌బెల్ట్ వంటి భద్రతా సాధనాలు ప్రాణాలను కాపాడే కవచాలని వివరించారు.ఈ అవగాహన కార్యక్రమంలో విద్యార్థులు,యువకులు, పట్టణ ప్రముఖులు పాల్గొని రోడ్డు భద్రతపై అవగాహన పెంచుకునేలా చర్చల్లో పాల్గొన్నారు. కార్యక్రమం విజయవంతంగా ముగిసిందని నిర్వాహకులు తెలిపారు.

## హైదరాబాద్ బేగంపేట ఫ్లైఓవర్‌పై

# కారు బోల్తా: నలుగురికి గాయాలు....



హైదరాబాద్/**ఆకాంక్ష జనవరి 21:** హైదరాబాద్ లోని బేగంపేట ఫ్లైఓవర్‌పై ఉదయం తీవ్ర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. మితిమీరిన వేగంతో వచ్చిన ఓ కారు అదుపుతప్పి రోడ్డుపై ఉన్న డివైడర్‌ను ఢీకొట్టడంతో బోల్తాపడింది. ఈ ప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న నలుగురు తీవ్రంగా గాయపడగా, ప్రమాదం అనంతరం కారును నడిపిన వ్యక్తి అక్కడి నుంచి పరారైనట్లు పోలీసులు తెలిపారు. ప్రమాదం జరిగిన సమయంలో ఫ్లైఓవర్‌పై వాహనాల రాకపోకలు కొనసాగుతుండటంతో ఒక్కసారిగా గందరగోళ పరిస్థితి నెలకొంది. సమాచారం అందుకున్న వెంటనే ట్రాఫిక్ పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. గాయపడిన వారిని అంబులెన్స్‌ల ద్వారా సమీపంలోని ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. గాయపడిన వారి పరిస్థితి నిలకడగా ఉన్నట్లు వైద్యులు పేర్కొన్నారు.రోడ్డుకు అడ్డంగా కారు బోల్తా పడటంతో బేగంపేట ఫ్లైఓవర్‌పై భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. గంటల పాటు వాహనాలు నిలిచిపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. పోలీసులు క్రేన్ సహాయంతో ప్రమాదానికి గురైన కారును పక్కకు తొలగించి ట్రాఫిక్‌ను క్రమంగా పునరుద్ధరిస్తున్నారు.ప్రమాదానికి కారణమైన వేగం, డ్రైవర్ నిర్లక్ష్యంపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పరారైన డ్రైవర్ కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి. నగరంలో పెరుగుతున్న వేగవంతమైన డ్రైవింగ్‌పై ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తుండగా ట్రాఫిక్ నిబంధనలను కఠినంగా అమలు చేయాలని స్థానికులు కోరుతున్నారు.

## చిన్నారి జన్మదిన వేడుకల్లో

# పాల్గొన్న ఎమ్మెల్యే డా. కూచుకుల్ల రాజేష్ రెడ్డి...




నాగర్‌కర్నూల్ టౌన్/**ఆకాంక్ష జనవరి 21:** నాగర్‌కర్నూల్ జిల్లా బిజినేపల్లి మండల పరిధిలోని కారుకొండ గ్రామంలో జిల్లా కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షుడు మిద్దె మల్లేష్, మాజీ ఎంపీటీసీ నాగమ్మల పుత్రుడు చిన్నారి ప్రణవ్ మొదటి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుల్ల రాజేష్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై చిన్నారిని ఆత్మీయంగా ఆశీర్వదించారు.చిన్నారి జీవితంలో తొలి మైలురాయిగా నిలిచే మొదటి జన్మదిన వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుల్ల రాజేష్ రెడ్డి, ప్రణవ్‌కు ఆరోగ్యం, దీర్ఘాయుష్షు, విద్యా విజ్ఞానాల్లో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. పిల్లలే దేశ భవిష్యత్తు అని పేర్కొన్న ఆయన, సమాజానికి సేవ చేసే విలువలతో పిల్లలను పెంచడం ప్రతి కుటుంబం యొక్క బాధ్యతగా భావించాలన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర విద్య కమిషన్ సభ్యుడు చారకొండ వెంకటేష్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి సతీష్ మాదిగ, ఉమ్మడి జిల్లా కాంగ్రెస్ నాయకులు, జిల్లా కాంగ్రెస్ నాయకులు, మండలంలోని మాజీ ఎంపీటీసీలు, సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొని చిన్నారికి శుభాకాంక్షలు తెలిపారు. గ్రామంలో ఆనందోత్సాహాల నడుమ ఈ జన్మదిన వేడుకలు ఉత్సవ వాతావరణంలో ముగిశాయి.




## వెంకన్న స్వామిని దర్శించుకున్న

# మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి....



నాగర్‌కర్నూల్ టౌన్/**ఆకాంక్ష జనవరి 21:** నాగర్‌కర్నూల్ జిల్లా బిజినేపల్లి మండల పరిధిలోని శ్రీ అలివేలు మంగ సమేత వెంకటేశ్వర స్వామి ఆలయంలో నిర్వహిస్తున్న బ్రహ్మోత్సవాల్లో భాగంగా నాగర్‌కర్నూల్ మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ ధర్మకర్త మనసాని విష్ణుమూర్తి, అర్చకులు వేదమంత్రాలతో ఆయనకు ఘన స్వాగతం పలికారు.అనంతరం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన మర్రి జనార్దన్ రెడ్డి, ప్రజలందరూ సుఖసంతోషాలతో పాడిపంటలతో చల్లగా ఉండాలని స్వామివారిని ప్రార్థించినట్లు తెలిపారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా జరుగుతున్న నిత్య పూజలు, ప్రత్యేక హోమాలు, ఆలయ సంప్రదాయాల విశిష్టతను ఆలయ అర్చకులు, జయంతాచార్యులు ఆయనకు వివరించారు.ఈ ఆలయాన్ని దర్శించుకుంటే తిరుమల తిరుపతి వెంకటేశ్వర స్వామిని దర్శించినట్లేనని భక్తుల విశ్వాసమని, అందుకే ఉమ్మడి జిల్లా నలుమూలల నుంచి భక్తులు పెద్ద ఎత్తున ఇక్కడికి తరలివస్తారని ఆలయ ప్రత్యేకతను వివరించారు. ఆలయానికి ఉన్న ఖ్యాతి, ఆధ్యాత్మిక మహిమ విశేషమని మాజీ ఎంపీపీ శ్రీనివాస్ గౌడ్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బోనాసి రామకృష్ణ, గోవిందు, జగదీష్, సొప్పరి బాలస్వామి, పెద్ద కురుమయ్య, రిటైర్డ్ ఉపాధ్యాయుడు గాడి సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

# జనశక్తి పేరుతో బెదిరింపులు..

## డబ్బులు వసూలు చేసిన ముఠా సభ్యుడు అరెస్ట్...

రాజన్న సిరిసిల్ల/**ఆకాంక్ష జనవరి 21:** రాజన్న సిరిసిల్ల జిల్లా వ్యాప్తంగా జనశక్తి కార్యకలాపాల పేరుతో ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తూ డబ్బులు వసూలు చేస్తున్న ముఠాపై పోలీసులు కఠిన చర్యలు చేపట్టారు.




ఈ కేసుకు సంబంధించి మరో నిందితుడిని అదుపులోకి తీసుకుని రిమాండ్‌కు తరలించినట్లు సిరిసిల్ల డీఎస్పీ నాగేంద్రచారి వెల్లడించారు. నిందితుడి వద్ద నుంచి ఒక కంట్రీమేడ్ పిస్టోల్, ఒక ఎక్స్‌ట్రా మ్యాగజిన్, ఎనిమిది రౌండ్లను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. డీఎస్పీ వివరాల ప్రకారండ జనశక్తి కార్యకలాపాల పేరుతో బెదిరింపులకు పాల్పడుతున్న తోకల శ్రీకాంత్, దాసరి తిరుపతి, వంజరి సురేందర్ అలియాస్ విశ్వనాథ్ అలియాస్ బాదం సూర్యప్రకాశ్‌రెడ్డి, పయ్యావుల గోవర్ధన్‌లను ఈ నెల 7వ తేదీన అరెస్ట్ చేసి 9 ఎంఎం పిస్టల్‌ను స్వాధీనం చేసుకుని రిమాండ్‌కు తరలించారు. కేసు దర్యాప్తులో భాగంగా నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ మండలం మామిడిపల్లి గ్రామానికి చెందిన సుధాపల్లి సుధాకర్ (50), ముస్తాబాద్ మండలం రామలక్ష్మణపల్లి గ్రామానికి చెందిన బోయిని దేవరాజు (49), నల్లగొండ జిల్లా గౌరారం మండలం ఉట్కూర్ గ్రామానికి చెందిన దుబ్బ మధు (30) లు పై నలుగురు నిందితులతో సంబంధాలు పెట్టుకుని అక్రమంగా డబ్బులు సంపాదించేందుకు కుట్ర పన్నినట్లు గుర్తించారు.రియల్ ఎస్టేట్, భూ వివాదాల్లో జోక్యం చేసుకుని జనశక్తి పేరుతో భయపెట్టి డబ్బులు వసూలు చేయాలన్న లక్ష్యంతో వీరు ప్రణాళిక రూపొందించినట్లు దర్యాప్తులో తేలింది. ఈ క్రమంలో సుధాపల్లి సుధాకర్, బోయిని దేవరాజులను ఈ నెల 9వ తేదీన అదుపులోకి తీసుకుని రిమాండ్‌కు తరలించారు. తాజాగా దుబ్బ మధును ముస్తాబాద్ మండలం రామలక్ష్మణపల్లి గ్రామంలో ఈరోజు ఉదయం అరెస్ట్ చేసి, అతని వద్ద నుంచి కంట్రీమేడ్ పిస్టోల్, ఎక్స్‌ట్రా మ్యాగజిన్, ఎనిమిది రౌండ్లను స్వాధీనం చేసుకుని రిమాండ్‌కు పంపినట్లు డీఎస్పీ తెలిపారు.ప్రజలను బెదిరించడం, అక్రమ కార్యకలాపాలకు పాల్పడడం వంటి చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని, చట్టవిరుద్ధ కార్యకలాపాల్లో పాల్గొనే వారిపై కఠిన చర్యలు తప్పవని డీఎస్పీ నాగేంద్రచారి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిరిసిల్ల రూరల్ సీఐ మొగిలి, తంగలపల్లి ఎస్ఐ ఉపేంద్రచారి, ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# ఐఐటీ కాన్పూర్ క్యాంపస్‌లో పీహెచ్‌డీ విద్యార్థి ఆత్మహత్య....

### ఇది కేవలం 23 రోజుల్లోపు జరిగిన రెండవ ఆత్మహత్య...

### మరణించిన విద్యార్థిని రాంస్వరూప్ ఇశ్రాంగా గుర్తించారు...



కాన్పూర్ నగర్/**ఆకాంక్ష జనవరి 21:** కాన్పూర్ నగర్ జిల్లా కేంద్రంగా ఉన్న ప్రతిష్ఠాత్మక ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఐఐటీ) కాన్పూర్‌లో మరోసారి విద్యార్థి ఆత్మహత్య ఘటన తీవ్ర కలకలం రేపింది. కేవలం 23 రోజుల వ్యవధిలో ఇది రెండో ఆత్మహత్య కావడం విద్యార్థులు, అధ్యాపకులు, తల్లిదండ్రుల్లో తీవ్ర ఆందోళనకు దారి తీసింది.ఐఐటీ కాన్పూర్ క్యాంపస్‌లోని న్యూ ఎస్‌బీఆర్‌ఏ రెసిడెన్షియల్ బ్లాక్‌లో నివసిస్తున్న 25 ఏళ్ల పీహెచ్‌డీ స్కాలర్ రాంస్వరూప్ ఇశ్రాం ఆరవ అంతస్తు నుంచి దూకి ఆత్మహత్యకు పాల్పడ్డట్లు అధికారులు తెలిపారు. మృతుడు ఎర్త్ సైన్సెస్ విభాగంలో పరిశోధన చేస్తున్న రీసెర్చ్ స్కాలర్‌గా గుర్తించారు.రాంస్వరూప్ ఇశ్రాం తన భార్య మంజు, మూడేళ్ల కుమార్తెతో కలిసి క్యాంపస్‌లోని న్యూ ఎస్‌బీఆర్‌ఏ రెసిడెన్షియల్ బ్లాక్‌లోని ఏఏ21 అపార్ట్‌మెంట్‌లో నివసిస్తున్నాడు. అతను రాజస్థాన్ రాష్ట్రం చురు జిల్లా వాసిగా పోలీసులు తెలిపారు. ఘటన జరిగిన వెంటనే కళ్యాణ్‌పూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పోలీసులు, ఫోరెన్సిక్ నిపుణులతో కలిసి సంఘటనా స్థలానికి చేరుకుని ఆధారాలు సేకరించారు.డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ ఎస్.ఎం. ఖాసిం అబిది మాట్లాడుతూ, ప్రాథమిక దర్యాప్తులో మృతుడు గత కొంతకాలంగా మానసిక ఒత్తిడికి లోనవుతున్నట్లు తేలిందన్నారు. గతంలో అతనికి పలు మార్లు కౌన్సెలింగ్ కూడా నిర్వహించినట్లు సమాచారం ఉందని తెలిపారు. ఘటనకు సంబంధించిన అన్ని కోణాలను పరిశీలిస్తూ దర్యాప్తు కొనసాగుతోందన్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం పంపించామని, తదుపరి చట్టపరమైన చర్యలు చేపడుతున్నామని డీసీపీ వెల్లడించారు. మృతుడి కుటుంబ సభ్యులకు సమాచారం అందించామని తెలిపారు. ఈ ఘటనపై ఐఐటీ కాన్పూర్ డైరెక్టర్ మణీంద్ర అగర్వాల్ తీవ్ర విచారం వ్యక్తం చేస్తూ, ఇన్‌స్టిట్యూట్ ఒక ప్రతిభావంతమైన రీసెర్చ్ స్కాలర్‌ను కోల్పోయిందని అన్నారు.ఇదే క్యాంపస్‌లో గత నెల డిసెంబర్ 29, 2025న చివరి సంవత్సరం బీటెక్ చదువుతున్న మరో విద్యార్థి తన హాస్టల్ గదిలో ఆత్మహత్యకు పాల్పడిన ఘటన మరువకముందే తాజా విషాదం చోటుచేసుకోవడం గమనార్హం. వరుస ఆత్మహత్యల నేపథ్యంలో ఐఐటీ కాన్పూర్‌లో విద్యార్థుల మానసిక ఆరోగ్యం, ఒత్తిడి సమస్యలపై మరింత దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది.

# డివిజన్‌లో ప్రజల హృదయాలను గెలుచుకున్న నగునూరి....

### డప్పు చప్పులతో హోరెత్తించిన ప్రచారం...

### పాలకుల తీరును ఎండగట్టి అభివృద్ధి కోసం పాలకవర్గంతో పోరాటం...

### అక్రమ కేసులు బనాయించిన డివిజన్ అభివృద్ధి కోసం కృషి చేశా...

### మరోసారి అవకాశం కల్పిస్తే డివిజన్ అభివృద్ధి కోసం కృషి చేస్తా...

### స్వతంత్ర అభ్యర్థి నగునూరి రాజు సుమలత ఇంటింటి ప్రచారం...



గోదావరిఖని/**ఆకాంక్ష జనవరి 21:** పెద్దపల్లి జిల్లా రామగుండం కార్పొరేషన్ పరిధిలోని 49వ డివిజన్ రాజకీయ వాతావరణం ఉత్కంఠభరితంగా మారింది.కార్పొరేషన్ ఎన్నికల నేపథ్యంలో ఇండిపెండెంట్ అభ్యర్థిగా బరిలో ఉన్న నగునూరి రాజు సుమలత ప్రచారంలో వేగం పెంచారు.తాజా మాజీ కార్పొరేటర్ నగునూరి సుమలతతో కలిసి ఆయన విస్తృత ప్రచారం నిర్వహించారు.డప్పు చప్పులతో గ్రామీణ సంప్రదాయానికి ప్రతీకగా ప్రచారాన్ని



ప్రారంభించారు.దీంతో ప్రతి వీధి సందడిగా మారింది.ప్రతి ఇంటి ముందూ ప్రజలు స్వచ్ఛందంగా బయటకు వచ్చి అభ్యర్థులను స్వాగతించారు.ఇంటింటికి వెళ్లి బొట్టు పెట్టి ఓటు అభ్యర్థించారు.గత ఐదు సంవత్సరాలుగా డివిజన్ కోసం చేసిన పోరాటాన్ని ప్రజలకు వివరించారు. అభివృద్ధి పనుల వివరాలను ఓర్పుగా వివరించారు. తాము అధికారంలో ఉన్నా లేకున్నా ప్రజల కోసమే పని చేశామని తెలిపారు.పాలకుడు అంటే పాలించేవాడు కాదని, సేవ చేయాల్సినవాడని నగునూరి రాజు స్పష్టం చేశారు.నేను పాలకుడిని కాదుడ మీ సేవకుడిని" అని ప్రతి ఇంటి వద్ద చెప్పారు.ఈ మాటలు ప్రజలను ఆకట్టుకున్నాయి.ప్రజలు గతాన్ని గుర్తు చేసుకున్నారు.డివిజన్‌లో ఎదురైన సమస్యలు గుర్తొచ్చాయి.సమస్య చెప్పిన వెంటనే స్పందించిన నాయకుడిగా నగునూరి రాజును గుర్తు చేసుకున్నారు.వీధుల సమస్యలు, డ్రైనేజీ సమస్యలు, తాగునీటి ఇబ్బందులు గుర్తు చేశారు.ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరిగిన సందర్భాలు గుర్తొచ్చాయి.ఆ సమయంలో తమ తరఫున పోరాడింది నగునూరి రాజేనని ప్రజలు చెప్పారు. ప్రభుత్వ హామీలు అమలు కాక పోయినా ప్రశ్నించిన నాయకుడిగా గుర్తించారు. ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా పోరాటం చేసినప్పుడు ఎదురైన ఇబ్బందులను గుర్తు చేశారు.అక్రమ కేసులు బనాయించినా వెనక్కి తగ్గని తీరును ప్రశంసించారు. డివిజన్ అభివృద్ధి కోసం నిరంతరం కొట్లాడిన నాయకుడిగా అభివర్ణించారు. గత ఐదు సంవత్సరాల కాలాన్ని ప్రజలు విశ్లేషించారు.ఏ సమస్య వచ్చినా అందుబాటులో ఉన్న నాయకుడని అన్నారు.ఫోన్ చేస్తే స్పందించారని చెప్పారు.ప్రాంతానికి వచ్చి సమస్యను ప్రత్యక్షంగా చూశారని తెలిపారు. అధికారులను ఒప్పించి పనులు చేయించారని చెప్పారు.నిధుల కొరత ఉన్నా ప్రయత్నం మానలేదని గుర్తుచేశారు. నిస్వార్థంగా పనిచేసిన నాయకుడని ప్రజలు కొనియాడారు. అందుకే ఈసారి మీకే ఓటేస్తామని ప్రజలు స్పష్టం చేశారు.మీ అభివృద్ధికే మా ఓటు అని చెప్పారు.నగునూరి సుమలత కూడా ప్రచారంలో చురుకుగా పాల్గొన్నారు.గతంలో కార్పొరేటర్‌గా ప్రజలకు చేసిన సేవలను వివరించారు. స్త్రీల సమస్యలపై ప్రత్యేకంగా దృష్టి పెట్టిన విషయాన్ని గుర్తు చేశారు.పేద కుటుంబాలకు అండగా నిలిచిన సందర్భాలను ప్రస్తావించారు.ప్రజలతో నేరుగా మమేకమయ్యారు. ప్రతి కుటుంబంతో ఆప్యాయంగా మాట్లాడారు. డివిజన్ అభివృద్ధి తమ జీవిత లక్ష్యమని చెప్పారు.మరోసారి అవకాశం ఇస్తే మరింత అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు.డివిజన్‌లో మౌలిక వసతులే తమ ప్రథమ లక్ష్యమని తెలిపారు. రహదారులు, తాగునీరు, పారిశుధ్యం, వీధి దీపాలు ప్రాధాన్యతగా ఉంటాయని చెప్పారు. యువత ఉపాధి సమస్యలపై పోరాటం చేస్తామని వెల్లడించారు. ప్రజా సమస్యలను కార్పొరేషన్ స్థాయిలో లేవనెత్తుతామని తెలిపారు. ప్రభుత్వాన్ని నిలదీస్తామని చెప్పారు. ప్రజల గొంతుకగా నిలుస్తామని స్పష్టం చేశారు.ఈ ప్రచారంలో 49వ డివిజన్‌కు చెందిన స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. మహిళలు, యువకులు, వృద్ధులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చారు.డప్పుల మోగింపుతో ప్రచారం ఉత్సవ వాతావరణాన్ని సంతరించుకుంది.వీధివీధీ కులహాలంగా మారింది.ప్రజల నినాదాలతో పరిసరాలు మార్మోగాయి.నగునూరి రాజు జిందాబాద్ అంటూ నినాదాలు చేశారు.సుమలతకు మద్దతుగా నినాదాలు వినిపించాయి. ఇండిపెండెంట్ అభ్యర్థులైనా ప్రజల మద్దతు స్పష్టంగా కనిపించింది. పార్టీలకతీతంగా ప్రజలు కలిసివచ్చారు.స్థానికతే తమ బలం అని అభ్యర్థులు పేర్కొన్నారు.డివిజన్ ప్రజలే తమ రాజకీయ బలం అని అన్నారు.ప్రజలే తమ పార్టీ అని స్పష్టం చేశారు.ఈ ప్రచారం రామగుండం రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది. 49వ డివిజన్‌లో ఎన్నికల హీట్ పెరిగింది. ప్రజల స్పందన అభ్యర్థులకు ఉత్సాహాన్ని ఇచ్చింది.నిరంతరం సేవ చేసిన నాయకుడికే ప్రజలు అవకాశం ఇవ్వాలని నిర్ణయించినట్లు కనిపిస్తోంది.రామగుండం కార్పొరేషన్ పరిధిలోని 49వ డివిజన్‌లో నగునూరి రాజుసుమలతల ప్రచారం హోరెత్తుతోంది. ప్రజల మద్దతుతో తమదైన శైలిలో ముందుకు సాగుతున్నారు. ఎన్నికల ఫలితాలు ఎలా ఉన్నా ప్రజల హృదయాలను గెలుచుకున్నామన్న సంతృప్తి అభ్యర్థుల్లో కనిపిస్తోంది.

# సింగరేణి టెండర్ల దోపిడీపై సీబీఐ దర్యాప్తు చేయాలి...

### టీబీజీకేఎస్ డిమాండ్...



గోదావరిఖని/**ఆకాంక్ష జనవరి 21:** సింగరేణి టెండర్లలో చోటుచేసుకున్న భారీ దోపిడీపై సీబీఐతో సమగ్ర దర్యాప్తు చేయాలని తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం (టీబీజీకేఎస్) రాష్ట్ర అధ్యక్షులు మిరియాల రాజిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ, తెలంగాణ ప్రజలకు ఉపాధిని కల్పిస్తూ రాష్ట్ర అభివృద్ధికి వెన్నెముకగా నిలిచిన సింగరేణి సంస్థను ప్రస్తుత రేవంత్ రెడ్డి ప్రభుత్వం పూర్తిగా ఏటీఎంగా మార్చివేసిందని తీవ్ర ఆరోపణలు చేశారు.సింగరేణి టెండర్ల వ్యవహారంలో సాక్షాత్తు ముఖ్యమంత్రి, డిప్యూటీ సీఎం, మరో మంత్రి అనుయాయులకు లాభం చేకూర్చేందుకు ఒరిస్సాలోని నైనీ బ్లాక్‌ను కట్టబెట్టేలా కుట్రలు జరిగాయని ఆరోపించారు. ఈ కుట్రలు బహిర్గతమయ్యాయని, దీనికి డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క ఇటీవల నిర్వహించిన మీడియా సమావేశమే నిదర్శనమని మిరియాల రాజిరెడ్డి పేర్కొన్నారు.సైట్ విజిటింగ్ సర్టిఫికెట్ పేరిట కొత్త విధానాన్ని తెరపైకి తెచ్చి, ఒరిస్సాలోని నైనీ బ్లాక్ గనుల పేరుతో సింగరేణిని దోచుకునే ప్రయత్నాలు సాగుతున్నాయని విమర్శించారు. గతంలో డీజిల్‌ను సింగరేణి సంస్థే బల్క్‌గా సరఫరా చేసేదని, ప్రస్తుతం కాంట్రాక్టర్లకే కేటాయించడం వల్ల మరింత దోపిడీ జరుగుతోందని ఆరోపించారు.మునుపు మైనస్ 20 శాతం టెండర్ కోట్ చేసిన చోట, ఇప్పుడు కాంగ్రెస్ పెద్దలు ప్లస్ 10 శాతానికి పెంచి కోట్ల రూపాయల దోపిడీకి పాల్పడుతున్నారని మండిపడ్డారు. ఈ మొత్తం వ్యవహారంపై కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి ఇప్పటి వరకు ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండేళ్లలోనే సింగరేణి సంస్థను పూర్తిగా దోచుకుంటున్నారని, కేసీఆర్ హయాంలో సింగరేణి సంరక్షించబడిందని స్పష్టం చేశారు. టెండర్ల దోపిడీలో భాగస్వాములైన ప్రతి అధికారి, కాంగ్రెస్ పెద్దలపై కఠిన చర్యలు తీసుకొని శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో టీబీజీకేఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మాదాసి రామమూర్తి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు నూనె కొమురయ్య, అధికార ప్రతినిధి పర్లపల్లి రవి, ఉపాధ్యక్షులు వడ్డేపల్లి శంకర్, నడిపల్లి అభిషేక్ రావు, కోశాధికారి చెలుపూరి సతీష్, పలాడి శ్రీనివాసరావు, మోదంపల్లి రాజేశం, వాసర్ల జోసెఫ్, టీఆర్ఎస్ నాయకులు కవితా సరోజన, తోట వేణు, చిరంజీవి, నూతి తిరుపతి, తోకల రమేష్, జనగాం మల్లేష్, ఉప్పులేటి తిరుపతి, మీస రాజు, మురళీకృష్ణ రాజు, ఆరిఫ్, కొప్పుల శ్రీనివాస్, రవీందర్, కరట రాములు, దేవేందర్ మల్లారెడ్డి, వేణు ప్రసాద్, కుమార్, సుకుమార్, శ్రీకాంత్, ప్రసాద్, ఎండి మజార్, మధు, సందీప్, వేణు, సుకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఒక నిర్లక్ష్యపు క్షణం జీవితాంతం బాధకు కారణం...

### ప్రమాదాల నివారణకు సమిష్టి బాధ్యత అవసరం....

### రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా....




గోదావరిఖని/**ఆకాంక్ష జనవరి 21:** రోడ్డు ప్రమాదాల నివారణే ప్రధాన లక్ష్యంగా ప్రజలు, పోలీస్ శాఖ, ఇతర ప్రభుత్వ విభాగాలు సమిష్టిగా పని చేయాల్సిన అవసరం ఉందని రామగుండం పోలీస్ కమిషనర్ శ్రీ అంబర్ కిషోర్ ఝా స్పష్టం చేశారు. వాహన దారులు ఇంటి నుంచి బయలుదేరినప్పటి నుంచి గమ్యానికి చేరి తిరిగి క్షేమంగా ఇంటికి చేరే వరకు భద్రతే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అరైవ్‌అలైవ్" కార్యక్రమం స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఆయన పిలుపునిచ్చారు.రోడ్డు ప్రమాదాల నివారణలో భాగంగా బుధవారం మంచిర్యాల డీసీపీ కార్యాలయంలో నిర్వహించిన మీడియా అవుట్‌రీచ్ డే కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి మంచిర్యాల డీసీపీ శ్రీ ఎగ్గడి భాస్కర్ అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా చేతుల మీదుగా అరైవ్ అలైవ్ వాల్ పోస్టర్లను అధికారికంగా ఆవిష్కరించారు.ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ, రోడ్డు భద్రత అనేది కేవలం పోలీస్ శాఖ బాధ్యత మాత్రమే కాదని, ప్రతి పౌరుడి సామాజిక బాధ్యత అని స్పష్టం చేశారు. ట్రాఫిక్ నిబంధనలను పాటించకపోవడం, చిన్న నిర్లక్ష్యమే ప్రాణ నష్టం లేదా శాశ్వత అంగవైకల్యానికి దారితీస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. గత సంవత్సరాలతో పోలిస్తే ఈ సంవత్సరం రోడ్డు ప్రమాదాలను గణనీయంగా తగ్గించాలనే లక్ష్యంతోనే ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తోందని తెలిపారు.హెల్మెట్ ప్రాముఖ్యతపై ప్రజలకు అవగాహన ఉన్నప్పటికీ, దాన్ని నిర్లక్ష్యం చేయడం వల్లే అనేక ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని సీపీ పేర్కొన్నారు. రోడ్డు ప్రమాదాల్లో కొందరు ప్రాణాలు కోల్పోతుండగా, మరికొందరు జీవితాంతం అంగవైకల్యంతో బాధపడాల్సి వస్తోందని తెలిపారు. ఎక్కువశాతం ప్రమాదాలకు మానవ తప్పిదాలే ప్రధాన కారణమని, ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘనల వల్లే ప్రమాదాలు పెరుగుతున్నాయని అన్నారు.మద్యం సేవించి వాహనాలు నడపడం, రాంగ్ రూట్‌లో ప్రయాణించడం, డ్రైవింగ్ సమయంలో సెల్‌ఫోన్ వినియోగించడం, అతివేగం, పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించడం వంటి చర్యలు ప్రమాదాలకు ప్రధాన కారణాలుగా మారుతున్నాయని హెచ్చరించారు. ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు.ప్రమాదాల నివారణ కోసం రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో పట్టణాలు, గ్రామాల్లో రోడ్డు భద్రత కమిటీలను ఏర్పాటు చేసినట్లు సీపీ వెల్లడించారు. ప్రమాదాలు జరిగే ప్రాంతాలను కమిటీ సభ్యులు పరిశీలించి, ప్రమాదాలకు గల కారణాలను విశ్లేషించి, భవిష్యత్తులో అక్కడ మళ్లీ ప్రమాదాలు జరగకుండా సంబంధిత శాఖల అధికారులతో సమన్వయం చేస్తూ తగిన చర్యలు తీసుకుంటున్నామని వివరించారు.ప్రమాదాల రహిత కమిషనరేట్ లక్ష్యంగా మూడు కీలక విధానాలను అమలు చేస్తున్నామని సీపీ తెలిపారు. అవి ఇంజనీరింగ్, ఎడ్యుకేషన్ (అవగాహన), ఎన్ఫోర్స్‌మెంట్ (కఠిన అమలు) అని వివరించారు. రోడ్ల రూపకల్పనలో మార్పులు, ప్రజల్లో అవగాహన పెంపు, ట్రాఫిక్ నిబంధనల కఠిన అమలుతోనే ప్రమాదాలను నియంత్రించవచ్చని అన్నారు. సమాజంలోని మారుమూల ప్రాంతాల వరకు సమాచారాన్ని చేరవేసే శక్తి మీడియాకు ఉందని పేర్కొన్న సీపీ, పోలీస్ శాఖతో సమన్వయంతో మీడియా రోడ్డు భద్రతపై అవగాహన సందేశాలను ప్రజల వరకు తీసుకెళ్లడంలో కీలక పాత్ర పోషించాలని కోరారు. అందరం కలిసి "అరైవ్‌అలైవ్" లక్ష్యంగా పనిచేస్తేనే ప్రమాదాల నివారణ సాధ్యమవుతుందని, ప్రతి కుటుంబం సురక్షితంగా ఉండగలదని అన్నారు.అనంతరం పోలీస్ కమిషనర్‌తో పాటు ఇతర అధికారులు కలిసి అరైవ్‌అలైవ్ వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాస్, సీఐలు ప్రమోద్ రావు, అశోక్, శ్రీలత, నరేష్ కుమార్, ఎస్సైలు తదితర అధికారులు పాల్గొన్నారు.

## జాతీయస్థాయి పోలీస్ అథ్లెటిక్స్‌కు

# అర్హత సాధించిన కానిస్టేబుల్....

### దేశెట్టి శివకు జిల్లా ఎస్పీ ప్రశంసలు...



నాగర్‌కర్నూల్/**ఆకాంక్ష జనవరి 21:** నాగర్‌కర్నూల్ జిల్లా పోలీస్ శాఖకు చెందిన కానిస్టేబుల్ దేశెట్టి శివ (నంబర్1339) జాతీయస్థాయి పోలీస్ అథ్లెటిక్స్ పోటీలకు అర్హత సాధించడం జిల్లా పోలీస్ శాఖకు గర్వకారణమని జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జి పాటిల్ అన్నారు. ఈ సందర్భంగా దేశెట్టి శివను ఎస్పీ అభినందించి, అతని క్రీడా ప్రతిభను కొనియాడారు.ఈ నెల జనవరి 24న జార్ఖండ్ రాష్ట్ర రాజధాని రాంచీలో నిర్వహించనున్న ఆల్ ఇండియా నేషనల్ క్రాస్ కంట్రీ ఛాంపియన్‌షిప్‌లో తెలంగాణ రాష్ట్రం తరఫున 10 కిలోమీటర్ల పరుగు పోటీల్లో దేశెట్టి శివ పాల్గొననున్నట్లు ఎస్పీ తెలిపారు.అలాగే ఫిబ్రవరి 2026లో తెలంగాణలో జరగనున్న జాతీయస్థాయి పోలీస్ క్రాస్ కంట్రీ ఛాంపియన్‌షిప్‌లోనూ తెలంగాణ పోలీస్ టీం తరఫున 10 కిలోమీటర్ల పరుగు పోటీల్లో పాల్గొన్నట్లు పేర్కొన్నారు.అదేవిధంగా మార్చి 2026లో పంజాబ్ రాష్ట్రం జలంధర్‌లో నిర్వహించనున్న జాతీయస్థాయి పోలీస్ అథ్లెటిక్స్ పోటీల్లో 1500 మీటర్ల పరుగు పందెంలో తెలంగాణ పోలీస్ టీం తరఫున దేశెట్టి శివ పాల్గొననున్నారని తెలిపారు. ఈ జాతీయస్థాయి పోటీలకు అర్హత సాధించిన సందర్భంగా జిల్లా ఎస్పీ తన వంతు ప్రోత్సాహంగా రూ.5,000 నగదు బహుమతిని అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆర్ఐ జగన్, ఆర్ఎస్ఐ గౌస్ పాషా పాల్గొన్నారు. క్రమశిక్షణతో పాటు క్రీడల్లోనూ ప్రతిభ కనబరిచే పోలీస్ సిబ్బంది మరింత మంది ముందుకు రావాలని, ఇలాంటి విజయాలు యువ పోలీసులకు ప్రేరణగా నిలుస్తాయని జిల్లా ఎస్పీ అన్నారు.

## ప్రభుత్వ సాధారణ ఆస్పత్రి రోగుల

# సేవలకు 18 అధునాతన వీల్ చైర్స్ దాతలు అందజేత....

**హైదరాబాద్ టైటాన్స్ రౌండ్ టేబుల్ క్లబ్ వీల్ చైర్స్, ఆర్థోపెడిక్ వైద్యుల దాతృత్వం 9 వీల్ చైర్స్....**

**ఆస్పత్రి మెడికల్ సూపర్డెంట్ డాక్టర్ టి.ఉషారాణి.**



నాగర్ కర్నూల్/ఆకాంక్ష జనవరి 21: నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ సాధారణ ఆసుపత్రిలో రోగుల వినియోగార్థం18 అధునాతన వీల్ చైర్లు దాతల సహకారంతో బుధవారంనాడు ఆసుపత్రికి అందజేసినట్లు మెడికల్ సూపర్డెంట్ డాక్టర్ టి.ఉషారాణి తెలిపారు.ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ పెరుగుతున్న రోగులు ఆసుపత్రిలో వారి అవసరాల రవాణాకు వినియోగించుటకు వీల్ చైర్స్ ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. హైదరాబాద్ కు చెందిన సోషల్ రెస్పాన్సిబిలిటీ హైదరాబాద్ టైటాన్స్ రౌండ్ టేబుల్ క్లబ్ వారు 9 వీల్ చైర్స్ అందజేశారని,అదేవిధంగా ఆర్థోపెడిక్ విభాగాధిపతి డాక్టర్ వి. శేఖర్ 5 వీల్ చైర్స్, ఆర్థోపెడిక్ వైద్యులు డాక్టర్ వెంకటరెడ్డి,డాక్టర్ ఏ. మహేష్, డాక్టర్ రాజు ఇతరులు 4 వీల్ చైర్స్ అందజేశారని తెలిపారు. దాతలు వైద్యుల దాతృత్వానికి పలువురు ప్రశంసించారు.ఈ వీల్ చైర్స్ ను ముఖ్యంగా అత్యవసర సేవలు ఉన్న క్యాజువాలిటీ,ఐసీయూ,ఆర్థోపెడిక్,సర్జరీ, గైనకాలజీ విభాగాలకు వీటి సేవలు అధిక మొత్తంలో ఉపయోగ పడతాయని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మెడికల్ సూపర్డెంట్ డాక్టర్ వి.శేఖర్,సివిల్ సర్జన్ ఆర్ఎంఓ డాక్టర్ రవిశంకర్,ఆర్ఎంఓ డాక్టర్ ఏ.రోహిత్,పీడియాట్రిక్ విభాగాధిపతి డాక్టర్ నరహరి, డాక్టర్ శ్రీకాంత్,హెల్ప్ డెస్క్ ఇంచార్జ్ టి.యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## శాసన సభ్యులతో కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్

# ఎంప్లాయిస్ క్యాలెండర్ ఆవిష్కరణ.....



నాగర్ కర్నూల్/**ఆకాంక్ష జనవరి 21:** తెలంగాణ స్టేట్ మెడికల్ అండ్ హెల్త్ కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ నాగర్ కర్నూలు జిల్లా వారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన నూతన సంవత్సర 2026 క్యాలెండర్ ను స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలోఎమ్మెల్యే డాక్టర్ కూచుకుల్ల రాజేష్ రెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించారు.ఈ సందర్భంగాఎమ్మెల్యే రాజేష్ రెడ్డి మాట్లాడుతూ ఔట్సోర్సింగ్ ఉద్యోగులు ప్రభుత్వ ఆఫీసులో ముఖ్యపాత్ర పోషిస్తున్నారనీ, ఔట్సోర్సింగ్ ఉద్యోగులందరూ అంకితభావంతో పనిచేయాలని అన్నారు. ఔట్సోర్సింగ్ ఉద్యోగులందరికీ ప్రతినెల వేతనాలు వచ్చేటట్లు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. యూనియన్ గౌరవాధ్యక్షులు వంకేశ్వరం నిరంజన్, జిల్లా అధ్యక్షులు రాంచందర్ జి.వర్కింగ్ ప్రెసిడెంట్ రామచంద్రయ్య, ఉపాధ్యక్షులు గుంపుల నరేష్,ట్రెజరర్ సందీప్. రాజశేఖర్,జనరల్ సెక్రెటరీ శ్రీను,నిరంజన్,ఆర్గనైజ్ సెక్రెటరీ బంగారయ్య,ఈ భూపతి కృష్ణ సాగర్, జయప్రకాష్,బాలస్వామి, పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

# దళిత వ్యతిరేక శక్తులపై ఉక్కుపాదం మోపాలి...

**చెగువీర యూత్ ఆగడాలపై పోలీసులకు ఫిర్యాదు..**

**నిందితులపై కఠిన చర్యలకు బొంకూరి కైలాసం డిమాండ్...**




పెద్దపల్లి/**ఆకాంక్ష జనవరి 21:** పట్టణంలోని 24, 25వ వార్డుల పరిధిలో నిర్మించనున్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కమ్యూనిటీ భవన శిలాఫలకాన్ని గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేయడం తీవ్ర కలకలం రేపుతోంది.ఈ ఘటన వెనుక చెగువీర యూత్ అనే గుంపు ప్రమేయం ఉందని అంబేద్కర్ కమ్యూనిటీ భవనం అధ్యక్షులు బొంకూరి కైలాసం ఆరోపించారు. ప్రభుత్వం కేటాయించిన ఎస్సీ కమ్యూనిటీ స్థలంలో,2020లో అప్పటి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి 19.50 లక్షల రూపాయల నిధులు మంజూరు చేయగా,2022 డిసెంబర్ 19న అధికారికంగా భూమి పూజ నిర్వహించి శిలాఫలకాన్ని ఏర్పాటు చేసినట్లు కైలాసం పేర్కొన్నారు.అయితే ఎన్నికల కోడ్ కారణంగా భవన నిర్మాణం తాత్కాలికంగా నిలిచిపోయింది.ఈ క్రమంలోనే చెగువీర యూత్ పేరుతో కొంతమంది యువకులు అక్కడ అనుమతి లేకుండా కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజల నుంచి డబ్బులు వసూలు చేయడం ప్రారంభించారని, దీనిని ప్రశ్నించినందుకు కక్ష గట్టి అంబేద్కర్ ఫ్లెక్సీలను తొలగించి చివరకు శిలాఫలకాన్ని పగలగొట్టారని కైలాసం ఆవేదన వ్యక్తం చేశారు.గత ఏడాది ఫిబ్రవరిలో పోలీసులకు ఫిర్యాదు చేసినప్పటికీ, తాజాగా జనవరి 26 వేడుకలను అడ్డం పెట్టుకుని ఉద్దేశపూర్వకంగా ఈ దాడికి పాల్పడ్డారని ఆయన పేర్కొన్నారు.ఈ ఘటనకు బాధ్యులుగా చంద్రగిరి ఉదయ్,ఆరేపల్లి మానస్,ఆరేపల్లి మనోజ్,ఆరేపల్లి మల్లి అనే వారిని పేర్కొంటూ పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు కైలాసం వెల్లండించారు. నిందితులపై నాన్‌బైలబుల్ కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని,దళితుల అభివృద్ధి కోసం కేటాయించిన స్థలంలో అక్రమాలను సహించబోమని ఆయన హెచ్చరించారు.

# మార్కండేయుని ధర్మనిష్ఠ యువతకు స్ఫూర్తిదాయకం...

**బీసీ జేఏసీ చైర్ పర్సన్ దాసరి ఉష..**

**ఘనంగా మార్కండేయ జయంతి వేడుకలు..**



పెద్దపల్లి/**ఆకాంక్ష జనవరి 21:** మృత్యువును జయించిన చిరంజీవి,భక్త మార్కండేయ మహర్షి ఆశీస్సులు సమాజంపై ఎల్లప్పుడూ ఉండాలని బీసీ జేఏసీ చైర్ పర్సన్ దాసరి ఉష ఆకాంక్షించారు.బుధవారం జిల్లా కేంద్రంలోని పద్మశాలీ భవనంలో మార్కండేయ జయంతి వేడుకలను పద్మశాలీ సంఘం పట్టణ అధ్యక్షులు బత్తుల రమేష్ ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా నిర్వహించారు.ఈ వేడుకల్లో భాగంగా పద్మశాలీ భవనంలో ప్రత్యేక హోమం,పూజా కార్యక్రమాలు నిర్వహించారు.ముఖ్య అతిథిగా హాజరైన దాసరి ఉష స్వామివారిని దర్శించుకుని పూజల్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మార్కండేయ జయంతి ఆధ్యాత్మికంగా ఎంతో ప్రాముఖ్యత కలిగిన రోజని కొనియాడారు.స్వల్ప ఆయుష్షు అని తెలిసినా భయపడకుండా అచంచలమైన శివభక్తితో మార్కండేయుడు మృత్యువును సైతం గెలిచి చిరంజీవిగా నిలిచారని గుర్తుచేశారు.నేటి యువత మార్కండేయ మహర్షి జీవితం నుండి ఆత్మవిశ్వాసాన్ని, ధర్మనిష్ఠను స్ఫూర్తిగా తీసుకోవాలని పిలుపునిచ్చారు.ఈ పండుగ కేవలం ఒక వేడుక మాత్రమే కాదని,మానవ జీవనానికి సరైన మార్గాన్ని చూపే అద్భుత ఆధ్యాత్మిక సందేశమని ఆమె పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పద్మశాలీ సంఘం నేతలు,ప్రతినిధులు కొండి సతీష్,ఆడెపు సుధాకర్, లక్ష్మీ, ధనుంజయ్, శ్రీనివాస్,అరుణతో పాటు పట్టణ పద్మశాలీలు,యువత పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.

## ఘటనపై ఆర్జెడి ఎం. సోమిరెడ్డి విచారణ...

# విద్యుత్ ఘాతంతో విద్యార్థి మృతి...



నాగర్‌కర్నూల్ టౌన్/**ఆకాంక్ష జనవరి 21:** నాగర్‌కర్నూల్ జిల్లా తాడూరు మండలం ఇంద్రకల్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చోటు చేసుకున్న విద్యుత్ ఘాతంతో విద్యార్థి మృతి ఘటనపై ప్రాంతీయ విద్యాశాఖ సంచాలకులు (ఆర్జెడి) హైదరాబాద్ ఎం. సోమిరెడ్డి బుధవారం విచారణ చేపట్టారు. తొమ్మిదో తరగతి చదువుతున్న లోకేష్ (14) విద్యుత్ ఘాతానికి గురై మృతి చెందిన ఘటన రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర విషాదాన్ని కలిగించగా, దీనిపై విద్యాశాఖ ఉన్నతాధికారులు సీరియస్‌గా స్పందించారు.ఈ సందర్భంగా నాగర్‌కర్నూల్ జిల్లా విద్యాశాఖాధికారి రమేష్‌కుమార్‌తో కలిసి ఆర్జెడి సోమిరెడ్డి ఇంద్రకల్ జెడ్పీ ఉన్నత పాఠశాలను సందర్శించారు. పాఠశాల ప్రాంగణాన్ని పరిశీలించి, ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలను తెలుసుకున్నారు. మండల విద్యాధికారి, ప్రధానోపాధ్యాయుడు,ఉపాధ్యాయులు, విద్యార్థులతో మాట్లాడి ప్రమాదానికి గల కారణాలపై ఆరా తీశారు.పాఠశాల ప్రహరీకి ఆనుకుని ఉన్న విద్యుత్ స్తంభానికి సంబంధించిన విద్యుత్ తీగకు విద్యార్థి లోకేష్ చేయి తగలడంతో అతడు విద్యుత్ ఘాతానికి గురై అక్కడికక్కడే కుప్పకూలినట్లు ప్రధానోపాధ్యాయుడు అధికారులకు వివరించారు. ప్రమాదం జరిగిన వెంటనే ఉపాధ్యాయులు విద్యార్థిని నాగర్‌కర్నూల్ జిల్లా ఆసుపత్రికి తరలించగా, అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించినట్లు తెలిపారు.విచారణ అనంతరం ఆర్జెడి ఎం. సోమిరెడ్డి మాట్లాడుతూ, పాఠశాల సమయాల్లో విద్యార్థులను అనవసరంగా బయటకు వెళ్లనివ్వకూడదని, విద్యార్థుల భద్రత విషయంలో ఉపాధ్యాయులు, పాఠశాల యాజమాన్యం మరింత అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఇలాంటి దుర్ఘటనలు పునరావృతం కాకుండా పాఠశాల పరిసరాల్లో ఉన్న ప్రమాదకర అంశాలను వెంటనే తొలగించాలని సంబంధిత శాఖలకు ఆదేశాలు జారీ చేశారు.అనంతరం మృత విద్యార్థి లోకేష్ కుటుంబాన్ని ఆర్జెడి సోమిరెడ్డి పరామర్శించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి, వారి ఆర్థిక పరిస్థితిని గమనించి తన సొంత నిధుల నుంచి రూ.20,000 నగదు సహాయాన్ని అందజేశారు. అలాగే విద్యుత్ శాఖ తరఫున మరో రూ.20,000 నగదు సహాయంతో పాటు రూ.5 లక్షల నష్టపరిహార చెక్కును కుటుంబానికి అందజేశారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి త్యాగరాజు గౌడ్, గ్రామ సర్పంచ్, గ్రామ ప్రజలు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు. విద్యార్థి మృతి ఘటనపై గ్రామంలో విషాద ఛాయలు అలుముకోగా, బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని స్థానికులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

# వెంకన్న బ్రహ్మోత్సవాలకు మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డికి ఘన ఆహ్వానం...



నాగర్‌కర్నూల్ టౌన్/**ఆకాంక్ష జనవరి 21:** నాగర్‌కర్నూల్ జిల్లా బిజినేపల్లి మండల పరిధిలోని పాలెం గ్రామంలో ఉన్న శ్రీ అలివేలు మంగ సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో నిర్వహించనున్న బ్రహ్మోత్సవాలకు నాగర్‌కర్నూల్ మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డికి ఆలయ కమిటీ సభ్యులు ప్రత్యేకంగా ఆహ్వానం పలికారు. ఈ సందర్భంగా మండల నాయకులు, గ్రామ పెద్దల సమక్షంలో మాజీ ఎమ్మెల్యేను ఆలయ ప్రాంగణంలో ఘనంగా స్వాగతించారు.ఆలయ ధర్మకర్త మనసాని విష్ణుమూర్తి, అర్చకులు వేదమంత్రోచ్చారణల మధ్య శాలువాతో మర్రి జనార్దన్‌రెడ్డిని సన్మానించారు. అనంతరం స్వామివారి ప్రత్యేక పూజల్లో ఆయన పాల్గొని భక్తిశ్రద్ధలతో ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ ఏడాది రైతులు పాడి పంటలతో సమృద్ధిగా ఉండాలని, వ్యాపారులు వ్యాపారాల్లో లాభాలతో సుఖసంతోషాలతో జీవించాలని భగవంతుడిని కోరుకున్నట్లు తెలిపారు. సమాజం శాంతి, సమృద్ధితో వర్ధిల్లాలని ఆకాంక్షించారు.బ్రహ్మోత్సవాల సందర్భంగా నిర్వహించే నిత్య పూజలు, ప్రత్యేక హోమాలు, ఆచారాల విశేషాలను ఆలయ అర్చకులు జయంతాచార్యులు తదితరులు మాజీ ఎమ్మెల్యేకు వివరించారు. ఈ ఆలయానికి ఉన్న ప్రత్యేకతలు, విశిష్టతలను తెలియజేస్తూ, ఉమ్మడి జిల్లా నలుమూలల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో స్వామివారి దర్శనానికి తరలివస్తారని పేర్కొన్నారు. ఈ ఆలయంలో వెంకటేశ్వర స్వామిని దర్శించుకుంటే తిరుమల తిరుపతి శ్రీ వెంకటేశ్వర స్వామిని దర్శించిన ఫలితం లభిస్తుందనే విశ్వాసం భక్తుల్లో ఉందని వివరించారు.ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ పాలెం వెంకన్న ఆలయానికి ఎంతో పురాతన కీర్తి ఉందని, నిత్య పూజలు, ఉత్సవాలు భక్తుల విశేష ఆదరణ పొందుతున్నాయని తెలిపారు. బ్రహ్మోత్సవాలు గ్రామానికే కాకుండా పరిసర ప్రాంతాలకు కూడా ఆధ్యాత్మిక వైభవాన్ని తీసుకువస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బోనాసి రామకృష్ణ, గోవిందు, జగదీష్, సొప్పరి బాలస్వామి, ఐల రవీందర్‌రెడ్డి, పెద్ద కురుమయ్య, రిటైర్డ్ ఉపాధ్యాయుడు గాడి సురేందర్‌తో పాటు ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# రోడ్డు ప్రమాదాలపై అవగాహన కల్పించిన ఎస్సై శ్రీనివాస్ గౌడ్...



పాపన్నపేట/**ఆకాంక్ష జనవరి 21:** రహదారులపై ప్రయాణించే ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలను కచ్చితంగా పాటిస్తే రోడ్డు ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని మెదక్ జిల్లా పాపన్నపేట ఎస్సై శ్రీనివాస్ గౌడ్ అన్నారు. రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా బుధవారం ఆరవ రోజున మండల కేంద్రం పాపన్నపేట చౌరస్తాలో రోడ్డు ప్రమాదాల నివారణపై ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ, రోడ్డు భద్రత అనేది ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాకుండా ప్రతి పౌరుడి సామాజిక బాధ్యత కూడా అని పేర్కొన్నారు. వాహనదారుల నిర్లక్ష్యం, ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘనలే ఎక్కువ ప్రమాదాలకు కారణమవుతున్నాయని తెలిపారు. ప్రతి సంవత్సరం రోడ్డు భద్రత వారోత్సవాలను నిర్వహిస్తూ వాహనదారుల్లో చైతన్యం కల్పిస్తున్నామని చెప్పారు.ద్విచక్ర వాహనాలు నడిపే వారు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, కార్లు ఇతర వాహనాల్లో ప్రయాణించే సమయంలో సీటుబెల్టు తప్పనిసరిగా ధరించాలని సూచించారు. సెల్‌ఫోన్ మాట్లాడుతూ వాహనం నడపడం, మద్యం సేవించి డ్రైవింగ్ చేయడం అత్యంత ప్రమాదకరమని హెచ్చరించారు. వాహనాలకు సంబంధించిన ఇన్సూరెన్స్, డ్రైవింగ్ లైసెన్స్ వంటి పత్రాలను ఎప్పుడూ వెంట ఉంచుకోవాలని సూచించారు. నిర్లక్ష్యంగా వాహనం నడిపితే ప్రమాదాలు జరిగి కుటుంబాలు తీవ్రంగా నష్టపోతాయని, ఒక్క ప్రమాదం కారణంగా కుటుంబం రోడ్డున పడే పరిస్థితి రావొచ్చని ఆవేదన వ్యక్తం చేశారు. ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘిస్తే చట్టపరంగా కఠిన చర్యలు తప్పవని, భారీ జరిమానాలు విధించాల్సి వస్తుందని హెచ్చరించారు.ఈ అవగాహన కార్యక్రమంలో వాహన దారులు, స్థానిక ప్రజలు పాల్గొని ట్రాఫిక్ నిబంధనలపై సందేహాలను నివృత్తి చేసుకున్నారు. రోడ్డు భద్రతపై ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని ఎస్సై శ్రీనివాస్ గౌడ్ పిలుపునిచ్చారు.

# అంగరంగ వైభవంగా వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు...





నాగర్‌కర్నూల్ టౌన్/ **ఆకాంక్ష జనవరి 21:** నాగర్‌కర్నూల్ జిల్లా బిజినపల్లి మండలంలోని శ్రీ అలివేలుమంగ సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో నిర్వహిస్తున్న బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. బుధవారం ఉదయం నుంచి రాత్రివరకు భక్తిశ్రద్ధల మధ్య పలు ప్రత్యేక ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించగా, గ్రామం మొత్తం భక్తిమయ వాతావరణంతో వెల్లివిరిసింది.ఉదయం ప్రాతఃకాలం నుంచే ఆలయంలో నిత్యారాధన, హోమం, బలిహరణం, ధ్వజారోహణం ఘనంగా జరిగాయి. అనంతరం గరుడ పొంగలి నివేదన నిర్వహించగా, సంతానం లేని దంపతులకు ప్రత్యేకంగా ప్రసాద వితరణ చేపట్టారు. ప్రబంధ పారాయణంతో పాటు తీర్థ, ప్రసాద వితరణ కార్యక్రమాలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. స్వామివారి దర్శనానికి పరిసర గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి మొక్కులు చెల్లించుకున్నారు.ఈ బ్రహ్మోత్సవాల సందర్భంగా పాలెం పూర్వ విద్యార్థుల సేవాసమితి, చైతన్య కల్చరల్ క్లబ్ ఆధ్వర్యంలో మండల స్థాయి భాగవత పద్య పఠన పోటీలు నిర్వహించారు. నాలుగో తరగతి నుంచి పదో తరగతి వరకు విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. ఆధ్యాత్మికతతో పాటు సాంస్కృతిక విలువలను పెంపొందించేలా ఈ కార్యక్రమాలు సాగాయి.రాత్రి వేళ స్వామివారి హనుమంత వాహన సేవ గ్రామ పురవీధులలో వైభవంగా నిర్వహించారు. స్వామివారు గ్రామ వీధుల గుండా విహరించగా, ఇరు వైపులా భక్తులు మంగళహారతులతో స్వాగతం పలికారు. దేవత ఆహ్వానం, బేరి పూజ, దేవత వాహన సేవలతో పాటు తీర్థ, ప్రసాద వితరణ కార్యక్రమాలు భక్తుల మనసులను పులకింపజేశాయి.భాగవత పద్య పఠన పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు తెలంగాణ రాష్ట్ర పతంజలి యోగ సంఘం అధ్యక్షులు వప్పరి శువుడు, పద్మావతి మాతృమండలి సభ్యులు, రిటైర్డ్ ఉపాధ్యాయులు శారద, కొండమ్మ, గాడి సురేందర్, ఆలయ ధర్మకర్త మనసాని విష్ణుమూర్తి, ఉపాధ్యాయులు రమేష్ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. విద్యార్థులను అభినందిస్తూ ఇలాంటి కార్యక్రమాలు భవిష్యత్ తరాలకు ఆధ్యాత్మిక దిశానిర్దేశం చేస్తాయని వారు తెలిపారు. అనంతరం ఆలయంలో జరిగిన ఇతర కార్యక్రమాల్లో గ్రామ సర్పంచ్ బోనాసి రామకృష్ణ, ఉపసర్పంచ్ గోవింద శ్రీనివాసులు తదితర ప్రజాప్రతినిధులు పాల్గొని బ్రహ్మోత్సవాల నిర్వహణకు తమ సహకారం అందించారు. స్వామివారి కృపతో గ్రామం సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షిస్తూ భక్తులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

# జ్ఞాన సరస్వతి దేవాలయంలో శాస్త్రోక్తంగా గాయత్రి హోమం..

**పలు పాఠశాల విద్యార్థులచే అమ్మవారికి సామూహిక అభిషేకాలు...**



నాగర్ కర్నూల్/**ఆకాంక్ష జనవరి 21:** శ్రీ జ్ఞాన సరస్వతి దేవాలయ 15వ వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా మూడవ రోజు బుధవారం నాడు దేవాలయంలో గాయత్రి హోమం, నవగ్రహ హోమం వేదమూర్తులైన బ్రాహ్మణులచే శాస్త్రోక్తంగా నిర్వహించినట్లు దేవాలయ చైర్మన్ ఆకారపు విశ్వనాథం తెలిపారు. ఆలయ ప్రధాన అర్చకులు పి.నవీన్ కుమార్ వేద అర్చకులు, ప్రవీణా చార్యులు, గోపాలా చార్యులు నాగర్ కర్నూల్ పట్టణానికి చెందిన ఎలెమే రామ్మోహన్, సునీత,హకీమ్ రవికుమార్, రమాదేవి దంపతులచే గాయత్రి హోమం,నవగ్రహ హోమం వేదమంత్రోచరణాల మధ్య నిర్వహించారు. గాయత్రి అమ్మవారిని పూజించడం ఎంతో పుణ్యఫలితం అని, పూజించిన వారికి అష్టాఐశ్వర్యాలు, సర్వ కార్యసిద్ధి లభిస్తుందని అన్నారు. గణపతి పూజ,నవగ్రహ పూజలతో పాటు ప్రత్యేకంగా నవగ్రహ హోమాన్ని నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని గీతాంజలి పాఠశాల,ఇతర పాఠశాలల 600 మంది విద్యార్థులచే సామూహికంగా అమ్మవారికి సామూహిక అభిషేకాలు చేశారు. అమ్మ వారి కృపతో విద్యార్థులకు విద్యా ప్రాప్తి కలగాలని వేద ఆశీర్వచనం ప్రత్యేక పూజలు నిర్వహించారు.జన్మనిత్యా,గోచారరీత్యా గ్రహాలు శాంతించి విశేష ఫలితం పొందుటకు నవగ్రహ హోమాన్ని చేసినట్లు తెలిపారు. జ్ఞాన సరస్వతి పారాయణ కమిటీ సభ్యులచే లలితా సహస్ర పారాయణ పఠనం,మణిద్వీప వర్ణన, లింగాష్టకం భక్తులు సామూహికంగా పఠనం చేశారు.ఆలయ ఆవరణలో అమ్మవారికి పల్లకి సేవను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం భక్తులకు, విద్యార్థులకు తీర్థ ప్రసాదాలతో పాటు,అన్నప్రసాదం సామూహికంగా పంపిణీ చేశారు.శ్రీశైలం వెళ్తున్న శివదీక్ష స్వాములకు ప్రత్యేకంగా అన్న ప్రసాదాన్ని పంపిణీ చేశారు. బ్రహ్మోత్సవాల కార్యక్రమంలో భాగంగా 4వ రోజు గురువారం నాడు చండీ హోమం,దత్తాత్రేయ హోమం ప్రత్యేకంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. చిన్నారులకు అక్షరాభ్యాసం, అన్నప్రాస కార్యక్రమాలు ఉన్నాయని అన్నారు. ఈకార్యక్రమంలో దేవాలయ ప్రధాన కార్యదర్శి ఎలిమే ఈశ్వరయ్య, కమిటీ సభ్యులు దొడ్ల ఇందుమతి, మిడిదొడ్డి పాండురంగయ్య, బాలస్వామి, మిడిదొడ్డి శివశంకర్, లగిశెట్టివరలక్ష్మి,సోమశిల శారదమ్మ, రవికుమార్, భూపాల్ రెడ్డి,అలంపల్లి శివకుమార్, జటప్రోలు నవీన్ కుమార్, వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు,మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# 'గాలి కాలుష్యంపై 'యాక్షన్ ప్లాన్'ను 4 వారాల్లో ఇవ్వాల్సిందే'- కేంద్రం, ఢిల్లీ సర్కార్‌కు సుప్రీం డెడ్‌లైన్

**రాజధానిలో కాలుష్య నియంత్రణకు 15 సూత్రాలు- అభ్యంతరాలు చెప్పడానికి వీల్లేదని సీజేఐ నేతృత్వంలోని ధర్మాసనం సీరియస్- పాత వాహనాలపై కొరడా- మెట్రో, ఎలక్ట్రిక్ వాహనాలపై ప్రత్యేక ఫోకస్**

దేశ రాజధాని ఢిల్లీని ఉక్కిరిబిక్కిరి చేస్తున్న వాయు కాలుష్యంపై సుప్రీం కోర్టు మరోసారి తీవ్రంగా స్పందించింది. కాలుష్య కోరల్లో చిక్కుకున్న ఢిల్లీకి ఊపిరి పోయడానికి తక్షణమే చర్యలు చేపట్టాలని ఆదేశించింది. ఇందులో భాగంగా కేంద్రంతో పాటు ఢిల్లీ ప్రభుత్వానికి, ఇతర సంబంధిత వర్గాలకు స్పష్టమైన డెడ్‌లైన్ విధించింది. ఎయిర్ క్వాలిటీ మేనేజ్‌మెంట్ కమిషన్ (జూకావీ) సూచించిన సిఫార్సులను ఎలా అమలు చేస్తారో చెబుతూ, రాబోయే 4 వారాల్లోగా సమగ్రమైన 'యాక్షన్ ప్లాన్' సమర్పించాలని ధర్మాసనం ఆదేశాలు జారీ చేసింది. కాలుష్య నివారణ చర్యల విషయంలో ఇకపై ఎలాంటి సాకులు, అభ్యంతరాలు వినేది లేదని కోర్టు తేల్చి చెప్పింది.

ముగ్గురు సభ్యుల ధర్మాసనం ఆదేశాలు

భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్య కాంత్, జస్టిస్ జాయ్‌మాల్య బాగ్చీ, జస్టిస్ విపుల్ ఎం పంచోలిలతో కూడిన ముగ్గురు సభ్యుల ధర్మాసనం బుధవారం విచారణ చేపట్టింది. ఢిల్లీ-ఎన్‌సీఆర్ పరిధిలో గాలి నాణ్యత రోజురోజుకూ దిగజారుతుండటంపై కోర్టు ఆందోళన వ్యక్తం చేసింది. దీనిని అరికట్టడానికి దీర్ఘకాలిక చర్యలు అవసరమని స్పష్టం చేసింది.

15 సూత్రాల ఫార్ములా

ఈ కేసులో కమిషన్ ఫర్ ఎయిర్ క్వాలిటీ మేనేజ్‌మెంట్ తరఫున అదనపు సొలిసిటర్ జనరల్ ఐశ్వర్య భాటి వాదనలు వినిపించారు. ఢిల్లీలో కాలుష్యాన్ని తగ్గించడానికి జూకావీ మొత్తం 15 దీర్ఘకాలిక చర్యలను సిఫార్సు చేసిందని కోర్టుకు తెలిపారు. వీటిని అమలు చేయడానికి బాధ్యతగల ఏజెన్సీలను కూడా గుర్తించినట్లు వెల్లడించారు. నిధుల కోసం 'ఎన్విరాన్‌మెంట్ కాంపెన్సేషన్ ఛార్జ్ ఫండ్' ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.

కోర్టు ఏమందంటే?

జూకావీ నివేదికను పరిశీలించిన తర్వాత ధర్మాసనం కీలక వ్యాఖ్యలు చేసింది. "జూకావీ సూచించిన ఈ 15 చర్యలు చాలా ముఖ్యమైనవి.

Printed, Published and Owned by PENAGONDA SATHISH,Printed at BUILDING NO: 1-17-18, SVN COLONY, SUNDAY PRINTING PRESS,Editor: PENAGONDA SATHISH,: H NO : 8-4-458, RAM NAGAR, GODAVARIKHANI, PEDDAPALLI, TELANGANA - 505209. RNI.No.TGTEL/25/A1964,Cell : 8333818121,Email: akankshanewsdaily@gmail.com